PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 160 | విజయవాడ, బుధవారం 11 జనవరి 2023 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 11 January 2023 | Rs

ఎన్ని నిర్బంధాలు ఎదురైనా

దళితులకు అండగా నిలుస్తాం

- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. ఉమామహేశ్వరరావు
- గరగపర్రు దళితుల సాంఘిక బహిష్కరణ వ్యతిరేక ఉద్యమంలో ప్రజా సంఘాల నేతలపై అక్రమ కేసు కొట్టివేత

● లోపలి పేజీలో..●

కోహ్లి రికార్డు సెంచరీ

- తొలి వన్డేలో శ్రీలంకపై 67 పరుగుల తేడాతో గెలుపు
- శనక సెంచరీ వృథా

● లోపలి పేజీలో..●

ఎపికి సోమేశ్‌కుమార్

- తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు
- డిఒపిటి ఆదేశాలు జారీ
- కెసిఆర్‌తో భేటీ.. విఆర్‌ఎస్ ఆలోచన

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ (1989 బ్యాచ్, ఎపి కేడర్) ఆంధ్రప్రదేశ్ సర్వీసులో చేరాల్సిందేనని తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చింది. తెలంగాణ సర్వీసులో ఆయన కొనసాగవచ్చంటూ 2016లో కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్ (క్యాట్) ఇచ్చిన తీర్పును హైకోర్టు చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ సూరేపల్లి నందలతో కూడిన ధార్మసనం కొట్టివేసింది. తీర్పు అమలును మూడు వారాలపాటు నిలిపివేయాలన్న సోమేశ్‌కుమార్ తరుపున కౌన్సిల్ చేసిన వినతిని కోర్టు నిర్ద్వందంగా తోసిపుచ్చింది. హైకోర్టు తీర్పు వచ్చిన గంటల వ్యవధిలోనే అఖిల భారత సర్వీసు అధికారుల వ్యవహారాలు చూసే డిఒపిటి కార్యదర్శి అన్షుమన్ మిశ్ర స్పందించారు. ఈ నెల 12వ తేదీలోగా ఆంధ్రప్రదేశ్ సర్వీసులో చేరాలంటూ ఆదేశాలు చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌తో సోమేశ్‌కుమార్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లడానికి ఆయన నిరాసక్తత వ్యక్తం చేసినట్లు తెలిసింది. సుప్రీంకోర్టులో సవాల్ చేయడానికి సమయం ఇవ్వకపోవడంతో డిపిఒటి కూడా రిలీవ్ ఆదేశాలు జారీ చేయడంతో స్వచ్ఛంద పదవీ విరమణ చేయాలన్న ఆలోచనలో ఆయన ఉన్నట్లు సమాచారం. ఇదే విషయాన్ని ఆయన సిఎం కెసిఆర్‌కు చెప్పినట్లు సమాచారం. ఒకవేళ విఆర్‌ఎస్ అనివార్యమైతే తెలంగాణ ప్రభుత్వంలో ఏదో ఒక బాధ్యత ఆయనకు అప్పగించడానికి కెసిఆర్ సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ పరిణామాలు తెలంగాణ క్యాడర్‌లో ఉన్న ఇతర అధికారుల్లోనూ చర్చనీయాంశంగా మారాయి.

ఇదీ కేసు నేపథ్యం...

ఎపి పునర్విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య అఖిల భారత సర్వీసులు ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్ అధికారుల సర్దుబాటుకు సెంట్రల్ విజిలెన్స్ మాజీ కమిషనర్ ప్రత్యూష్ సిన్హా నేతృత్వంలో ఆరుగురు సభ్యుల కమిటీని కేంద్రం నియమించింది. అన్ని కసరత్తులూ పూర్తి చేసిన కమిటీ, రెండు రాష్ట్రాలకు ఎఐఎస్ అధికారులను కేటాయిస్తూ 2014 సెప్టెంబర్‌లో ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణకు 133 మంది ఐఎఎస్, 95 మంది ఐపిఎస్, 58 మంది ఐఎఫ్ఎస్‌లను, ఎపికి 161 ఐఎఎస్, 116 ఐపిఎస్, 69 ఐఎఫ్ఎస్‌లను కేటాయించింది. ఆ ప్రకారం సోమేశ్‌కుమార్ ఎపికి వెళ్లాల్సి ఉంది. తాను తెలంగాణలోనే కొనసాగుతానంటూ క్యాట్‌ను ఆయన ఆశ్రయించారు.

2016 మార్చిలో సోమేశ్‌కుమార్‌కు అనుకూలంగా తీర్పు వచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ డిఒపిటి 2017లో తెలంగాణ హైకోర్టులో రిట్ పిటిషన్ (4938/2017) దాఖలు చేసింది. ఈ కేసులో ఐదేళ్లకుపైగా సుదీర్ఘ వాదోపవాదనలు జరిగాయి. ఐఎఎస్‌ల సర్వీసులకు సంబంధించి చట్టప్రకారం నిర్ణయాధికారం కేంద్రం పరిధిలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్‌కే ఉంటుందని, క్యాట్ అన్ని విషయాలూ పరిశీలించలేదని హైకోర్టులో డిఒపిటి కౌన్సిల్ టి.సూర్యనారాయణ రెడ్డి వాదనలు వినిపించారు. ఎఐఎస్ అధికారుల సర్వీసు కేసులకు సంబంధించి గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులు డిఒపిటి అధికారాలను సమర్థించాయని తెలిపారు. వాదోపవాదనల అనంతరం, గతంలో సుప్రీంకోర్టు తీర్పులను కోడ్ చేస్తూ చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ధర్మాసనం మంగళవారం 89 పేజీల తీర్పును ప్రకటించింది.

భూహక్కు ఎవరిది?

- జగనన్న పట్టాలతో గందరగోళం • ఒకే పాసుబుక్‌లో 19 మంది పేర్లు

ప్రజాశక్తి- ఒంగోలు బ్యూరో

భూ వివాదాలను పరిష్కరిస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా చేపట్టిన 'జగనన్న శాశ్వత భూహక్కు - భూ రక్ష' కార్యక్రమం అసలుకే ఎసరు తెచ్చిపెట్టేదిలా మారుతోంది. భూ యజమాని పేరుతో పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేయడం సహజం. కానీ, కొత్త పథకంలో సర్వే నెంబర్‌లో భూములున్న వారందరికీ కలిపి ఒకే పాసు పుస్తకాన్ని జారీ చేస్తున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. దీంతో గ్రామాల్లో గందరగోళం నెలకొంటోంది. భూ యజమానులు ఎవరో అర్థంకాని అయోమయ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. తమకిచ్చిన పాసు పుస్తకాల్లో ఇతరుల పేర్లు ఎందుకుంటున్నాయని రైతులు ప్రశ్నిస్తున్నారు. దీనికి జవాబియ్యాల్సిన అధికారులు పెదవివిప్పడం లేదు. ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం సీతారామపురంలో మారెళ్ల మారుతీరావుకు వారసత్వంగా 16 ఎకరాల భూమి వచ్చింది. ఆయనకు అధికారులు జారీ చేసిన పాసుపుసక్తంలో మరో 19 మంది రైతులను ఉమ్మడి వ్యవసాయదారులుగా పేర్కొన్నారు. దీంతో ఏం చేయాలో అర్థం కాని స్థితిలో ఆయన ఉన్నారు. టంగుటూరు మండలం మర్లపాడుకు చెందిన ముప్పరాజు సుజాతకు గతేడాది అక్టోబరులో పాసుపుస్తకం మంజూరైంది. ఆమెకు సర్వే నెంబరు 294లో 11.67 ఎకరాలు భూమి ఉంది. కొత్తగా జారీ చేసిన పాసుపుస్తకంలో ఉమ్మడి వ్యవసాయదారులుగా మరో తొమ్మిది మంది రైతుల పేర్లు కూడా నమోదు చేశారు. దీనిపై గందరగోళం నెలకొంది. టంగుటూరు మండలం మర్లపాడు గ్రామంలోని రైతు పమిడి వెంకటరత్నమ్మ ఇచ్చిన పాసుపుస్తకంలో మరో ఏడుగురు వ్యవసాయదారుల పేర్లు కలిపి ఉన్నాయి. ఇవి కొన్ని ఉదాహరణలే! వీటికి పరిష్కారంచూపాల్సిన అధికారులు మాత్రం 'ఇదే మీ శాశ్వత భూ హక్కు పత్రం' అని చెబుతున్నారు.



ఇవీ సందేహాలు...!

ఈ తరహా పాసు పుస్తకాలతో తమకు ప్రయోజనమేమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు భవిష్యత్తులో రుణాలు తీసుకోవాలన్నా, అమ్ముకోవాలన్నా ఎలా సాధ్యమవుతుందని అడుగుతుందున్నారు. వీటికి పాసు పుస్తకాల్లో పేర్లున్న వారందరూ సంతకాలు చేయాలంటే అమ్ముకునే హక్కునే తమనుండి తీసేసినట్టవుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

హద్దులు మార్చాలంటే ...

భవిష్యత్తులో హద్దులు మార్చుకునేందుకు కూడా వీలు లేదంటూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ కూడా తాజాగా చర్చనీయాంశమైంది. గతేడాది అక్టోబర్‌లో జారీచేసిన నోటిఫికేషన్ ప్రకారం కేవలం సివిల్ కోర్టు డిక్రీ ద్వారా మాత్రమే హద్దులు మార్చడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం చేస్తున్న సర్వేలో హద్దులు ఖరారు చేసి పాసుపుస్తకం ఒక సారి జారీ చేస్తే వివాదం తలెత్తిన ప్రతిసారీ కోర్టుకు వెళ్లాల్సివస్తుంది. ఇది పరిస్థితులను మరింత క్లిష్టం చేస్తుందన్న అభిప్రాయం రైతుల్లో వ్యక్తమవుతోంది.

ఎన్ని గ్రామాల్లో ...

రాష్ట్ర వ్యాప్తంగా 17 వేల గ్రామాల్లో భూరికార్డుల ఆధునీకరణ కార్యక్రమం జరగాల్సి ఉంది. పైలట్ ప్రాజెక్టు కింద 1,845 గ్రామాలను ఎంపిక చేశారు. ప్రకాశం జిల్లాలో 862 గ్రామాలు ఎంపిక చేశారు. ఇప్పటి వరకూ 48 గ్రామాల్లో సర్వే చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ గ్రామాల్లో రైతులకు శాశ్వత భూహక్కు పత్రాలను జారీ చేస్తున్నారు. వీటిలో అనేక తప్పిదాలు దొర్లుతున్నాయి. రైతులకు ఏ తరహా సమస్యలతోనైతే భూ వివాదాలు చోటుచేసుకుంటున్నాయో వాటికి ఇప్పుడు కూడా పరిష్కారం చూపలేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ప్రజాస్వామ్యానికి బ్రెజిలియన్ల మద్దతు

లూలా సర్కార్‌కు సంఘీభావంగా భారీ ర్యాలీలు

● లోపలి పేజీలో..●

సమీక్ష నిర్వహిస్తున్న సిఎం జగన్మోహన్‌రెడ్డి

తల్లీ, బిడ్డల ఆరోగ్యం కోసం సమగ్ర కార్యాచరణ

- ఎప్పటికప్పుడు పరీక్షలు
- సమీక్షలో సిఎం ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అంగన్‌వాడీల పరిధిలోని తల్లీ, బిడ్డల ఆరోగ్యం కోసం సమగ్ర కార్యాచరణను రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశించారు. మహిళా శిశుసంక్షేమశాఖపై మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ విషయమై తక్షణమే దృష్టి సారించాలని చెప్పారు. తల్లీ, బిడ్డలలో ఎవరైనా రక్తహీనత, పౌష్టికాహారలోపం వంటి సమస్యలతో బాధపడుతుంటే వారిని గుర్తించాలని అన్నారు. నూటికి నూరుశాతం రికార్డుల్లో నమోదు చేసి అందరికీ ఇచ్చే ఆహారంతోపాటు అదనంగా మందులు కూడా ఇవ్వాలని ఆదేశించారు. దీనికోసం అవసరనమైన నిబంధనలను రూపొందించి ఫిబ్రవరి ఒకటివ తేది నుండి అమలులోకి తీసుకురావాలని అన్నారు. ఆరోగ్య సమస్యలపైనా విలేజ్, వార్డ్ క్లినిక్స్ ద్వారా పరిశీలన చేయించాలన్నారు. వైద్య పరంగా ఎలాంటి చికిత్సలు అవసరం అయినా ఆరోగ్యశ్రీని వినియోగించుకుని వారికి మెరుగైన వైద్యం అదించాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు ఫ్లేవర్డ్ మిల్క్‌ను పంపిణీ చేయాలని, మూడు నెలల తరువాత ఈ కార్యక్రమం ప్రారంభం కావాలని అన్నారు.

మిగతా 2లో

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల షెడ్యూల్ మార్పు

- ఫిబ్రవరి 26 నుంచి పరీక్షలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల షెడ్యూల్‌లో మార్పులు చేస్తూ ఇంటర్మీడియట్ బోర్డు కొత్త షెడ్యూల్‌ను మంగళవారం విడుదల చేసింది. థియరీ పరీక్షలు గతంలో ప్రకటించిన విధంగానే జరుగుతాయని స్పష్టం చేసింది. జనరల్ కోర్సుల విద్యార్థులకు ఫిబ్రవరి 26నుంచి మార్చి 7వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ పేర్కొంది. వృత్తి విద్యా కోర్సుల విద్యార్థులకు ఫిబ్రవరి 20నుంచి మార్చి 7వ తేదీ వరకు (16రోజులు) నిర్వహించనున్నారు. (ఆదివారాలతో సహా) ప్రాక్టికల్ పరీక్షలు రెండు సెషన్స్‌లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల వరకు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఎథిక్స్, హ్యూమన్ వాల్యూస్ పరీక్ష ఫిబ్రవరి 15న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు, ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష ఫిబ్రవరి 17న నిర్వహిస్తామని బోర్డు పేర్కొంది.

విశ్వాస పరీక్షలో నెగ్గిన ప్రచండ

ఖాట్మండ్ : నేపాల్ నూతన ప్రధానమంత్రిగా నియమితులైన పుష్ప కమల్ దహాల్ 'ప్రచండ' ప్రతినిధుల సభలో మంగళవారం జరిగిన విశ్వాస పరీక్షలో నెగ్గారు. కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ నేపాల్ (సిపిఎన్) - మావోయిస్టు పార్టీకి చెందిన ప్రచండ ప్రధానమంత్రిగా మూడో పర్యాయం ఈ నెల 26న బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. విశ్వాస పరీక్ష సందర్భంగా హౌస్ ఆఫ్ రెప్రజెంటేటీవ్స్ (హెచఒఆర్)లో హాజరైన 270 మంది సభ్యుల్లో 268 మంది ప్రచండకు అనుకూలంగా ఓటు వేశారు. కేవలం ఇద్దరు మాత్రమే ఆయనకు వ్యతిరేకంగా ఓటు వేశారు.

విశ్వాస పరీక్షలో ప్రచండ విజయం సాధించినట్లు సభకు అధ్యక్షత వహించిన సీనియర్ సభ్యులు పశుపతి సంషేర్ జెబి రాణా ప్రకటించారు. ఈ ఓటింగ్‌లో రాణా పాల్గొనలేదు. మరో నలుగురు సభ్యులు సభకు గైర్హాజరయ్యారు.

రాజ్యాంగ సూత్రాల ఉల్లంఘనే

- తమిళనాడు గవర్నరు తీరుపై సిపిఎం

న్యూఢిల్లీ : రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసిన ప్రసంగాన్ని అసెంబ్లీలో చదివే సమయంలో గవర్నరు కొన్ని భాగాలను వదిలివేసి చదవడం రాజ్యాంగ సూత్రాల ఉల్లంఘన అని సిపిఎం పొలిట్‌బ్యూరో పేర్కొంది. తమిళనాడు గవర్నరు ఆర్‌ఎన్ రవి చర్య అనాలోచితమైనదని తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు మంగళవారం నాడు ఒక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే సిద్ధం చేసిన ప్రసంగం పూర్తి పాఠాన్ని గవర్నర్ చదవడమనేది ఎన్నాళ్ళగానో వస్తున్న సాంప్రదాయమని పేర్కొంది. ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వ వాణికి తగినట్లుగా గవర్నర్ వ్యవహరించాల్సి వుందని, కానీ, వాటికి విరుద్ధంగా వ్యవహరించడం ద్వారా, గవర్నర్ రవి రాజ్యాంగ సూత్రాన్ని ఘోరంగా ఉల్లంఘించారని పొలిట్‌బ్యూరో విమర్శించింది. తన ప్రసంగంలో వదిలివేసిన భాగాలు ఆయన ముందుగా ఆమోదించినవేనని కూడా స్పష్టమైందని తెలిపింది. గవర్నర్ వదిలివేసిన భాగాలను చూస్తే, ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాల ప్రత్యేక హక్కుగా ఉన్న శాంతి భద్రతల రంగంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రగతి పట్ల ఆయన ఉదాసీనతను వెల్లడిస్తోందని పేర్కొంది. తమిళనాడు సామాజిక సంస్కర్తల్లో ప్రముఖులు చేసిన సేవల ప్రస్తావనను కూడా గవర్నర్ వదిలివేయడం సమంజసం కాదని సిపిఎం ఆక్షేపించింది. రాష్ట్ర ప్రభుత్వాల రాజ్యాంగబద్ధమైన పాత్రను దెబ్బ తీయడానికి, సమాఖ్య స్ఫూర్తికి వ్యతిరేక ధోరణితో, అధికారాల కేంద్రీకరణ దిశగా గవర్నర్ కార్యాలయాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఒక సాధనంగా ఉపయోగిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేసింది. పెరుగుతున్న ఈ పెడ ధోరణిని గవర్నర్ రవి చర్యలు పునరుద్ఘాటిస్తున్నాయని పేర్కొంది.

79 శాతం జడ్జీలు పెత్తందారీ కులాల వారే

- ఐదేళ్ల నియామకాల్లో ఎస్‌సి, మైనారిటీలు రెండు శాతమే
- పార్లమెంటరీ ప్యానెల్‌కు నివేదించిన కేంద్రం

● లోపలి పేజీలో..●

కృష్ణా జలాల వ్యవహారం...

- కర్ణాటక పిటిషన్‌పై నేడు విచారణ

కర్ణ ప్రయాగ్‌లోనూ ఇళ్లకు బీటలు

- తరలుతున్న కుటుంబాలు
- ప్రభుత్వ సాయం కోసం విజ్ఞప్తి

చమోలి (ఉత్తరాఖండ్) : జోషీమఠ్‌లో నేల కుంగుబాటుకు గురై, ఇళ్లు, భవనాలకు బీటలు వారడంపై ఆందోళన వ్యక్తమవుతుండగానే తాజాగా కర్ణప్రయాగ్‌లోని బహుగుణ నగర్‌లో కూడా దాదాపు 50 ఇళ్ళు బీటలు వారాయని అక్కడి ప్రజలు తెలిపారు. చాలా కుటుంబాలు వెంటనే ఇళ్లు ఖాళీ చేసి ఇతర ప్రాంతాల్లోని బంధువుల ఇళ్లల్లో తలదాచుకున్నారు. మొత్తంగా అప్పర్ బజార్ వార్డులోని 30 కుటుంబాలు ప్రస్తుతం ఈ ముప్పును ఎదుర్కొంటున్నాయి. కాగా ఈ విషయంలో ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని తమకు సాయమందించాలంటూ బాధిత కుటుంబాలు కోరుతున్నాయి. ప్రభుత్వ సాయం కావాలంటూ స్థానిక మున్సిపాలిటీ కూడా ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ దామిని కోరింది. జోషీమఠ్ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడుతున్న దృష్ట్యా విపత్తు చర్యలకు సంబంధించిన బులెటిన్‌ను సోమవారం చమోలీ జిల్లా విపత్తు సహాయక యంత్రాంగం జారీ చేసింది. మొత్తంగా జోషీమఠ్ పట్టణ ప్రాంతంలో 678 భవనాలు బీటలు వారాయని ఆ బులెటిన్ తెలిపింది. భద్రతను దృష్టిలో వుంచుకుని,

తాత్కాలికంగా 81 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. బాధితులకు ఆహార కిట్‌లు, దుప్పట్లు అందచేసి, నిత్యావసరాల కోసం కుటుంబానికి రూ.5వేలు చొప్పున అధికారులు పంపిణీ చేశారు.

16న సుప్రీం విచారణ

జోషీమఠ్‌లో భూమి కుంగిపోవడానికి సంబంధించిన పిటిషన్‌పై ఈ నెల 16న విచారణ జరిపేందుకు సుప్రీం కోర్టు మంగళవారం అంగీకరించింది. అక్కడి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించి ప్రభుత్వం, ప్రజాస్వామిక సంస్థలు అవసరమైన చర్యలను తీసుకోవాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ కోరింది. ఈ కేసును అత్యవసరంగా విచారించాలని జోషీమఠం తరపున న్యాయవాది పరమేశ్వర్ నాథ్ మిశ్రా న్యాయస్థానాన్ని కోరారు. దానిపై బెంచ్ స్పందిస్తూ, అత్యవసరంగా ఈ కేసును విచారించలేమని, 16వ తేదీ విచారణ జరిగేలోగా అవసరమైన చర్యలను ప్రభుత్వం తీసుకోవాలని సూచించింది.

రెండు వారాల్లోగా నివేదిక

సిఎస్ఐఆర్-ఎన్‌జిఆర్ఐ(జాతీయ భౌగోళిక పరిశోధనా సంస్థ)కి చెందిన 9మంది సభ్యుల బృందం రెండు రోజుల్లోగా జోషీమఠ్‌కు వెళుతోంది. ఈ బృందం అక్కడ విస్తృతంగా భూమి ఉపరితలాన్ని పరిశోధిస్తుంది. బాధిత ప్రాంతంలో మూడు కిలోమీటర్ల మేరా ప్రాంతంలో సర్వే జరుపుతుంది. భూగర్భంలో పొరల పరిస్థితి, నీటి ప్రవాహం, శిలల నిర్మాణం వంటి వివరాలతో రెండు వారాల్లోగా ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తుంది. సీనియర్ ప్రిన్సిపల్ శాస్త్రవేత్త ఆనంద్ కె.పాండే ఈ బృందానికి నాయకత్వం వహిస్తారు.

జిఒ 1ను కొట్టేయండి

- హైకోర్టులో సిపిఐ పిల్ దాఖలు

ప్రజాశక్తి-అమరావతి

రోడ్‌షోలు, కూడళ్లలో బహిరంగ సభలను నిర్వహించరాదని ప్రభుత్వం జారీ చేసిన జిఒ 1ని సవాల్ చేస్తూ హైకోర్టులో సిపిఐ పిల్ దాఖలు చేసింది. ఈ నెల 2న ఇచ్చిన జిఒను కొట్టేయాలని కోరుతూ మంగళవారం పిల్ దాఖలు చేసింది, జిఒ రాజ్యాంగ వ్యతిరేకమని, చట్ట విరుద్ధమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ పిల్ దాఖలు చేశారు. జిఒ అమలును నిలిపివేస్తూ మధ్యంతర స్టే ఇవ్వాలని కోరారు. ఇదే తరహాలో జర్నలిస్ట్ బాలగంగాధర్ తిలక్ వేసిన పిల్‌ను సంక్రాంతి సెలవుల తర్వాత విచారణ చేస్తామని హైకోర్టు గత వారం ప్రకటించింది. తాజా పిల్‌ను కూడా కలిపి విచారణ జరిపే అవకాశం ఉంది. రోడ్‌షోలు, సభల నిర్వహణను అడ్డుకోవడం ప్రజల గొంతును, ప్రజాసమస్యలపై పోరాడే పార్టీల గొంతు నొక్కేయడమేనని తాజా పిల్‌లో పేర్కొన్నారు.

సెట్ కన్వీనర్ల నియామకం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఉన్నతవిద్యకు సంబంధించిన ప్రొఫెషనల్, నాన్ ప్రొఫెషనల్ కోర్సుల్లో 2023 సంవత్సరంకుగాను ప్రవేశాల కోసం ప్రభుత్వం నిర్వహించే కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (సెట్) పరీక్షల నిర్వహణకోసం కన్వీనర్లను నియమించింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ సెక్రటరీ ప్రొఫెసర్ వై నజీర్ అహ్మద్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇఎపిసెట్‌కు అనంతపురం జెఎన్‌టియుకు చెందిన ప్రొఫెసర్ సి శోభబిందు, ఇసెట్‌కు కాకినాడ జెఎన్‌టియు ప్రొఫెసర్ ఎ కృష్ణమోహన్, పిజిఇ సెట్‌కు తిరుపతి ఎస్‌వి యూనివర్శిటీకి చెందిన ప్రొఫెసర్ ఆర్‌విఎస్ సత్యనారాయణను కన్వీనర్లుగా నియమించారు. ఐసెట్‌కు అనంతపురం ఎస్‌కె యూనివర్శిటీ నుంచి ప్రొఫెసర్ పి మురళీకృష్ణను, ఎడ్‌సెట్‌కు విశాఖపట్నం ఆంధ్రయూనివర్శిటీ నుంచి ప్రొఫెసర్ కె రాజేంద్రప్రసాద్‌ను, లాసెట్‌కు గుంటూరు నాగార్జున యూనివర్శిటి నుండి ప్రొఫెసర్ బి హరిబాబులను నియమించారు. పిఇసెట్‌కు గుంటూరు నాగార్జున యూనివర్శిటి నుంచి ప్రొఫెసర్ పిపిఎస్ పాల్‌కుమార్‌ను, పిజి సెట్‌కు విశాఖపట్నం ఆంధ్రయూనివర్శిటీ నుంచి ప్రొఫెసర్ ఎన్ రమణయ్యను, ఆర్‌సెట్‌కు తిరుపతి ఎస్‌వి యూనివర్శిటీ నుంచి ప్రొఫెసర్ పి దేవప్రసాదరాజును, ఎడ్ సెట్‌కు డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్శిటీ నుంచి ప్రొఫెసర్ ఇసి సురేంద్రనాథ్‌రెడ్డిలను కన్వీనర్లుగా నియమించారు.

పోలీసులే ఫిర్యాదుదారులు

- చంద్రబాబు ట్వీట్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పోలీసులే ఫిర్యాదుదారులుగా మారి టిడిపి క్యాడర్‌పై అక్రమ కేసులు పెడుతున్నారని టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడు మంగళవారం ట్వీట్ చేశారు. కుప్పం, పుంగనూరు ఘటనల్లో కార్యకర్తలపై హత్యాయత్నం కేసులు పెట్టడాన్ని ప్రస్తావిస్తూ వ్యంగ్యంగా ట్వీట్ చేశారు. రజనీకాంత్ సినిమాలో గంగ, చంద్రముఖిగా మారినట్లు రాష్ట్రంలో కొందరు పోలీసులు పూర్తిస్థాయి వైసిపి కార్యకర్తలుగా రూపాంతరం చెందిన క్రమం ఇది అని పేర్కొన్నారు. మొదట్లో టిడిపిపై వైసిపి అక్రమ కేసులకు అండగా నిలిచిన కొందరు పోలీసులు.. ఇప్పుడేమో తప్పుడు కేసులు పెట్టే బాధ్యత కూడా తీసుకున్నారని ట్వీట్ చేశారు.

అమెజాన్‌లో మరో 1200 మందికి ఉద్వాసన

న్యూఢిల్లీ : ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ప్రపంచ వ్యాప్తంగా మరో 1200 మంది ఉద్యోగులకు ఉద్వాసన పలకనుందని సమాచారం. ఇప్పటికే 18వేల మంది ఉద్యోగులను ఇంటికి పంపించాలని నిర్ణయించింది. తాజాగా మరోసారి తొలగింపుల సంఖ్యను పెంచినట్లు బ్లూమ్‌బర్గ్ రిపోర్ట్ చేసింది. ఇటీవల ప్రకటించిన బ్రిటన్‌లో మూడు వేర్‌హౌస్‌లను మూసివేస్తుండటంతో 1200 మందికి ఉద్వాసన పలకనుందని తెలిపింది. ఉద్యోగాలు కోల్పోయిన సిబ్బందిని ఇతర సేవలు, అమెజాన్ సైట్స్‌లో ఉపాధి కల్పిస్తామని ఆ కంపెనీ పేర్కొంది.

పింఛను రాలేదన్నందుకు

ఒంటరి మహిళపై వైసిపి శ్రేణుల దాడి

- కృష్ణలంక పోలీసుస్టేషన్ వద్ద ఉద్రిక్తత
- పలువురిపై కేసులు నమోదు

స్టేషన్లో బాధితురాలిని పరామర్శిస్తున్న ఎంఎల్ఎ గద్దె రామమోహనరావు

ప్రజాశక్తి - విజయవాడ

పింఛను రాలేదని ప్రశ్నించిన ఓ మహిళపై వైసిపి మహిళా కార్యకర్తలు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిని నిరసిస్తూ బాధితురాలు, ఆమె కుటుంబ సభ్యులు, టిడిపి నేతలు కృష్ణలంక పోలీసుస్టేషన్ వద్ద మంగళవారం ఆందోళనకు దిగారు. టిడిపి నేతల ఆందోళనతో పోలీసు స్టేషన్ వద్ద ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. విజయవాడ తూర్పు నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్, స్థానిక కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి రాణిగారితోటలో సోమవారం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 17వ డివిజన్‌కు చెందిన పి.రమిజా తనకు పింఛను రావడం లేదని వైసిపి నేతలను నిలదీసింది. ఈ వ్యవహారం సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో వైసిపికి చెందిన పది మందికిపైగా మహిళలు మంగళవారం రమిజా ఇంటికి వచ్చి ఆమెపై దాడి చేశారు.

పోలీసులు సంఘటనా స్థలానికి చేరకుని రమీజాతోపాటు వైసిపికి చెందిన పలువురిని కృష్ణలంక పోలీసుస్టేషన్‌కు తీసుకొచ్చారు. తనపై కారం, రాళ్లతో దాడి చేశారని రమీజా మీడియాకు, పోలీసులకు వివరించింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌రావుతోపాటు టిడిపి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షులు వంగలపూడి అనిత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే యలమంచలి రవి, కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు, చెన్నుపాటి ఉషారాణి, ముమ్మనేని ప్రసాద్, పొట్లూరి శాయిబాబు, మాజీ కార్పొరేటర్ చెన్నుపాటి గాంధీ, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున స్టేషన్‌కు వచ్చారు. దాడి చేసిన వారిని వదిలేసి బాధితురాలిని ఎందుకు తీసుకొచ్చారంటూ పోలీసులను నిలదీశారు. దీంతో స్టేషన్ వద్ద తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. రమిజాపై దాడి చేసిన వారిని తక్షణం అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. టిడిపి నేతల ఆందోళనతో పది మంది వైసిపి నేతలపైనా, పది మంది టిడిపి నేతలపైనా కేసులు నమోదు చేశారు. రాత్రి సొంత పూచీకత్తుపై పి.రమిజాతోపాటు వైసిపికి చెందిన వారిని పోలీసులు విడుదల చేశారు. ఈ ఘటనలో వైసిపికి చెందిన మాధవి, సునీత, సుభాషిణి, వార్డు వలంటరీ శాంతకుమారికి దెబ్బలు తగిలాయని, వీరంతా ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారని పోలీసులు తెలిపారు.

'చలో కావలి'కి అడుగడుగునా అడ్డంకులు

- అఖిలపక్ష నాయకుల అరెస్టు

పోలీసు స్టేషన్‌లో ఉన్న సిపిఎం, కెవిపిఎస్ నాయకులు

ప్రజాశక్తి - యంత్రాంగం

నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలో దళితుడిపై అధికార పార్టీ నేతల దాడిని నిరసిస్తూ టిడిపి చేపట్టిన 'చలో కావలి' కార్యక్రమాన్ని పోలీసులు భగ్నం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరవుతున్న అఖిలపక్ష నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. డిఎస్‌పి ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని కూడళ్లలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి హాజరు కావద్దని నేతల ఇళ్లకు వెళ్లి నోటీసులు ఇచ్చారు. పట్టణంలోని హాస్పిటల్ సెంటర్, ముసునూరు సెంటర్, తుమ్మలపెంటరోడ్డు సెంటర్లలోని అంబేద్కర్ విగ్రహాల వద్ద భారీగా మొహరించారు. పోలీసుల అడ్డంకులను అధిగమించి పట్టణంలోని బుడమగుంట వద్దకు టిడిపి నాయకులు చేరుకుని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మాలెపాటి సుబ్బానాయుడు మాట్లాడారు. అధికారపార్టీ ఎన్ని ఆటంకాలు సృష్టించినా తాము కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమం అనంతరం సుబ్బానాయుడు, టిడిపి నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి జలదంకి స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమానికి హాజరవుతున్న సిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, తాళ్లూరు మాల్యాద్రి, నాయకులు అమీర్‌బాషా, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆలూరి తిరుపాలు, న్యూడెమోక్రసి నాయకులు కరవది భాస్కర్, తదితరులను కావలి బస్టాండ్ వద్ద పోలీసులు అరెస్టు చేశారు. కావలి రెండో పట్టణ స్టేషన్‌ను తరలించారు. అనంతరం విడుదల చేశారు. టిడిపి, సిపిఎం, సిపిఐ, కెవిపిఎస్, న్యూ డెమోక్రసి నాయకుల అరెస్టును సిపిఎం జిల్లా కమిటీ ఖండించింది. ఉచితంగా పెట్రోల్ పోయలేదని దగదర్తి మండలానికి చెందిన దళిత యువకుడు తేజపై గతనెల 25న వైసిపి నాయకులు మహేష్‌నాయుడు, అతని అనుచరులు దాడికి పాల్పడ్డారు. ఇటీవల గొల్లకందుకూరు గ్రామం, మర్రిపాడులో చోటు చేసుకున్న వరుస ఘటనలను నిరసిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఎమ్మెల్యే స్వామి గృహ నిర్బంధం

కావలి వెళ్లేందుకు సిద్ధమైన ప్రకాశం జిల్లా కొండపి ఎమ్మెల్యే డాక్టర్ స్వామిని సింగరాయకొండ పోలీసులు గృహనిర్బంధించారు. సోమవారం రాత్రి నుంచే ఎమ్మెల్యే నివాసం ఉండే టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెంలో పోలీసులు నిఘా ఉంచారు. మంగళవారం ఉదయం కావలి వెళ్లేందుకు ఇంటి నుంచి బయటకు వచ్చిన ఎమ్మెల్యేను పోలీసులు అడ్డుకుని బలవంతంగా ఇంటిలోకి తీసుకెళ్లి గృహ నిర్బంధం చేశారు.పోలీసుల వైఖరిని నిరసిస్తూ ఆయన ఇంటి ఎదుటే బైఠాయించారు. 'నా హక్కులను ఆటంకపరిచే హక్కు మీకెవరిచ్చారు.?' అని ప్రశ్నించారు.

అమరావతి రాజధాని కేసులో స్టేకు సుప్రీం నిరాకరణ

161 మంది ప్రతివాదులకు నోటీసులు జారీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర రాజధానిగా అమరావతినే వుండాలంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. అమరావతి రాజధాని అంశంపై లేవనెత్తిన అంశాలకు సంబంధించి అఫిడవిట్‌లను దాఖలు చేయాలని మంగళవారం ప్రతివాదులకు సుప్రీంకోర్టు నోటీస్‌లను జారీ చేసింది. ఈ నెల 31వ తేదీలోపు అఫిడవిట్‌ను దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశిస్తూ నోటీస్‌లను ఇచ్చింది. రాష్ట్ర రాజధాని అంశంపై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే విధించాలని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం వేసిన ఈ కేసులో అమరావతికి చెందిన రైతులు, వివిధ పార్టీలు, పలు సంస్థలు ఈ కేసులో తమ వాదనను వినాలని 161 పిటీషన్‌లను దాఖలు చేశారు. కాగా ఈ కేసులో రాష్ట్ర హైకోర్టు అమరావతిలో నిర్మాణాలకు సంబంధించిన కాలపరిమితిపై మాత్రమే స్టే ఇచ్చి రాజధానిపై ఇచ్చేందుకు నిరాకరించింది.

టిడిపి సోషల్ మీడియా సలహాదారులుగా

పయ్యావుల కేశవ్, జివిరెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

టిడిపి సోషల్ మీడియా విభాగం సలహాదారులుగా పిఎసి ఛైర్మన్, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి జివిరెడ్డిలను నియమించినట్లు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఐటిడిపి కన్వీనరు చింతకాయల విజయ్‌లతో కలిసి వైసిపి ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజాసమస్యలపై సోషల్ మీడియాను బలోపేతం చేసేందుకు కృషి చేస్తారని తెలిపారు.

కులాల కార్పొరేషన్లతో

కల్లుగీత కార్మికులకు మొండిచెయ్యి

- ఎపి కల్లుగీత కార్మికసంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రప్రభుత్వం ఈ నాలుగేళ్ల కాలంలో గీత కార్మికులకు ఏమి చేసిందో చెప్పాలని ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం డిమాండ్ చేసింది. కులాల కార్పొరేషన్‌లను ఏర్పాటు చేసి కల్లుగీత కార్మికులకు మొండిచెయ్యి చూపిందని, ప్రతి సొసైటీకి చెట్లను పెంచుకునేందుకు ఐదెకరాల భూమిని కేటాయించాలని కోరింది. మంగళవారం విజయవాడలోని ఎంబివికెలో ఎపి కల్లుగీత కార్మికసంఘం కార్యవర్గ సమావేశం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జుత్తిగ నరసింహామూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యర్రా దేముడు మాట్లాడుతూ పాదయాత్రలో కల్లుగీత కార్మికుల కోసం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన వాగ్దానాల్లో ఏ ఒక్కటీ అమలు కాలేదని చెప్పారు. కులాల కార్పొరేషన్లు పెట్టి ఐక్యంగా వున్న గీత కార్మికులను చిన్నాభిన్నం చేశారని విమర్శించారు. నవరత్నాల పేరుతో ఎన్నో ఏళ్లుగా అమలులో వున్న సంక్షేమ పథకాలకు చరమగీతం పాడారని అన్నారు. 1991లో పోరాడి సాధించుకున్న కల్లు గీత కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారన్నారు. అప్పులు తెచ్చుకునేందుకే కులాల కార్పొరేషన్లను పెట్టుకున్నారని విమర్శించారు. కులాల కార్పొరేషన్‌లకు కోట్లాది రూపాయలు అప్పులు తెచ్చి ఐదు గీత కార్మిక కులాల్లో ఏ ఒక్క కులాన్ని ఆదుకోలేదని చెప్పారు.

ప్రాణాలకు తెగించి వృత్తి చేస్తున్న గీత కార్మికులకు కేరళ, తెలంగాణ ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలతోపాటు వృత్తిలోనే ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నాయని తెలిపారు. తెలంగాణలో రూ.25 కోట్లతో నీరా ప్రాజెక్టు ప్రారంభిస్తున్నారని, ఆదే తరహాలో రాష్ట్రంలోనూ అమలు చేయాలని డిమాండ్ చేశారు. గీతవృత్తిని అధునీకరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో బొంతు శ్రీనివాస్, వాకా రామచంద్రరావు, సిమ్మ అప్పారావు, కడలి పాండు, కోమటి శ్రీనివాస్, పామర్తి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌కు ఘోర ఓటమి తప్పదు : యనమల రామకృష్ణుడు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ భేటీతో రానున్న ఎన్నికల్లో ఘోర ఓటమి తప్పదనే భావనలోకి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెళ్లారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. మంగళగిరి టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. వైసిపి ప్రభుత్వ తప్పిదాలు అన్నీ ఇన్నీ కావని, ప్రజావ్యతిరేకత తీవ్రస్థాయిలో ఉందన్నారు. చంద్రబాబు పవన్ కలవాలంటే జగన్ అనుమతి తీసుకోవాలా అని ప్రశ్నించారు. జగన్ ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలను ఎందుకు కలుస్తున్నారని ప్రశ్నించారు. 1983లో టిడిపి ప్రభంజనం 2024లో మరోసారి రిపీట్ కాబోతుందన్నారు. 1956లో రాష్ట్రం ఏర్పడింది మొదలు 2014వరకు రాష్ట్ర అప్పులు రూ.2.56లక్షల కోట్లు కాగా, జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రూ.8.50 లక్షల కోట్లకు చేరాయన్నారు. ఎన్‌టిఆర్ క్యాబినెట్‌లో తాను మంత్రిగా ఉండటం తన అదృష్టమన్నారు. జాతీయ పార్టీలకు సాధ్యం కాని దాన్ని టిడిపి చేసిందన్నారు. ఎన్‌టిఆర్ వచ్చాకే పేదలకు నాణ్యమైన పక్కా ఇళ్లు ఇవ్వడం ప్రారంభమైందన్నారు.

కార్మికవర్గ విముక్తి కోసం పోరాడింది ఎర్రజెండానే

- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కార్మికవర్గ విముక్తి కోసం పోరాడింది ఎర్రజెండానే అని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు పేర్కొన్నారు. అఖిల భారత సిఐటియు మహాసభలు ఈనెల 18నుంచి 22వరకు బెంగుళూరులో జరుగుతున్న సందర్భంగా విజయవాడలోని సిఐటియు రాష్ట్ర కేంద్రంలో మంగళవారం సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అజయ్‌కుమార్ సిఐటియు పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సి.హెచ్.నరసింగరావు మాట్లాడుతూ 1917లో రష్యాలో కార్మికవర్గం అధికారంలోకి వచ్చిన తర్వాతనే కార్మికులకు హక్కులు సంక్రమించాయన్నారు. సోవియట్ రష్యా స్ఫూర్తితో కార్మికవర్గం ప్రపంచ దేశాలన్నింటిలో పోరాటాలు చేసి హక్కులు సాధించుకున్నాయన్నారు. మిగతా కార్మిక సంఘాలన్నింటినీ ఐక్యంచేసి అఖిల భారతసమ్మెలు నిర్వహించడంలో సిఐటియు ముందుందని తెలిపారు. కార్మికులు నిరసన తెలపడం, ఊరేగింపులు జరపడం, బహిరంగ సమావేశాలు పెట్టుకునే హక్కులను కాలరాస్తూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం జీఓ నెంబరు 1ని తీసుకొచ్చిందన్నారు. ఈ జీఓను వ్యతిరేకిస్తూ మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో నిరసన తెలిపామన్నారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరావమ్మ మాట్లాడుతూ ఏప్రిల్ 5న సిఐటియు, రైతు, కౌలురైతు, వ్యవసాయ కార్మికసంఘాల ఆధ్వర్యాన జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని కార్మికులందరూ జయప్రదం చేయాలని కోరారు.

పలుచోట్ల సిఐటియు నేతల గృహ నిర్బంధం

సిఐటియు అఖిల భారత మహాసభ సందర్భంగా కృష్ణా జిల్లాలో జెండా ఆవిష్కరణల నేపథ్యంలో పలువురు నాయకులను పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు. సిఐటియు ఉయ్యూరు మండల కార్యదర్శి సజ్జ బాలగంగాధర్ తిలక్, నాయకులు బంధ్రపల్లి రాజేష్, కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు కోసూరు శివ నాగేంద్రంని హౌస్ అరెస్టు చేశారు. అరెస్టులను సిఐటియు కృష్ణా జిల్లా అధ్యక్షులు చౌటపల్లి రవి తీవ్రంగా ఖండించారు.

నిరంకుశ జిఒను రద్దు చేయాలి

- పలు జిల్లాలో జిఒ1 ప్రతులు దగ్ధం

విశాఖలోని జగదాంబ జంక్షన్‌లో జిఒ కాపీలను దగ్ధం చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - యంత్రాంగం

రహదారిపై సభలు, సమావేశాలను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ ఒకటిని రద్దు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని, మానవ హక్కులను రక్షించాలని, జిఒ ఒకటిని వెంటనే రద్దు చేయాలని నినదించారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు, చాగల్లు మండలాల్లో జిఒ ప్రతులను దగ్ధం చేశారు. కాకినాడ, కోనసీమ జిల్లాలో సచివాలయాల వద్ద ధర్నాలు నిర్వహించారు. అనంతరం సచివాలయ కార్యదర్శులకు వినతిపత్రాలు అందజేశారు. కర్నూలులో చిల్డ్రన్ పార్కు వద్ద నిరసన తెలిపారు. ఆదోనిలో జిఒ కాపీలను దగ్ధం చేశారు. నంద్యాల జిల్లా నంద్యాల గాంధీ చౌక్ సెంటర్‌లో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఆత్మకూరులో జిఒ కాపీలను దగ్ధం చేశారు. నిరంకుశమైన జిఒను రద్దు చేయాలంటూ విశాఖలోని సిఐటియు జిల్లా కార్యాలయం నుంచి జగదాంబ జంక్షన్, లేపాక్షి సెంటర్ మీదుగా జగదాంబ బస్‌స్టాప్ వరకు నిరసన ప్రదర్శన చేపట్టారు. అనకాపల్లి జిల్లాలోని పరవాడ, నర్సీపట్నం, అల్లూరి జిల్లాలోని చింతూరు, హుకుంపేట మండల కేంద్రాల్లోనూ నిరసనలు చేపట్టారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయాల వద్ద నిరసన తెలిపి వినతిపత్రాలు అందజేశారు. కడప, అన్నమయ్య జిల్లాల్లో తహశీల్దార్ కార్యాలయాల వద్ద నిరసన తెలిపి వినతిపత్రాలు అందజేశారు.

జిఒ 1ని అన్ని పార్టీలూ వ్యతిరేకిస్తున్నాయి : సిపిఐ

జిఒ ఒకటిని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నాయని, భోగి పండుగ రోజున రాష్ట్రవ్యాప్తంగా ఆ ప్రతులను భోగిమంటల్లో దహనం చేస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తెలిపారు. బిజెపి సహకారం లేకుండా రాష్ట్రంలో సిఎం జగన్ ఒక్కరోజు కూడా పాలన సాగించలేరని విమర్శించారు. జగనన్న ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడానికి లబ్ధిదారులకు ఒక్కొక్కింటికీ రూ. ఐదు లక్షలు ఇవ్వాలని, టిడ్కో గృహాలను వెంటనే పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించాలని కోరుతూ త్వరలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు.

ప్రొఫెసర్ కె. వెంకటేశ్వర్లు కన్నుమూత



ప్రజాశక్తి - అమరావతి

మార్క్సిస్టు సిద్ధాంతవేత్త. మానవతావాది, ప్రజాస్వామ్య, అభ్యుదయ ఉద్యమాలకు ఎంతో ప్రేరణ ఇచ్చిన ఆంధ్ర యూనివర్శిటీ మాజీ ప్రిన్సిపల్, రాజనీతి శాస్త్ర ప్రొఫెసర్ కె. వెంకటేశ్వర్లు (కె.వి) (88) కన్నుమూశారు. రాజమండ్రిలోని తన రెండవ కుమారుని నివాసంలో ఉంటున్న ఆయన వృద్ధాప్య కారణాలతో మంగళవారం తుదిశ్వాస విడిచారు. ఆయన అంత్యక్రియలు రాజమండ్రిలో బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు జరగనున్నాయి. గుంటూరు జిల్లాల్లో జన్మించిన వెంకటేశ్వర్లు హిందూకళాశాలలో చదివారు. ఆంధ్రయూనివర్శిటీలో పిహెచ్‌డి పొందారు. అక్కడే రాజనీతి శాస్త్రం, ప్రభుత్వ పాలనాశాస్త్రాలలో అధ్యాపకుడిగా, ప్రొఫెసర్‌గా 30 ఏళ్లపాటు సేవలందించారు. ప్రజా ఉద్యమాలకు, వామపక్ష ఉద్యమాలకు ఆయన అండగా నిలిచారు. విద్యార్థుల సమస్యల పట్ల స్పందించి, వారి పక్షాన నిలిచేవారు. ఆయన వద్ద విద్యనభ్యసించిన వారిలో మాజీ స్పీకర్ జిఎంసి బాలయోగి, ప్రొఫెసర్ ఎంవిఎస్ కోటేశ్వరరావు, సిపిఎం నాయకులు వై. వెంకటేశ్వరరావు, ఎంఎల్‌సి కె.ఎస్ లక్ష్మణరావు, ప్రస్తుత ఎస్‌టి కమిషన్ ఛైర్మన్ ఐ. రవిబాబు తదితరులు ఉన్నారు. సిపిఎం నాయకులు బివి రాఘవులు, నరిసింగరావు, పుణ్యవతి తదితరులు ఆయనతో సన్నిహితంగా ఉండేవారు. వివిధ ప్రజాసమస్యలపై ఆయనతో చర్చించి సలహాలు తీసుకునేవారు. కె. వెంకటేశ్వర్లు సతీమణి శారద కొద్దికాలం క్రితం మరణించారు. ఆయనకు ఇద్దరు కుమారులు. కె. వెంకటేశ్వర్లు మరణం పట్ల సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి రాఘవులు, కేంద్ర కమటీ సభ్యులు పుణ్యవతి,, రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు, ఎంఎల్‌సి కె.ఎస్ లక్ష్మణరావు తదితరులు తీవ్ర సంతాపాన్ని తెలియచేశారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు. వెంకటేశ్వర్లు మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని పేర్కొన్నారు.

108 ఉద్యోగులకు సంఘీభావం తెలుపుతున్న ఎవి నాగేశ్వరరావు

సమస్యలు పరిష్కరించకపోతే 15 తర్వాత సమ్మె

- ఎపి 108 సర్వీసెస్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అరబిందో ఎమర్జన్సీ మెడికల్ సర్వీసెస్ నిర్వహిస్తున్న 108 సర్వీసులలో చోటుచేసుకుంటున్న అవకతవకలను అరికట్టాలని ఎపి 108 సర్వీసెస్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. 108 ఉద్యోగులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకపోతే ఈనెల 15 తర్వాత ఏక్షణంనుండైనా సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించింది. ఈ మేరకు మంగళవారం విజయవాడలో ఎపి 108 సర్వీసెస్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యాన 108 ఉద్యోగులు దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలను ఎపి 108 సర్వీసెస్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా రవాణాశాఖ నిబంధనలు పాటించకుండా అరబిందో సంస్థ 350 వాహనాలను 108 సర్వీసుల కింద నడుపుతోందని చెప్పారు. మరమ్మతులకు గురైనప్పుడు ఏ మాత్రం పట్టించుకోకపోవడంతో అందులో వున్న సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. 108 వాహనాలలో హెల్త్ ఎమర్జన్సీకి సంబంధించిన మందులు కూడా అందుబాటులో వుండటం లేదని చెప్పారు. మైలేజ్ కోసం 60 కిలోమీటర్లకు మించి వేగం పోరాదని, 108 వాహనానికి సమస్య వస్తే డ్రైవర్‌కే సంబంధం అనే నిబంధనలను విధించడం సరైందికాదన్నారు. ఎలాంటి కారణాలు లేకుండానే అన్యాయంగా వందమందికి పైగా ఉద్యోగులను తొలగించారని తెలిపారు. పిఎఫ్, ఇఎస్‌ఐలాంటి సంక్షేమ పథకాలను అమలు చేయడంలేదని విమర్శించారు. 108 ఉద్యోగులను మొత్తం ఆప్కాస్‌లోకి విలీనం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రప్రభుత్వం చేపట్టే నియామకాల్లో 108 ఉద్యోగులకు ప్రాధాన్యతను ఇవ్వాలని, ఇప్పటిదాకా అక్రమంగా అరబిందో సంస్థ తొలగించిన 108 ఉద్యోగులందరినీ విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎపి 108 సర్వీసెస్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బి కిరణ్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ మహేష్, ప్రధాన కార్యదర్శి కెవివి నర్సింహారావు, కోశాధికారి ఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కారు బోల్తా : ఐదుగురు మృతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కారు అదుపుతప్పి కల్వర్టును ఢీకొట్టి పక్కనే ఉన్న కాల్వలో పడటంతో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన తెలంగాణ రాష్ట్రం సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం మునిగడప గ్రామంలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం... బీబీనగరర్, బొమ్మల రామారానికి చెందిన బోల్లు సమ్మయ్య, బొల్లు స్రవంతి, రాజమణి, భవ్యశ్రీ, లోకేష్, వెంకటేష్ కారులో వేములవాడ బయలుదేరారు. స్వామి దర్శనం అనంతరం తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో మునిగడప గ్రామంలో ఎల్లమ్మ గుడివద్ద పెద్ద మూల మలుపులో కొడకండ్ల నుంచి జగదేవపూర్ వద్ద కారు అదుపు తప్పి కొండపోచమ్మ కాలువ బ్రిడ్జిని ఢీకొట్టింది. అనంతరం పక్కనే ఉన్న కాలువలో పడిపోయింది. దాంతో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురిలో బోల్లు సమ్మయ్య(40), బొల్లు స్రవంతి(32), రాజమణి(48), భవ్యశ్రీ(15), లోకేష్(12) అక్కడికక్కడే మృతి చెందారు. చికిత్స నిమిత్తం వెంకటేష్‌ను హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానికుల సహకారంతో వెలికితీశారు. పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాలను గజ్వేల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

'ఉక్కు'పై ప్రజా ఉద్యమం: చలసాని

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణ కోసం కార్మికులు చేస్తోన్న పోరాటాన్ని ప్రజా ఉద్యమంగా మలచనున్నట్టు ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాసరావు తెలిపారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి 698వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్ బిఎఫ్ విభాగం కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న దుర్మార్గపు నిర్ణయానికి వ్యతిరేకంగా చేస్తోన్న పోరాటాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రాష్ట్ర మంతటా ఉక్కు కార్మిక బస్సు యాత్రలు నిర్వహించాలన్నారు. కార్మిక, కర్షక, విద్యార్థి సంఘాలను మిళితం చేసుకుంటూ విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాల్సిన ఆవశ్యకతను వివరించాలని తెలిపారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్లు డి.ఆదినారాయణ, ఎం.రాజశేఖర్, నాయకులు ఎన్.రామారావు, జె.రామకృష్ణ, యు.రామస్వామి మాట్లాడుతూ ఈ నెల 30న ఉక్కునగరంలో తలపెట్టిన 'ఉక్కు ప్రజా గర్జన' సభకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. దీక్షల్లో నాయకులు రమణ, సిహెచ్.సన్యాసిరావు, మహాలక్ష్మి నాయుడు, డి.శ్రీనివాస్, వి.రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.

తల్లీ, బిడ్డల ఆరోగ్యం కోసం సమగ్ర కార్యాచరణ

(మొదటి పేజీ తరువాయి)

పిల్లలకు పాలు పంపిణీ కావాలని, ఈ మేరకు ప్రణాళికను రూపొందించుకోవాలని చెప్పారు. తల్లులకు టేక్ హోం రేషన్ విధానంపై ఆలోచన చేయాలని పేర్కొన్నారు. అంగన్‌వాడీ సెంటర్లలో బలహీనవర్గాల పిల్లలే అధికంగా ఉంటారని, వారికి తోడుగా నిలబడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు అంగన్‌వాడీ కేంద్రాల్లో బోధనపైన కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, స్మార్ట్ టివి డిజిటల్ పద్ధతుల్లో భోధనపై ఆలోచనలు చేసి ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు.. విద్య, వ్యవసాయం, వైద్య ఆరోగ్యం తరహాలో మహిళ, శిశు సంక్షేమాన్ని కూడా ప్రభుత్వం ప్రాధాన్య కార్యక్రమంగా చేపట్టిందని వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాలపై ప్రభుతం రూ.1500 కోట్లు ఖర్చు చేస్తోందని, మౌలిక సదుపాయాలు మెరుగుపడాలని పేర్కొన్నారు, టెక్నాలజీని వాడుకోవాలని, పంపిణీలో ఎక్కడైనా లోపాలు ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో మంత్రి కె.వి.ఉషశ్రీ చరణ్, సిఎస్ డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డి, ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండటం, ముందస్తు రిజర్వేషన్లు పూర్తి కావడంతో ఈనెల 12, 13, 14 తేదీల్లో ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది. ఈనెల 12న సికింద్రాబాద్ - కాకినాడ టౌన్ ట్రైన్ నెంబరు (07571), 13న కాకినాడ టౌన్- తిరుపతి ట్రైన్ నెంబరు (07573), 14న తిరుపతి - కాకినాడ ట్రైన్ నెంబరు (07574)లను నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది.

భవానీ ద్వీపంలో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విజయవాడ భవానీ ద్వీపంలో ఈనెల 11 నుంచి 16వ తేదీ వరకు సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు ఎపి టూరిజం శాఖ పేర్కొంది. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. భవానీ ద్వీపంలో అందుబాటులోని అనేక అడ్వెంచర్ స్పోర్ట్స్, గేమ్స్‌తోపాటు పిల్లల్లో విజ్ఞానాన్ని పెంపొందించే సైన్స్ ఎగ్జిబిషన్, డ్రాయింగ్ కాంపిటీషన్, ఎస్సే రైటింగ్, చేనేత, చేతివృత్తి కళాకారుల స్టాల్స్, వివిధ రకాల షాపింగ్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తామని టూరిజం శాఖ తెలిపింది. వీటితోపాటు ముగ్గుల పోటీలు, వంటల పోటీలు, సాంప్రదాయ వస్త్రధారణ, జానపద గీతాలు పాడటం, డ్రాయింగ్, గాలిపటాల తయారీ లాంటి పోటీలు నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు ప్రదానం చేస్తామని పేర్కొంది.

తెలుగు వారు పల్లె వాతావరణంలో, సాంప్రదాయ జీవన శైలిలో భోగి మంటలు, రేగుపళ్లు, బొమ్మల కొలువులు, ముత్యాల ముగ్గులు, గొబ్బెమ్మలు, హరిదాసులు, గంగిరెద్దులు, గాలిపటాలు, పంచెకట్లు, రచ్చబండపై కబుర్లు, రెండెద్దుల బండ్లు, పూరిపాకలు, బంకమట్టితో కుండల తయారీ, పరవాన్నం (పాయసం), కొబ్బరి బూరెలు, ఉయ్యాల ఆటలు, కోతికొమ్మొచ్చి వంటివి ఏర్పాటు చేసినట్లు తెలిపింది. సంక్రాంతి పండుగ వారోత్సవాల్లో పాల్గొనే పెద్దలకు టిక్కెట్ ధర రూ.300, 6నుంచి 12 ఏళ్లలోపు పిల్లలకు రూ.150గా నిర్ణయించారు. ఈ టిక్కెట్‌తోనే ఫ్రీ బోటింగ్, భవానీ ఐ లాండ్‌లోకి ఫ్రీ ఎంట్రీ, దుర్గాభవానీపూజ ఆశీర్వచనం, ప్రసాదం ఉచితంగా ఇవ్వడంతోపాటు, అన్ని పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తామని పేర్కొంది. 13న సంక్రాంతి సంబరాలకు పర్యాటకశాఖ మంత్రి ఆర్‌కె రోజా ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆశాఖ పేర్కొంది.

ఎన్ని నిర్బంధాలు ఎదురైనా

దళితులకు అండగా నిలుస్తాం

- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు
- గరగపర్రు దళితుల సాంఘిక బహిష్కరణ వ్యతిరేక ఉద్యమంలో ప్రజా సంఘాల నేతలపై అక్రమ కేసు కొట్టివేత

కోర్టుకు హాజరైన ప్రజా సంఘాల నేతలు

ప్రజాశక్తి - భీమవరం

ఎన్ని నిర్బంధాలు ఎదురైనా దళితులకు అండగా ఉంటామని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండలం గరగపర్రులో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు ఉద్యమంలో అక్రమ కేసులు ఎదుర్కొంటున్న పలు ప్రజాసంఘాల నాయకులు మంగళవారం కోర్టు వాయిదాకు హాజరయ్యారు. సరైన ఆధారాలు లేవన్న కారణంగా కోర్టు ఈ కేసును కొట్టివేసింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే దిగిపాటి రాజగోపాల్ అధ్యక్షతన విజయోత్సవ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గరగపర్రు దళితుల సాంఘిక బహిష్కరణకు వ్యతిరేకంగా 2017 నుంచి నేటి వరకు దళితులకు అండగా నిలిచామన్నారు. గరగపర్రు దళితులకు అండగా చలో భీమవరం పిలుపు ఇచ్చిన సందర్భంగా సుమారు 120 మంది ప్రజాసంఘాల నాయకులపై నాలుగు అక్రమ కేసులు పెట్టారని తెలిపారు. అందులో మొదటి కేసును మంగళవారం భీమవరం రెండో అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు విచారించిందని అన్నారు. దీన్ని అక్రమ కేసుగా భావించి కొట్టివేయడం హర్షణీయమన్నారు. దళితుల సాంఘిక బహిష్కరణను వ్యతిరేకించిన వారిపై అక్రమ కేసులు బనాయించడం దారుణమని తెలిపారు. ఈ ఉద్యమంలో సిపిఎంతోపాటు కెవిపిఎస్, సిఐటియు, ఎస్ఎఫ్ఐ, ప్రజానాట్యమండలి, మహిళా సంఘం నాయకులు అనేక నిర్బంధాలతోపాటు అక్రమ కేసులను నేటికీ ఎదుర్కొంటున్నారని తెలిపారు. లాఠీఛార్జీలు, హౌస్ అరెస్టులు, నిర్బంధాలు, అక్రమ కేసులు ఉద్యమాలను ఆపలేవన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా దళితులు, అణగారిన అట్టడుగు వర్గాల ప్రజల హక్కులు, ప్రయోజనాల కోసం నిరంతరం పోరాడుతూనే ఉంటామని తెలిపారు. సాంఘిక బహిష్కరణలో అవమానాలు ఎదుర్కొన్న బాధితులకు నేటికీ పూర్తిస్థాయిలో నష్ట పరిహారం ఇవ్వలేదని గుర్తు చేశారు. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు ఉద్యమంలో 18 మంది నేతలపై అక్రమంగా కేసు నమోదు చేశారని తెలిపారు. ఈ కేసులో తనతోపాటు మాజీ ఎమ్మెల్యే దిగుపాటి రాజగోపాల్, సిఐటియు, కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం, పట్టణ పౌర సమాఖ్య, ప్రజానాట్యమండలి, ఎస్ఎఫ్ఐ నేతలు కేసు ఎదుర్కొన్నారన్నారు. ఈ కేసును కోర్టు కొట్టివేసిందని తెలిపారు. సాంఘిక బహిష్కరణ వంటి అమానవీయమైన ఘటనలో ఇంకా అక్రమ కేసులు ఎదుర్కొంటున్న వారిపై కేసులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

వైద్యారోగ్యశాఖలో ఖాళీల భర్తీ

- రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి విడదల రజని

ప్రజాశక్తి - పలాస, కంచిలి (శ్రీకాకుళం)

వైద్యారోగ్యశాఖలో ఖాళీలన్నింటినీ భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి విడదల రజని అన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక 47 వేలకుపైగా పలు స్థాయిల పోస్టులను భర్తీ చేసిందని తెలిపారు. శ్రీకాకుళం జిల్లా పలాస, మందస, కంచిలిలో మంగళవారం ఆమె పర్యటించారు. అనంతరం పలాస-కాశీబుగ్గ మున్సిపాల్టీలోని సమావేశ మందిరంలో వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. త్వరలోనే ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ప్రారంభం కానుందని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు స్థానికంగానే వైద్య పరీక్షలు, మెరుగైన వైద్యం అందించడమే ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ఉద్దేశమని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వాస్పత్రుల్లో మందుల కొరత లేదని, పూర్తి స్థాయిలో మందులు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ఉద్దాన ప్రాంతానికి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏం చేశారని ప్రశ్నించారు. ఈ ప్రాంతమంతా కిడ్నీ వ్యాధితో బాధపడుతుంటే రూ.4 కోట్లతో శుద్ధ నీటిని సరఫరా చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ కిడ్నీ రీసెర్చ్ సెంటర్ నిర్మాణం పూర్తయ్యే నాటికి వైద్యాధికారులు, సిబ్బంది నియామకాలు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.టి కృష్ణబాబు, వైద్యారోగ్యశాఖ కమిషనర్ జె.నివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వైద్యారోగ్యశాఖ మంత్రి రజని

నూర్పిడి యంత్రం బోల్తా..

- ఇద్దరు మహిళా కూలీల దుర్మరణం

ప్రజాశక్తి-బొబ్బిలి

నూర్పిడి యంత్రం బోల్తాపడి ఇద్దరు మహిళా కూలీలు మృతి చెందారు. మరో ఇద్దరు గాయపడ్డారు. ఈ సంఘటన విజయనగరం జిల్లా బొబ్బిలి మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. అన్నంనాయుడు వలసకు చెందిన ఎనిమిది మంది మహిళా కూలీలు వరి పంట నూర్పిడికి బయలుదేరారు. సీతానగరం మండలం జానుమల్లువలస పొలాలకు నూర్పిడి యంత్రంపై వెళు తుండగా ప్రమాదవశాత్తూ అది బోల్తా పడింది. ఈ ప్రమాదంలో గోర్జి తిరుపతమ్మ (50), పోల లక్ష్మణమ్మ (48) అక్కడికక్కడే మరణించారు. గేదెల శ్రీదేవి, మడక సత్యవతి తీవ్రంగా గాయపడ్డారు.

గాయపడిన వారికి జిల్లా సర్వజన ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. నూర్పిడి యంత్రం చొక్కాపు చంద్రరావుకు చెందినదిగా కూలీలు తెలిపారు. తిరుపతమ్మ భర్త ఆరు నెలల క్రితం మృతి చెందాడు. ఆమెకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. లక్ష్మణమ్మకు భర్త శ్రీరాములు, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

పదవరత్నంగా భూ పంపిణీని చేర్చాలి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

మైలవరంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-మైలవరం (విజయవాడ)

నవరత్నాలలో పదవరత్నంగా భూ పంపిణీని చేర్చాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయవాడ మైలవరంలోని వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, పేదలు సాగు చేస్తున్న అసైన్డ్ భూములకు రక్షణ కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం స్థానిక కమిటీ ఆధ్వర్యంలో మైలవరంలో జరుగుతున్న భూ పోరాట బాధితులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరి చేతిలో భూమి ఉండాలని, భూమి ఉంటేనే గుర్తింపు, శాశ్వత పరిష్కారం దొరుకుతుందని అన్నారు. తక్షణమే ఏడో విడత భూ పంపిణీ చేపట్టాలని, రాష్ట్రంలో అన్యాక్రాంతమైన 15 లక్షల ఎకరాల భూములను తిరిగి పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. భూ సీలింగ్ చట్టప్రకారం 12 లక్షల ఎకరాలను భూస్వాములు అనుభవిస్తున్నారని, తిరిగి ఆ భూములను పేదలకే పంపిణీ చేయాలన్నారు.

రాష్ట్రంలో 40 లక్షల ఎకరాల ప్రభుత్వ భూములు అనర్హుల చేతుల్లో ఉన్నాయని, కోనేరు రంగారావు చెప్పిన సిఫార్సుల మేరకు ఆ భూమిని పంపిణీ చేయాలని కోరారు. అసైన్డ్ చట్టాన్ని సవరించి భూస్వాములకు మేలు చేయాలని చూస్తున్న ధర్మాన ప్రసాద్‌రావు కమిటీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 1973 ల్యాండ్ సీలింగ్ చట్టం అమలైతే ఐదు శాతమే భూములు పేదల చేతుల్లో ఉన్నాయని, కోటి ఎకరాలకు పైగా భూస్వాములు చేతిలో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 237 కేంద్రాల్లో 45 వేల ఎకరాల్లో భూ పోరాటం జరుగుతుందన్నారు. పేదల పక్షాన నిలవాల్సిన ప్రభుత్వం.. వారిపై కేసులు బనాయించి, 135 మందిని జైలుకు పంపించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. పోరాడి సాధించుకుంటేనే భూములు దక్కుతాయని, పేదలకు వ్యవసాయ కార్మిక సంఘం ఎప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట కల్యాణ్, జిల్లా అధ్యక్షులు వి నాగరాజు, ఉపాధ్యక్షులు ఆనందరావు, మైలవరం భూ పోరాట బాధితులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా కోసం
20 నుంచి సమరయాత్ర : చలసాని

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

ఎపికి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు కోరుతూ ఈ నెల 20న విద్యార్థి, యువజన సమర యాత్ర హిందూపురం నుంచి ప్రారంభమవుతుందని ప్రత్యేక హోదా సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాసరావు తెలిపారు. ఈ యాత్ర ఇచ్ఛాపురం వరకు కొనసాగనుందని చెప్పారు. విశాఖపట్నం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హోదా సాధించకపోతే వైసిపి ప్రభుత్వం దోషిగా మిగిలిపోతుందన్నారు. ఎపికి బిజెపి చేస్తున్న అన్యాయంపై బిఆర్ఎస్ పోరాడగలదా, ఉమ్మడి ఆస్తుల విషయంలో కెసిఆర్ పట్టువిడుపులు చూపగలరా అని ప్రశ్నించారు. గతంలో అన్న మాటలకు కెసిఆర్ క్షమాపణ చెప్పి, చిత్తశుద్ధితో ఎపికి సహాయపడగలరా అని నిలదీశారు. సెమీ ఇండస్ట్రీలన్నింటినీ గుజరాత్‌కు తరలించుకుపోతున్నాయని తెలిపారు. సిక్కోలుకు ఒక్క పరిశ్రమైనా వచ్చిందా అని ప్రశ్నించారు. బిజెపి విషకౌగిలి నుంచి పవన్ కల్యాణ్ బయటకు రావాలని, ప్రత్యేక హోదా కోసం రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేనతో సహా అన్ని పార్టీలు పోరాటం చేయాలని కోరారు. రాష్ట్రం నుంచి ఎన్నికైన పార్లమెంట్ సభ్యులు రాజీనామా చేయాల్సిన అవసరముందన్నారు. మోడీ ఇంటి ముందు హోదా కోసం ధర్నా చేయాలని కోరారు. తాము తలపెట్టిన యాత్రకు అనుమతి ఇవ్వాలని, లేకుంటే కోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. సమావేశంలో సాధన సమితి ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ అప్పలనాయుడు, సహాయ కార్యదర్శి కనిశెట్టి సురేష్ బాబు, సిపిఐ కార్పొరేటర్ ఎంజె.స్టాలిన్ పాల్గొన్నారు.

హమాలీల అర్ధనగ్న ప్రదర్శన

- కూలి పెంపుదల జిఒ విడుదల చేయాలని నిరసన

కర్నూలులో అర్ధనగ్న ప్రదర్శననుద్దేశించి మాట్లాడుతున్న కృష్ణ

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

కూలి పెంపుదల జిఒను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కర్నూలు, గూడూరు స్టాక్ పాయింట్ల వద్ద ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లయ్ హమాలీలు అర్ధనగ్నంగా నిరసన తెలిపారు. కర్నూలులో సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.కృష్ణ మాట్లాడుతూ..లోడింగ్, అన్‌లోడింగ్‌కు సంబంధించి ఇస్తున్న రూ.23ను రూ.25కు పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని, అయితే అందుకు సంబంధించిన జిఒను విడుదల చేయలేదని తెలిపారు. జిఒను విడుదల చేయాలని రెండు రోజులుగా నిరసన తెలుపుతున్నా.. అధికారుల నుంచి ఎలాంటి స్పందనా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి జిఒను విడుదల చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గొడౌన్ల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలని, రిటైర్డ్ అయిన హమాలీలకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. అధికారులు స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు, తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కర్నూలులో ఆ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు శివ , గూడూరులో ఆ యూనియన్ జిల్లా కోశాధికారి రాజశేఖర్ అధ్యక్షతన నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా సివిల్ సప్లయ్ హమాలీలు, గూడూరులో సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

రూ.2 లక్షల కోట్ల సంపద ఆవిరి

సెన్సెక్స్ 637 పాయింట్ల పతనం

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ నష్టాలను చవి చూశాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 637 పాయింట్లు లేదా 1.04 శాతం పతనమై 60,657కు పడిపోయింది. దీంతో సోమవారం ర్యాలీతో వచ్చిన లాభాలు ఆవిరయ్యాయి. ఎన్ఎస్ఇ నిఫ్టీ 190 పాయింట్లు లేదా 1.04 శాతం తగ్గి రూ.18,043 వద్ద ముగిసింది. దీంతో బిఎస్ఇ మార్కెట్ కాపిటలైజేషన్ విలువ రూ.2.02 లక్షల కోట్ల విలువ కోల్పోయి.. రూ.282.64 లక్షల కోట్లకు పరిమితమయ్యింది. దీంతో రూ.2.02 లక్షల కోట్ల సంపదను ఇన్వెస్టర్లు నష్టపోయినట్లయ్యింది. బిఎస్ఇలోని 3,563 స్టాక్స్‌ల్లో 2,211 సూచీలు నష్టాలను చవి చూడగా.. 1,206 స్టాక్స్ లాభాలను గడించగా.. 149 స్టాక్స్ యథాతథంగా నమోదయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ఉన్న అస్థిర పరిస్థితులు ఇన్వెస్టర్లను ఆందోళనకు గురి చేశాయి. ప్రపంచ వ్యాప్తంగా ద్రవ్యోల్బణం పెరగడం, వడ్డీ రేట్ల పెంపు ఉండొచ్చన్న నిపుణుల అంచనాలు, మాంద్యం భయాలు మార్కెట్లను ఒత్తిడికి గురి చేశాయి.

శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానము
పాలతల. గంగనపల్లె గ్రా., పెండ్లిమర్రి (మం), కడప జిల్లా.
e-Procurement Tender
NIT NO.Human Hair/2022 Dt:10-01-2023
దేవస్థానము నందు తలనీలాలు సేకరించుకొను హక్కు (ఒక సంవత్సరముపాటు) అనగా 01.02.2023 నుండి 31.01.2024 వరకు కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు www.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
ఇట్లు : కార్యనిర్వహణాధికారి

ఈస్ట్ కోస్ట్ రైల్వే
టెండరు ప్రకటన నెం. VSKP-ELECTG-22-23-WC-36, తేదీ. 07.01.2023
పని పేరు: వాల్తేరు డివిజన్ అంతటా పవర్ సరఫరా ఏర్పాటును పెంపొందించుట.
టెండరు విలువ: ₹ 66,45,402/-, బిడ్ సెక్యూరిటీ: ₹ 1,32,900/-, పని పూర్తి చేయు కాలం:120రోజులు.
టెండరు ముగింపు తేదీ & సమయం: 03.02.2023న 1330 గంటలకు, టెండరు తెరచు తేదీ & సమయం: 03.02.2023 న 1600 గంటలు
ఈ టెండరునకు మాన్యువల్ ఆఫర్లు అనుమతించరు మరియు ఏవైన అట్టి మాన్యువల్ ఆఫర్ అందినచో తిరస్కరిస్తారు.
పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (G) వాల్తేరు
PR-893/N/22-23

NOTICE
IN THE COURT OF THE HON'BLE 2nd ADDL.JUNIOR.CIVIL JUDGE::GUNTUR
I.A.No: 595/2022 in O.S.No: 586/2018
Between:
Aduri Balasowri Reddy ...Respondent /Plaintiff
AND
Arika Venkata Ramana & Another ...Petitioners /Defendants
To,
Aduri Balasowri Reddy, S/o.Chinnappa Reddy, R/o.Sangadigunta, Guntur City.
పై నెంబరు దావాలోని I.A.No:595/2022 లో రెస్పాండెంటు/వాది అయిన బాలశౌరి రెడ్డి గారు దావా నిల్వలో ఉండగా మరణించినందున ఆయన వారసులు ఎవరైనా ఉన్నయెడల సదరు దావా/ పిటీషను లోవారి అభ్యంతరములు తెలుపుకోను నిమిత్తము ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియపరచమని శ్రీకోర్టు వారు ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము రెస్పాండెంట్/ వాది తరపు వారసులు ది: 23-01-2023న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టువారి యెదుట మీరు స్వయంగా కాని, మీ తరపు అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొన వలయును. లేనియెడల సదరు దావాను బాలశౌరి రెడ్డి గారికి వారసులు లేనట్లుగా భావించి వారి పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపరచడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 23-01-2023
యం.సురేష్ బాబు,
పిటీషనర్లు/ప్రతివాదులు తరపు అడ్వకేట్,
10/4 అరండల్ పేట,
గుంటూరు.సెల్:9642676271

MUNICIPAL CORPORATION :: NELLORE
TENDER NOTICE
ROC. No. 455 / NMC /DB/15TH FCG/2023 Dt : 10.01.2023
Nellore Municipal Corporation hereby invites tenders for 27 Nos. of works under 15th FCG (2021-22) - Rs.949.34 Lakhs
Bid Submission Closing Date & Time : 18.01.2023 at 3.00 PM
Bid Submission Closing Date & Time : 19.01.2023 at 3.00 PM
Bid Submission Closing Date & Time : 20.01.2023 at 3.00 PM
Bid Submission Closing Date & Time : 24.01.2023 at 3.00 PM
Further details can be seen at e-procurement market place in www.apeprocurement.gov.in officer inviting bids Commissioner, Municipal Corporation of Nellore. A.P. Contract No.9963028808, Phone No. 0861-2331226, Fax No. 0861-2331226.
Commissioner
Municipal Corporation :: Nellore.

గౌరవనీయులైన డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
క్రింది & 1వ అంతస్తు, డోర్ నెం.31-31-21, శ్రీ నారాయణ భవనం, సాయి బాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020.
O.A. No. 822 OF 2020
వీరి మధ్య
హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్, దనవాయిపేట, రాజమండ్రి బ్రాంచి ప్రాతినిధ్యం వహిస్తున్నవారు అధీకృత అధికారి & పిఓఎ హోల్డర్ ... దరఖాస్తుదారు
మరియు
మెస్సర్స్ శ్యామలా మోడర్న్ రైస్ మిల్ మరియు 5 ఇతరులు ... ప్రతివాదులు
పేపర్ పబ్లికేషన్ ద్వారా ప్రచురించిన రిలీఫ్‌లు ఎందుకు మంజూరు కాకూడదనే కారణం చూపినందుకు సమన్లు
టు,
డి1) **మెస్సర్స్ శ్యామలా మోడర్న్ రైస్ మిల్,** నివాస డి.నెం.158/2, గురజ రోడ్డు, ముదినేపల్లి, గుడివాడ మండలం, కృష్ణా జిల్లా-521325.
డి2) **శ్రీ వోలేటి వెంకట రమేష్,** నివాస ఇ.నెం.1-59/1-సి, మెయిన్ రోడ్డు, ఆకివీడు, పశ్చిమ గోదావరి జిల్లా-534235, ఆంధ్రప్రదేశ్.
బ్యాంకు మరియు ఆర్థిక సంస్థలకు సంబంధించి ఋణాల రికవరీ చట్టం 1993 లోని సెక్షన్ 19 ప్రకారం ప్రస్తుతం మరియు భవిష్యత్తులో అయ్యే వడ్డీ మరియు ఇతర ఖర్చులతో పాటు మీరు చెల్లించవలసిన మొత్తము వసూలు నిమిత్తం తగు ఏర్పాట్లు చేయడమైనది. క్లెయిమ్ చేయు విషయంలో తగు సమాధానం నిమిత్తం **తేది.31.01.2023** న ట్రిబ్యునల్ ముందు **ఉదయం గం.10.30 ని.లకు** హాజరు అయ్యి వ్రాతపూర్వక స్టేట్‌మెంట్ దాఖలు చేయు నిమిత్తము సమన్లు పంపబడినవి.
2. ట్రిబ్యునల్ ముందు మీరు హాజరైన అనుబంధాన్ని సేకరించవలసినదిగా మీరు నిర్దేశించబడ్డారు.
3. ప్రతులను మీరు ఫైల్ చేయాలనుకుంటే వ్రాతపూర్వక స్టేట్‌మెంట్‌తో పాటు సంబంధిత జాబితాను కూడా ఫైల్ చేయవచ్చు.
4. మీరు నమోదు చేయించిన చిరునామా వివరములు మరియు మెమో ఫైల్‌ను ట్రిబ్యునల్ ముందు ఉంచుటకు వ్యక్తిగతంగా గాని లేదా ప్లీడరు / న్యాయవాది ద్వారా గాని కోర్టు నిబంధనల ప్రకారము సూచించవచ్చును.
5. పైన పేర్కొనబడిన రోజు (తేది) న మీరు వ్యక్తిగతంగా / న్యాయవాది ద్వారా గాని హాజరు కాని పక్షంలో మీరు విఫలమైన వారుగా (డీఫాల్టర్) గా పరిగణింపబడి, కోర్టు తగు చర్యలకు సిఫార్సు చేస్తుందని గమనించగలరు.
నా స్వహస్తములతో మరియు ఈ ట్రిబ్యునల్ యొక్క ముద్రతో తేది.02 జనవరి, 2023 న జారీ చేయబడినది.
అధీకృత అధికారి వారి సంతకం
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ విశాఖపట్నం

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD BANKING THAT'S # TWICE AS GOOD
ఇండియన్ బ్యాంక్, జోనల్ ఆఫీస్, విజయవాడ
26-25-25, యన్ఆర్‌పి రోడ్డు, గాంధీనగర్, విజయవాడ-520003, ఫోన్: 0866-2578762
పబ్లికేషన్ డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు మీకు రిజిష్టర్ పోస్టు ద్వారా పంపించిన తేది : 09.12.2022 న పంపబడినది.
టు, 1) **శ్రీమతి కోపూరి సౌజన్య ఋణగ్రహీత & తనఖాదారు, తండ్రి: మట్టా జోసఫ్,** ఫ్లాట్ నెం. 103, లక్ష్మీమురళి రెసిడెన్సీ, MLC బజారు, ఉయ్యూరు-521165. 2) **శ్రీమతి ప్రేమలీల మట్టా సహ ఋణగ్రహీత, భర్త: మట్టా జోషి,** డి.నెం. 6-62-1, వీరమాచినేనివారిపాలెం, శ్రీకాకుళం, ఘంటశాల మండలం, కృష్ణా జిల్లా-521132. 3) **శ్రీ కనకమేడల శ్రీకృష్ణ హామీదారు, తండ్రి: కె.రామారావు,** డి.నెం.4-107, గండిగుంట గ్రామము, ఉయ్యూరు మండలం, కృష్ణా జిల్లా-521165.
విషయం: ఇండియన్ బ్యాంక్, ఉయ్యూరు బ్రాంచి వారి యొద్దనున్న లోన్ అకౌంట్ నెం. IBHL 6573810599 ఋణ ఖాతాల గురించి.
పైన ఉన్న **ఋణానికి ది.08.12.2022 నాటికి మీరు తిరిగి చెల్లించవలసిన బకాయిసొమ్ము రూ.22,68,125/- (అక్షరాల ఇరవై రెండు లక్షల అరవై ఎనిమిది వేల నూట ఇరవై ఐదు రూపాయలు మాత్రమే)** ఈ మొత్తాన్ని తిరిగి చెల్లింతే తేదీ వరకు అంగీకరించిన వడ్డీరేటుకు మరింత వడ్డీ కలిగి ఉంటుంది.
ఇందుమూలంగా **09.12.2022** తేదీన జారీచేసిన నోటీసు ప్రకారం చెల్లించవలసిన బకాయిసొమ్ము **రూ.22,68,125/- (అక్షరాల ఇరవై రెండు లక్షల అరవై ఎనిమిది వేల నూట ఇరవై ఐదు రూపాయలు మాత్రమే)** మరియు **09.12.2022** నుండి ఒప్పందం చేసుకున్న వడ్డీరేటు ప్రకారం తదుపరి జమకూడు వడ్డీతో సహా చెల్లించవలెనని ఈ నోటీసు రిజిష్టర్డ్ పోస్టు ద్వారా మీకు పంపిననూ మాకు తిరిగి వచ్చినది.
అంగీకరించబడిన వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు తేది నుండి 60 రోజులలో **ది.08.12.2022 నాటికి మీరు తిరిగి చెల్లించవలసిన బకాయిసొమ్ము రూ.22,68,125/- (అక్షరాల ఇరవై రెండు లక్షల అరవై ఎనిమిది వేల నూట ఇరవై ఐదు రూపాయలు మాత్రమే)** చెల్లించుటలో విఫలమైన యెడల బ్యాంకు వారు ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ప్రకారం తమ అధికారములను ఉపయోగించి క్రింద ఇవ్వబడిన షెడ్యూలులోని వివరముల ప్రకారం స్వాధీనం చేసుకొను అధికారం కలిగియున్నారు. ఈ నోటీసు బ్యాంకు వారికి ప్రస్తుతము అమలులోనున్న ఇతర చట్టబద్ధమైన హక్కులకు భంగము వాటిల్లకుండా జారీచేయబడినది. ఈ నోటీసు బ్యాంకు వారికి ప్రస్తుతము అములులోనున్న ఇతర చట్టబద్ధమైన హక్కులకు భంగము వాటిల్లకుండా జారీచేయబడినది. ప్రస్తుతము గౌరవనీయ DRT/RO of DRT/DRAT/Court ముందు పెండింగులో ఉన్న ఉత్తర్వుల హక్కుల ప్రకారం చట్టచర్యలు తీసుకొను హక్కు కూడా కలిగి ఉన్నది. మరియు సదరు కోర్టు వెలువరించు ఉత్తర్వుల అమలు / డిక్రీ పొందిన / డిక్రీ పొందవలసిన ఉత్తర్వుల ప్రకారం అమలు చేయబడును.
స్థిరాస్తి వివరము
సెక్యూరిటీ ఇంటరెస్ట్ క్రింద తనఖా ఉంచబడిన సదరు ఆస్తుల వివరాలు ఈ క్రింద వివరించబడినవి: శ్రీ బూదాటి వెంకటేశ్వరరావు పేరునగల తనఖా ఉంచబడిన ఆస్తి: వ.నెం.1: సర్వే నెం. ఖాతా నెం. ఇంటి నెం. స్థలము నెం.: ఆర్‌యస్ నెం.1052/1, ఉయ్యూరు గ్రామము, కృష్ణా జిల్లా.
స్థలము మరియు భవనము ఏరియా / విస్తీర్ణము: మొత్తం 1389.90 చ॥గ॥ లేదా 1161.95 చ॥మీ॥ విస్తీర్ణముగల రెసిడెన్షియల్ స్థలములో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 20 చ॥గ॥ లేదా 16.72 చ॥మీ॥ విస్తీర్ణముగల స్థలము మరియు 170 చ॥అ॥ కామన్ ఏరియా మరియు 800 చ॥అ॥ ప్లింత్ ఏరియాలో నిర్మించిన ఆర్‌సిసి రూఫ్డ్ సెమీ ఫినిష్డ్ రెసిడెన్షియల్ ఫ్లాట్ మరియు 30 చ॥అ॥ టూవీలర్ పార్కింగ్ ఏరియా మరియు "రత్న రెసిడెన్సీ" కాంప్లెక్స్ నందు అన్ని అనుషంగిక, ఉమ్మడి హక్కులు, సాధారణ హక్కులు, అందలి అన్ని ఎమినిటీస్ హక్కులతో సహా యావత్తు.
లొకేషన్ గ్రామము / మునిసిపాలిటీ సబ్ జిల్లా / జిల్లా: కృష్ణా జిల్లా, ఉయ్యూరు, ఉయ్యూరు నగర పంచాయతీ మరియు ఉయ్యూరు సబ్ రిజిష్ట్రీ న్యాయపరిధి లిమిట్స్‌లో, సమీప డి.నెం.2-433 నందు రత్న రెసిడెన్సీ, నాలుగవ అంతస్తులో ఫ్లాట్ నెం.401. **హద్దులు: ఐటమ్ నెం.1 (విస్తీర్ణం 1389.90 చ॥గ॥): తూర్పు:** పంచాయతీ బజారు; **దక్షిణం:** వల్లభనేని లక్ష్మీ తులశమ్మకు చెందిన ఆస్తి; **పడమర:** స్వంతం సరిహద్దు గోడ; **ఉత్తరం:** నూకల వెంకట శేషగిరిరావుకు చెందిన ఆస్తి. **ఐటమ్ నెం.2 (నాలుగవ అంతస్తులోని ఫ్లాట్ నెం.401): తూర్పు:** శూన్యాకాశము; **దక్షిణం:** శూన్యాకాశము; **పడమర:** లిఫ్ట్ మరియు ఉమ్మడి మార్గము; **ఉత్తరం:** మెట్లు మరియు ఉమ్మడి మార్గము.
తేది : 09-12-2022 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ ఇండియన్ బ్యాంక్

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ आन्ध्रा ఆంధ్రా कार्पोरेशन కార్పొరేషన్
నరసరావుపేట మెయిన్ బ్రాంచి
బ్యాంక్ స్ట్రీట్, అరండల్‌పేట, పల్నాడు జిల్లా -522601. ✆ 08647- 225195, 222047
సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కొరకు 2002 నాటి చట్టం 54 లోని సెక్షన్ 13(2) క్రింద ఇవ్వబడిన నోటీసు - **డిమాండ్ నోటీసు** తేది: 03-01-2023
నుంచి : చట్టం 54 యొక్క 2002 క్రింద **జి.సురేష్, అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నరసరావుపేట బ్రాంచి.**
దిగువ వారికి: ఋణగ్రహీత-1: శ్రీ మల్లంపాటి వెంకన్న, తండ్రి: రామబ్రహ్మం, ఫ్లాట్ నెం.102, వీరవల్లి టవర్స్, రావిపాడు రోడ్డు, నరసరావుపేట, పల్నాడు జిల్లా, ఎ.పి. రాష్ట్రం, పిన్:522601, ఫోన్: 9491813484. **ఋణగ్రహీత-2: శ్రీమతి మల్లంపాటి శ్రీ, భర్త: వెంకన్న,** ఫ్లాట్ నెం.102, వీరవల్లి టవర్స్, రావిపాడు రోడ్డు, నరసరావుపేట, పల్నాడు జిల్లా, ఎ.పి. రాష్ట్రం, పిన్:522601, ఫోన్: 9866274689. **సహపూచీదారు/హామీదారు-1: రావు వెంకట రామారావు, తండ్రి: నారాయణస్వామి,** డి.నెం.1-30-1, హాస్పటల్ దగ్గర, వట్టి గుడిపాడు, ఆగిరిపల్లె, కృష్ణా జిల్లా, ఎ.పి. రాష్ట్రం, పిన్:521211, ఫోన్: 8125269119.
సర్ / మేడమ్, మీరు దిగువ వివరించిన రుణాలను **పూర్వము ఆంధ్రాబ్యాంక్, ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** నుంచి తీసుకున్నారని గమనించగలరు.

క్ర.సం.	సౌకర్యం/ రుణం	పరిమితి రూ.	సంవత్సరం	07-12-2022 తేదీనాటికి బకాయి మొత్తం
1	HLGEN (038130100319312)	5,25,000/-	2018-2019	రూ.5,77,338.56
2	ABPTL (038130100319330)	8,00,000/-	2018-2019	రూ.8,80,252.39

దిగువ వివరించిన ఆస్తుల మార్టిగేజి ద్వారా మరియు స్టాక్-తనఖా మరియు / లేదా హైపోథికేషన్ ద్వారా రుణం మంజూరైనది.

క్ర. సం.	లొకేషన్	సెక్యూరిటీల యొక్క వివరాలు	హద్దులు
1	ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా - 522601, నరసరావుపేట, వీరవల్లి టవర్స్ అపార్ట్‌మెంట్, మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.102	**26-06-2015 తేదీగల దస్తావేజు నెం. 9249/2015 లోని ఆస్తి.** ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా-522601, నరసరావుపేట, నరసరావుపేట రెవెన్యూ ఏరియా, నరసరావుపేట టౌన్, డి.నెం.515/సి నందు య॥ 2.13 సెం॥లలో య॥ 1.24 సెం॥లలో 2314 చ॥గ॥లలో వీరవల్లి టవర్స్, మొదటి అంతస్తులో 1075 చ॥అ॥ విస్తీర్ణములోని అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నెం.102 మరియు మొత్తం స్థలములో అవిభాజ్యపు భాగమైన 30.6 చ॥గ॥ల స్థలముతో సహా యావత్తు.	**అపార్ట్‌మెంట్‌కు హద్దులు: ఉత్తరం:** పల్నాడు రోడ్డు-108; **తూర్పు:** దండా లక్ష్మీనారాయణ యొక్క ఆస్తి; **పడమర:** గోపాల కృష్ణ దాల్ & ఫ్లోర్ మిల్ యొక్క ఆస్తి; **దక్షిణం:** డొంక-106'9". **ఫ్లాట్‌కు హద్దులు: ఉత్తరం:** ఉమ్మడి వరండాను ఆనుకొని శూన్యాకాశము; **తూర్పు:** ఉమ్మడి వరండాను ఆనుకొని శూన్యాకాశము; **పడమర:** శూన్యాకాశము; **దక్షిణం:** శూన్యాకాశము

మీరు అసలు రుణం/సౌకర్యం మరియు/లేక వాయిదాలు/వడ్డీ లేదా రెండింటి చెల్లింపులు చేయుటలో విఫలమైనందువల్ల ఆర్‌బిఐ నిబంధనలకు మించిన కాలపరిమితి వరకు మీ ఖాతా క్రమం తప్పినది, కావున **07.12.2022 తేదీన** NPAగా పరిగణించబడింది మరియు మీరు విడిగా లేదా సమిష్టిగా **07.12.2022 తేదీనాటికి రూ.14,57,590.95/- లను (అక్షరాల పద్నాలుగు లక్షల యాభైఏడు వేల ఐదు వందల తొంభై రూపాయలు మరియు తొంభై ఐదు పైసలు మాత్రమే)** మరియు ఒప్పందం (లు) ప్రకారం తదుపరి వడ్డీతో పాటు మొత్తాన్ని చెల్లించవలెను. మీకు ఇందుమూలంగా తెలియజేయడమేమనగా ఇటీవలి వడ్డీతోసహా గల సదరు బకాయి మొత్తాన్ని ఈ నోటీసు చేరిన తేదీ నుంచి గల 60 రోజులలోగా చెల్లించవల్సినదిగా కోరడమైనది. అటుల మీరు బకాయి మొత్తాన్ని చెల్లించనిచో పైన వివరించిన విధంగా బ్యాంకుకు హైపోథికేట్ చేసిన, మార్టిగేజి చేసిన ఆస్తులపై కోర్టు ప్రమేయం లేకుండా మీ నుంచి బకాయిలను వసూలు చేయు నిమిత్తం సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం (2002 నాటి 54) క్రింద దిగువ వివరించిన ఏ ఒక్క లేదా అధిక చర్యలను మీ పై బ్యాంకు తీసుకోవాల్సియుండును.
చర్యలు అనగా: 1) సెక్యూర్డ్ ఆస్తి/లును లీజు, కేటాయింపు లేదా అమ్మకము రూపంలో బదిలీ చేసే హక్కుతో ఋణగ్రస్తున్ని సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనపరచుకొనుట. **2)** సెక్యూర్డ్ ఆస్తి/లు లీజు, కేటాయింపు లేదా అమ్మకము రూపంలో బదిలీ చేయు హక్కుతో ఋణగ్రస్తుని సెక్యూర్డ్ ఆస్తులు నిర్వహణ బాధ్యత తీసుకోవడం. **3)** ఋణదాతచే స్వాధీనం చేసుకోబడిన సెక్యూర్డ్ ఆస్తి/లు నిర్వహణ కొరకు ఏ వ్యక్తి (ఇక నుంచి మేనేజర్ గా పిలువబడే వారు) నైనా నియమించుటకు. **4)** ఋణగ్రస్తుని నుంచి పొందిన ఏ ఒక్క ఆస్తి పై ఏ వ్యక్తికైనా రాతపూర్వకంగా నోటీసు ఏ సమయంలో అవసరం అయినచో మరియు ఋణగ్రస్తునికి ఎవరైనా ఎలాంటి బకాయిలున్నచో లేదా బకాయి పడనున్న మొత్తాన్ని బ్యాంకుకు చెల్లించుటకు సహకారం అవసరమైనచో ఇవ్వబడును. అయితే సదరు మొత్తం బ్యాంకుకు చెల్లించాల్సిన బకాయి మొత్తంనకు సరిపోవాలి.
ఈ నోటీసు చేరిన తర్వాత బ్యాంకు నుంచి వ్రాతపూర్వకంగా ముందస్తు అనుమతి తీసుకోకుండా, నోటీసులో వివరించిన ఆస్తులలో ఏ ఒక్క దానినైనా అమ్మకం, లీజు లేదా ఇంకే ఇతర రూపంలో మీరు బదిలీ చేయరాదని గమనించగలరు.
పైన వివరించిన చర్యలు తీసుకోవడానికి అయిన ఖర్చులు, వ్యయాలు అమ్మకం ద్వారా వచ్చిన మొత్తం నుంచే భరించబడును మరియు బ్యాంకుకు బకాయి పడిన పూర్తి మొత్తానికి, అమ్మకం ద్వారా వచ్చిన మొత్తం సరిపోనిచో, సరిపోని మిగతా మొత్తానికి 2002 నాటి SARFAESI చట్టం 54 ప్రకారం లేదా ఇంకే ఇతర చట్ట ప్రకారం మీ అందరి పై సమిష్టిగా లేదా విడిగా న్యాయపరమైన చర్యలు తీసుకోబడును. దీనిపై సంభవించే అన్ని ఖర్చులు మరియు పరిణామాలకు మీరందరూ సమిష్టిగా లేక విడిగా బాధ్యులగుదురు. సెక్యూర్డ్ ఆస్తులు లీజు, కేటాయింపు లేదా అమ్మకం రూపంలో బదిలీ చేయుటకు ప్రజల నుంచి లేదా ప్రైవేటు ఒప్పందం ద్వారా కొటేషన్‌లు లేదా టెండర్లు కోరుట లేదా ఆస్తి బహిరంగ వేలం వేయుటకు గల నోటీసు ప్రచురించిన తేదీకి ముందుగా ఏ సమయంలోనైనా, బ్యాంకుకు అయిన అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతో కూడిన బ్యాంకుకు చెల్లించాల్సిన బకాయి మొత్తాన్ని చెల్లించినచో, చట్టంలోని సెక్షన్ 13(8)లో గల అంశాలను క్రింద మీకు ఆస్తి విమోచనం పొందే హక్కు మీకుగలదని తెలుపడమైనది. ఇంకే ఇతర చట్టాలు క్రింద లభించే బ్యాంకు హక్కులపై ఎలాంటి ఈర్ష్యాద్వేషాలకు తావులేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది. ఈ నోటీసు అందనందున ప్రత్యామ్నాయంగా ప్రచురించడమైనది.
సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సంపాదకీయం

ఫాసిస్టు శక్తుల కుట్ర

బ్రెజిల్‌లో బోల్సనారో మద్దతుదారుల వీరంగం ఫాసిస్టు శక్తుల నుంచి ప్రజాస్వామ్యానికి ఎదురవుతున్న ముప్పును తెలియజేస్తోంది. రెండేళ్ల క్రితం అమెరికన్ కాంగ్రెస్‌పై ట్రంప్ అనుయాయులు దాడి చేసినట్టే ఆదివారం నాడు బ్రసీలియాలోని పార్లమెంటు, సుప్రీంకోర్టు, అధ్యక్ష భవనాలపై బోల్సనారో మద్దతుదారులు దాడి చేశారు. మాజీ అధ్యక్షుడు బోల్సనారో గత ఏడాది ఎన్నికల్లో లూలా చేతిలో ఓడిపోయినప్పటి నుంచి బ్రెజిల్ ఎన్నికల వ్యవస్థలో అక్రమాల గురించి పదేపదే ఆరోపణలు చేస్తున్నారు. వీటిలో ఏఒక్క దానికి ఆధారాలు చూపలేకపోయారు. ఆదివారం నాటి దాడిని ఉగ్రవాద చర్యగా బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డసిల్వా, కాంగ్రెస్, సుప్రీంకోర్టు ప్రకటించడం సబబే.

లాటిన్ అమెరికాలో కార్పొరేట్ శక్తుల విచ్చలవిడి దోపిడీని భరించలేక ప్రజాక్షేమమే ధ్యేయంగా పరితపించే వామపక్షవాదులకు ప్రజలు మద్దతు తెలుపుతున్నారు. దీంతో, వారు గెలవకుండా అడ్డుకునేందుకు డబ్బు కుమ్మరించడం, ప్రజల మధ్య మతం, ఇతర పేర్లతో చీలికలు తేవడం, బెదిరింపులకు పాల్పడటం తదితర అక్రమాలన్నీ అమెరికా మద్దతుతో అడ్డగోలుగా సాగించింది. వాటన్నింటినీ అధిగమించి లాటిన్ అమెరికాలో అతిపెద్ద దేశమైన బ్రెజిల్‌లో వర్కర్స్ పార్టీ నాయకుడు, వామపక్ష వాది లూలా డసిల్వా 50.9 శాతం ఓట్లతో అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆరేళ్లపాటు అధికారంలో ఉన్న బోల్సనారో 49.1 శాతం ఓట్లు పొందారు. లూలా వారసురాలు దిల్మా రౌసెఫ్‌ను అభిశంసించి పదవి నుంచి తొలగించిన తరువాత 2018లో బోల్సనారో అధికారంలోకి వచ్చాడు. అప్పటి నుంచి నియంతృత్వ పాలనను ఆ దేశ ప్రజలు అనుభవించారు. లాభాలను కార్పొరేట్లకు, పెద్దలకు కట్టబెట్టాడు. 3 కోట్ల 30 లక్షల మంది తినడానికి సరైన తిండి లేని స్థాయికి దిగజారారు. కరోనా చిన్న ఫ్లూనే అంటూ వ్యాక్సినేషన్ మాస్కులు, భౌతిక దూరం, లాక్‌డౌన్ తదితర పద్ధతులన్నీ తోసిపుచ్చాడు. దీంతో, ఏడు లక్షల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. అమెజాన్ అడవుల్లో వన్య ప్రాణులను నాశనం చేయించి, మూలవాసులను నిర్వాసితులుగా మార్చేశాడు. కార్మిక హక్కులన్నీ అణగదొక్కాడు. కాంగ్రెస్‌ను రద్దు చేయాలని వాదించాడు. రాజ్యాంగ సంస్థలు, సుప్రీంకోర్టుపై, న్యాయమూర్తులపై విషం వెళ్లగక్కేవాడు. మితవాదులను, తన మద్దతుదారులను సైన్యంలోకి, రాజ్యాంగ సంస్థల్లోకి చొప్పించాడు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారినందరినీ దేశద్రోహులుగా ప్రచారం చేశాడు. ఎన్నికల ఫలితాలు వచ్చినప్పటి నుంచి దేశవ్యాప్తంగా తన మద్దతుదారులతో ఆందోళనలు చేయిస్తూ రెచ్చగొట్టే చర్యలకు పాల్పడ్డాడు. ట్రంప్‌లాగే బోల్సనారో కూడా లూలా ప్రమాణ స్వీకారాన్ని బహిష్కరించాడు. లూలా ప్రమాణ స్వీకారం చేయకుండా అడ్డుకునేందుకు అంతర్గత అత్యవసర పరిస్థితి విధించే కుతంత్రం పన్నాడు. అదీ విఫలమవడంతో అమెరికాలోని ఫ్లోరిడా పారిపోయాడు.

బోల్సనారో అనుచరులు వందకుపైగా బస్సుల్లో బ్రసీలియాకు వస్తుంటే వారిని అడ్డుకోవడానికి స్థానిక పోలీసులు ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు చేపట్టకపోవడం స్థానిక పోలీసుల వైఫల్యాన్ని తెలియజేస్తోంది. కుట్రదారులతో అధికారులు కుమ్మక్కయ్యారా? లేక వారి అసమర్థతా? అనేది విచారణలో తేలాలి. లూలా హయాంలో తమ దోపిడీ కొనసాగదని భావించిన పెద్ద భూస్వాములు, బడా వ్యాపారులు బస్సులు, అవసరమైన ఇతర ఏర్పాట్లన్నీ చేసి బోల్సనారో మద్దతుదారుల అల్లర్లకు మద్దతుగా నిలిచారు.

లూలాపై కార్పొరేట్ల, బడా భూస్వాముల అక్కసుకు అనేక కారణాలున్నాయి. గతంలో, తన హయాంలో రెండు కోట్ల మందిని పేదరికం నుంచి, ఆకలి నుంచి బయటపడేసిన బోల్సా ఫేమలియా పథకాన్ని అమలు చేస్తానని లూలా ప్రకటించారు. ఫ్యామిలీ డాక్టర్ పథకాన్ని తిరిగి ప్రవేశపెట్టారు. తాజాగా 16 మంది మంత్రుల్లో 11 మంది మహిళలకు కీలక బాధ్యతలు అప్పగించారు. పేద ప్రజలకు ఆశాజనకంగా ఉన్న లూలా పాలనను ఎలాగైనా అంతమొందించేందుకు బోల్సనారో పన్నిన కుట్రను తాజాగా లూలా ప్రభుత్వం తిప్పికొట్టగలిగింది. సైనిక కుట్ర ద్వారా బొలీవియాలో ఎవొ మోరల్స్‌ను, పార్లమెంటరీ కుట్ర ద్వారా పెరూ అధ్యక్షుడు పెడ్రో కాస్టిలోనూ అధికారం నుంచి దింపివేసేందుకు తెరవెనుక నుంచి అన్నీ తానైన అమెరికా సైతం తాజా దుశ్చర్యను ఖండించాల్సి వచ్చింది. బ్రెజిల్‌లో ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగానే చూడలేము. ప్రపంచవ్యాపితంగా ప్రజాస్వామ్యానికి ఎదురవుతున్న ప్రమాదంగా చూడాలి. ఈ దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలి.

మహనీయుల మాట



నేను స్వేచ్ఛను, స్వేచ్ఛాయుతమైన అభివృద్ధిని కోరుకుంటున్నా. కేవలం నా దేశానికి మాత్రమే కాదు. ప్రపంచంలో వున్న ప్రజలందరి కోసం కోరుకుంటున్నా.

- లాల్ బహదూర్ శాస్త్రి,
భారత పూర్వ ప్రధాని

విశ్లేషణ

కరెంటు కష్టాలు!

బి తులసీదాస్

ప్రతి ఏడాది మాదిరిగానే రాష్ట్రంలోని మూడు డిస్కాములు తమ వార్షిక ఆదాయ అవసర నివేదిక (ఎఆర్‌ఆర్)లు ఎపిఇఆర్‌సి కి సమర్పించాయి. వాటిపై సూచనలు, అభ్యంతరాలు తెలపవచ్చునంటూ ఎపిఇఆర్‌సి నాలుగు దిన పత్రికల్లో ఇచ్చిన వాణిజ్య ప్రకటనకు స్పందనగా 30కి పైగా సంస్థలు, నిపుణులు, వ్యక్తులు, పార్టీల ప్రతినిధులూ అభ్యంతరాలు సమర్పించారు. జనవరి 19 నుండి 21 వరకు ఎపిఇఆర్‌సి ఆన్‌లైన్‌లో పబ్లిక్ హియరింగ్ నిర్వహించనుంది. అన్ని అంశాలనూ పరిశీలించాక వచ్చే ఏడాది చార్జీల నిర్ణయాన్ని ఎపిఇఆర్‌సి మార్చి 31 లోగా టారిఫ్ ఆర్డర్ పేరిట ప్రకటిస్తుంది. ఎఆర్‌ఆర్‌లలోని కొన్ని అంశాలు, వాటి పర్యవసానాలూ చర్చిద్దాం.

భారీ లోటు పూడ్చేదెలా....!

డిస్కాములు మూడూ కలిపి 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.52,590 కోట్లు తమ వార్షిక అవసరమని, చార్జీల పెంపు ద్వారా రూ. 697 కోట్లు సమకూర్చుకోగా 12,792 కోట్ల రూపాయల లోటు ఏర్పడుతుందని పేర్కొన్నారు. అయితే ఫెర్రో ఎల్లాయ్స్ ఇతర విద్యుత్ అధికంగా వాడే పరిశ్రమల చార్జీలను రూ.697 కోట్ల రూపాయలు ఈ ఏడాది పెంచుతామని పేర్కొన్న డిస్కాములు మిగిలిన ఏ రంగం వినియోగదారుల మీదా అదనపు భారాలను ప్రతిపాదించలేదు కాని అంత భారీ లోటును ఏ విధంగా పూడ్చుకుంటాయో స్పష్టతనివ్వలేదు. జీవో 161 సాకుతో అంత భారీలోటు పూడ్చడంపై డిస్కాములు మౌనం వహించడం పారదర్శకతకు తీరని ముప్పు. లోటు ఎలా భర్తీ చేస్తారనే స్పష్టత లేకపోవడం వలన భవిష్యత్తులో భారాలు మోపుతారనే అనుమానం కలుగుతున్నది. అంతేగాక ప్రభుత్వం హడావిడిగా ముందుకు తెస్తున్న స్మార్ట్ మీటర్లవల్ల వేల కోట్ల రూపాయల భారం వినియోగదార్లపై పడుతుంది కనుక టారిఫ్ పెంపుదలను ప్రతిపాదించలేదని కొందరు చెబుతున్న మాట సత్యదూరం కాకపోవచ్చు.

అసంబద్ధ ప్రతిపాదనలు

మూడు డిస్కాముల వార్షిక విద్యుత్ వినియోగం 2022-23లో 72,040 ఎం.యు. యూనిట్లు కాగా అది 2023-24లో 76,774 ఎం.యు. కి పెరుగుతుందని చూపారు. కానీ ఫిక్స్‌డ్ చార్జీల ఖర్చు గతంలో రూ.7,938 కోట్లు ఉండగా వచ్చే ఏడాది రూ.11,218 కోట్లకు పెరుగుతుందని పేర్కొన్నారు. పరిమాణంలో 6.57 శాతం విద్యుత్ పెరుగుదలకు 41.32 శాతం ఫిక్స్‌డ్ చార్జీల పెంపుదలను డిస్కాములు పేర్కొనడం అసంబద్ధం. ఎపిఇఆర్‌సి నిశితంగా పరిశీలించి దానిని తగిన విధంగా పునర్నిర్ణయించడం అవసరం. సౌర, పవన, ఇతర సంప్రదాయేతర ఇంధన వనరుల నుండి విద్యుత్ కొనుగోలు వల్ల తీవ్ర ఇబ్బందులు కొనసాగుతున్నాయి. అలాగే అధిక ధరలకు పవర్ ఎక్స్ఛేంజి నుండి డిస్కాములు విద్యుత్తును కొంటున్నాయి. గతంలో ఎపిఇఆర్‌సి గరిష్ట ధరను నిర్ణయించినా దానిని కూడా అప్పుడప్పుడు డిస్కాములు ఉల్లంఘిస్తున్నాయి. ఇటువంటి ఉల్లంఘనల పట్ల ఇఆర్‌సి కఠినంగా వ్యవహరించాలి. వాటిని కట్టడి చేసేలా నిబంధనలు రూపొందించడం అవసరం.

విద్యుత్ అవసరాలు- మిగులు!

విద్యుత్ అవసరాలను గరిష్టంగా రాష్ట్ర ఎపి జెన్కో నుండి అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ రంగ జనరేటింగ్ స్టేషన్స్ నుండి కొనుగోలు చేయడం విజ్ఞతగా ఉంటుంది. కాని, పిపిఎ ల గడువు ముగిసిన కేంద్ర జనరేటింగ్ స్టేషన్ల నుండి కొనుగోలు ఆపేయాలని గత ఏడాది ఎపిఇఆర్‌సి ఆదేశించింది. సాంకేతికంగా ఇది బాగా అనిపించినా, ప్రైవేటు విద్యుత్‌తో పోల్చితే చౌకగానే లభించే అవకాశముంది. కాబట్టి గతం నుండి మన డిస్కాములు కొనుగోలు చేస్తున్న కుడిగి, వల్లూరు అలాగే నైవేలి లిగ్నైట్ రెండు యూనిట్లు ఈ నాలుగు స్టేషన్ల నుండి విద్యుత్ కొనుగోలుకు అనుమతించడం అవసరం. ఆ దిశగా ఇఆర్‌సి పునరాలోచించాలి.

రానున్న ఏడాది (2023-24) 89,243 మిలియన్ యూనిట్ల విద్యుత్ అందుబాటులో ఉంటుందని 76,774 మిలియన్ యూనిట్లు వినియోగించగా 12,469 మిలియన్ యూనిట్లు మిగులు తేలుతుందని డిస్కాములు పేర్కొన్నాయి. దాదాపు 16 శాతం మిగులు విద్యుత్తు తలకు మించిన భారమే. ఇంత మిగులు ఉండగా పవర్ ఎక్స్ఛేంజిలో అధిక రేటుకు ఎందుకు కొనుగోలు చేస్తున్నారో సర్కారుకే ఎరుక! ఏది ఏమైనా అవాంఛిత కొనుగోళ్లను నియంత్రించడం అవసరం. అలాగే మిగులు విద్యుదుత్పత్తిని ఐదు శాతానికి మించి అనుమతించడం నష్టదాయకం. ఈ నేపథ్యంలోనైనా అదానీ కంపెనీ ఉత్పత్తి చేసే సౌర విద్యుత్తును సెకి ద్వారా కొనుగోలు చేయాలన్న ప్రయత్నం ప్రభుత్వం విరమించుకోవడం మంచిది.

సంవత్సరానికి ఒకసారి ఎపిఇఆర్‌సి దృష్టికి తెచ్చి, బహిరంగ విచారణ అనంతరం ట్రూఅప్ ఛార్జీలను అమలు చేసే విధానం ఉండేది. దాన్ని ఇటీవల మూడు నెలలకు ఒకసారి చొప్పున ఆ ప్రక్రియ జరిపి, నిర్ణయించాలనే విధానం తెచ్చారు. ఆచరణలో అది పూర్తి స్థాయిలో అమలులోకి రావలసివుంది. తాజాగా కేంద్ర ప్రభుత్వం ఇకపై నెలనెలా ట్రూ అప్ చార్జీలను వసూలు చేయాలని ఆదేశించింది. అందుకు పబ్లిక్ హియరింగ్‌తో సంబంధం లేకుండా ఒక ఫార్ములా ప్రాతిపదికగా నిర్ణయించాలంటోంది. వినియోగదార్ల నుండి ఆటోమేటిక్ పాస్ త్రూ పేరిట వసూలు చేయాలని చెప్పింది. విద్యుత్ చట్టం (2003) నిబంధనలకు ఇది విరుద్ధం. అలాగే రెగ్యులేటరీ ప్రొసెస్‌ను కూడా తోసి రాజనడమే!

హిందూజాకు రూ.1200 కోట్లు కట్టబెడతారా!

విశాఖపట్నం జిల్లాలోని 1040 మెగావాట్ల హిందూజా పవర్ ప్లాంట్ నుండి విద్యుత్ కొనుగోలు విషయంలో సుదీర్ఘ కాలంపాటు వివాదం కొనసాగింది. ఎపిఇఆర్‌సి, కేంద్ర అప్పిలేట్ ట్రిబ్యునల్, సుప్రీం కోర్టులో సైతం నడిచింది. చివరికి యూనిట్ విద్యుత్‌కు రూ.3.82 చొప్పున చెల్లించాలని 1.8.2022న ఎపిఇఆర్‌సి తీర్పునిచ్చింది. దానిపైనా హిందూజా అప్పీల్ చేయడంతో ప్రస్తుతం వాయిదాలు నడుస్తున్నాయి. ఎపిఇఆర్‌సి ఉత్తర్వుల ప్రకారమే డిస్కాములు హిందూజాకు రూ.3.82 చొప్పున చెల్లిస్తామని పేర్కొన్నాయి. ఈలోగా రాష్ట్ర ప్రభుత్వం బ్యాలెన్స్ పేమెంట్ పేరిట డిస్కాముల నుండి 1200 కోట్ల రూపాయల లబ్ధి చేకూర్చడానికి యత్నించడం దారుణం. ఈ మేరకు న్యాయ సలహా పేరిట ఎపి పవర్ కో-ఆర్డినేషన్ కంపెనీకి సలహా ఇచ్చినట్లు సమాచారం. ఎపిఇఆర్‌సి గతంలోనే ఈ బ్యాలెన్స్ పేమెంట్ వంటివి కుదరదని చెప్పింది. దానిపై అపీల్ కూడా పెండింగ్ లో ఉండగానే రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకోవడం ఇఆర్‌సి పరిధిలోకి చొరబడడమే అవుతుంది. కనుక వినియోగదారుల ప్రయోజనాలు కాపాడడం, ఎపిఈఆర్‌సి పరిధిని రక్షించుకోవడం కోసం హిందూజాకు బ్యాలెన్స్ పేమెంట్‌ల పేరిట ఒక్క రూపాయి కూడా ఇవ్వడాన్ని అనుమతించరాదు. అలా ఇవ్వడం ప్రజాధనాన్ని ఆ కంపెనీకి కట్టబెట్టడమే అవుతుంది.

స్మార్ట్ మీటర్లతో కొత్త భారం

వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లను ప్రయోగాత్మకంగా శ్రీకాకుళం జిల్లాలో బిగించారు. ఆ అనుభవాన్ని అధ్యయనం చేసేందుకు ప్రయాస్ ఎనర్జీ గ్రూపునకు ప్రభుత్వం బాధ్యత అప్పగించింది. వారు అధ్యయన నివేదికనిచ్చి కొన్ని నెలలు గడచినా ఆ వివరాలను సర్కారు వెల్లడించలేదు. వారి సిఫార్సుల అమలుకు డిస్కాములు ఏమి చేశాయి అన్నది ఇప్పుడైనా తెలియజేయాలి. ప్రభుత్వం అందుకు సిద్ధం కాకపోతే ఇఆర్‌సి ఆదేశించాలి.

శ్రీకాకుళం అనుభవం ఏమిటో నిర్ధారించకుండానే యావత్ రాష్ట్రంలోనూ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు బిగిస్తామని ప్రభుత్వం చెప్పింది. తాజాగా 200 యూనిట్లు పైన వినియోగించే అన్ని కనెక్షన్‌లకు స్మార్ట్ ప్రీపెయిడ్ మీటర్లను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ఇంధన శాఖ కార్యదర్శి మీడియా ద్వారా తెలియజేశారు. అందుకయ్యే ఖర్చు వ్యవసాయం తప్ప మిగతా రంగాల వినియోగదారుల నుండే వసూలు చేస్తామని చెప్పారు. వినియోగదారులపై తీవ్ర ప్రభావం చూపించే ఇటువంటి అంశాలను ఎపిఇఆర్‌సి దృష్టికి తెచ్చి, అందుపై బహిరంగ విచారణ జరిపిన తరువాత అటువంటి ఏర్పాట్లు చేయాలి తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా వెళ్లడం తగదు.

వినియోగదార్లు ఇప్పటికే అధునాతనమైన ఐఆర్‌డిఎ మీటర్లకు డబ్బు చెల్లించి ఏర్పాటు చేసుకున్నారు (డిస్కాముల ద్వారానే). అలాంటిదీ వాటిని తొలగించి, స్మార్ట్ ప్రి పెయిడ్ మీటర్లు వేల రూపాయలు పోసి కొనుక్కోవలసిన అవసరం సాధారణ గృహ వినియోగదారులకేముంది? సమాధానం చెప్పాల్సింది రాష్ట్ర ప్రభుత్వమే కదా! కేవలం స్మార్ట్ మీటర్ల తయారీ పరిశ్రమలకు, సాఫ్ట్‌వేర్ కంపెనీలకు లబ్ధి చేకూర్చేందుకు ఇటు వినియోగదారుల సొమ్ము కానీ అటు సర్కారు ఖజానా నుండి కానీ ఎందుకు చెల్లించాలి?

ఇకపై నెల నెలా ట్రూ అప్..!

సంవత్సరానికి ఒకసారి ఎపిఇఆర్‌సి దృష్టికి తెచ్చి, బహిరంగ విచారణ అనంతరం ట్రూఅప్ ఛార్జీలను అమలు చేసే విధానం ఉండేది. దాన్ని ఇటీవల మూడు నెలలకు ఒకసారి చొప్పున ఆ ప్రక్రియ జరిపి, నిర్ణయించాలనే విధానం తెచ్చారు. ఆచరణలో అది పూర్తి స్థాయిలో అమలులోకి రావలసివుంది. తాజాగా కేంద్ర ప్రభుత్వం ఇకపై నెలనెలా ట్రూ అప్ చార్జీలను వసూలు చేయాలని ఆదేశించింది. అందుకు పబ్లిక్ హియరింగ్‌తో సంబంధం లేకుండా ఒక ఫార్ములా ప్రాతిపదికగా నిర్ణయించాలంటోంది. వినియోగదార్ల నుండి ఆటోమేటిక్ పాస్ త్రూ పేరిట వసూలు చేయాలని చెప్పింది. విద్యుత్ చట్టం (2003) నిబంధనలకు ఇది విరుద్ధం. అలాగే రెగ్యులేటరీ ప్రొసెస్‌ను కూడా తోసి రాజనడమే! మొత్తంగా ట్రూఅప్ విధానాన్నే రద్దు చేయాలి.

భారాల పరంపర!

గత కొద్ది సంవత్సరాలుగా టారిఫ్ పెంపు, శ్లాబుల మార్పిడి, ఫిక్స్‌డ్ చార్జీలు, అదనపు డిపాజిట్లు తదితర రూపాలలో వినియోగదారులపై భారాలు మోపారు. గృహ వినియోగదార్లకు 50 యూనిట్ల వరకు కనీస శ్లాబును పునరుద్ధరించడం అవసరం. నివాసాలకు ఫిక్స్‌డ్ చార్జీలు రద్దు చేయాలి. ఎస్సీ, ఎస్టీ తరగతులకు 200 యూనిట్లు వరకు ఇస్తున్న ఉచిత విద్యుత్తుకు రకరకాల పేర్లతో కోతలు పెట్టారు. నివాస ప్రాంతంతో నిమిత్తం లేకుండా అర్హత ఉన్న వారందరికీ ఉచిత విద్యుత్ కొనసాగించే చర్యలు చేపట్టాలి. చేనేత, క్షౌర వంటి వృత్తిదార్ల కుటుంబాలకూ రాయితీ సమస్యగా మారుతోంది. మరోవైపు కృష్ణపట్నం జెన్‌కో ప్లాంటు ప్రైవేటీకరణకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. మీటర్ రీడర్ల పొట్టకొట్టాలని చూస్తోంది. ఇటువంటి ఎన్నో భారాలు, వివిధ తరగతులకు ఇబ్బందులూ పెరుగుతున్నాయి. పబ్లిక్ హియరింగ్, ఆ తరువాత వచ్చే టారిఫ్ ఆర్డర్ ఏం చెబుతుందో!

★

సందర్భం

ఆర్టీసీని కాపాడుకుందాం...

రాష్ట్ర ప్రజలు ఆర్టీసీ బస్సు ప్రయాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. ఆర్టీసీ బస్సును కదిలే దేవాలయంలా భావిస్తారు ప్రయాణికులు. ఆర్టీసీల అభివృద్ధికి ప్రజలు ఇచ్చిన సహకారం ఎంతో ఉంది.

ప్రజాభిమానాన్ని ఇంతగా చూరగొన్న ఎపిఎస్‌ఆర్టీసీ 69 బస్సులు, 16 డిపోలు, 561 మంది సిబ్బందితో 1958 జనవరి 11వ తేదీన ప్రారంభమైంది. నేడు 12 వేల బస్సులు, 129 డిపోలు, 49 వేల మంది సిబ్బంది, మరో 14 వేల మంది ఔట్ సోర్సింగ్ సిబ్బంది, హైర్ బస్ డ్రైవర్లతో నడుస్తున్నది.

షేక్ సాబ్జీ

1979లో విశాఖ నగరంలో ప్రైవేటు సిటీ బస్సులు వద్దని వాటిని జాతీయం చేయాలని విద్యార్థి, యువజన సంఘాలతో పాటు ప్రజలు పాల్గొన్నారు. ఎస్‌ఎఫ్ఐ, సిఐటియు నాయకులు ఆ పోరాటంలో ముందు నిలిచారు. పోరాట ఫలితంగా ప్రైవేటు సిటీ బస్సులను ప్రభుత్వం జాతీయం చేసింది. ప్రజలు ఆర్టీసీ బస్సులను ఆదరిస్తున్న ఫలితంగానే సంస్థకు ఆక్యుపెన్సీ పెరుగుతున్నది. ఆర్టీసీ సంస్థ, సిబ్బంది ప్రయాణికులకు సేవలందించి వారి మన్ననలు పొందుతున్నారు.

అయితే...కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు ఆర్టీసీల విస్తరణకు అవరోధంగా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంకుతో ఒప్పందం చేసుకున్న ఫలితంగా రాష్ట్రాలలో కార్పొరేట్లకు అనుకూలంగా ప్రైవేటీకరణ సంస్కరణలను చేయాలని ఒత్తిడి చేస్తున్నది. ఈ సంస్కరణల అమలులో మన రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ముందుంది. దీనికి ప్రపంచ బ్యాంకు నుండి రుణాల సమీకరణ కూడా ఒక కారణం.

ఇలా వుండగా...విలీనంతో ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు ఎన్నో హక్కులను కోల్పోయారు. చివరకు ఒక వేతన ఒప్పందాన్ని సైతం నష్టపోయారు. రివర్స్ పిఆర్సీ కారణంగా ప్రతి ఒక్కరు 20 శాతానికి పైగా వేతనాలను కోల్పోయారు. అనేక పారామీటర్లలో ఎంతో ముందడుగులో ఉంటూ, ఆర్టీసీ ఉద్యోగులు శ్రమిస్తున్నా బోనస్‌ల ఊసే లేదు. రిటైర్డ్ ఉద్యోగుల బాధలు వర్ణనాతీతం. విలీనం పేరుతో ఆశ కల్పించి పెన్షన్‌కు ప్రభుత్వం ఎగనామం పెట్టింది.

ఉద్యోగుల సమస్యలపై సంఘాలతో చర్చిస్తామని శాసనమండలిలో చెప్పి...తూతూ మంత్రంగా చర్చలు జరిపి మమ అనిపించారు. సమస్యలు గుట్టలుగా పేరుకుపోయి ఉన్నాయి. కార్మిక సంఘాల ఉనికినే సహించలేమన్నట్టు ప్రభుత్వ వ్యవహారం ఉంది. చివరకు ప్రభుత్వం చేసిన 2019 ఆర్టీసీ చట్టాన్ని ధిక్కరిస్తూ ఆర్టీసీ ఉద్యోగులకు ఇవ్వవలసిన లక్షలాది రూపాయల బకాయిలను పెండింగ్‌లో పెట్టింది. హామీలను విస్మరించి సంస్థను ప్రైవేటీకరణ వధ్యశిలపైకి నెట్టింది.

నేడు రవాణా రంగంలో ఏటా 16 శాతం కొత్త బస్సుల డిమాండ్ పెరుగుతున్నది. కేంద్ర ప్రభుత్వ రవాణ మంత్రిత్వ శాఖ ఈ అంచనా వేసింది. మన రాష్ట్ర ప్రజలకు ఇప్పుడున్న బస్సులు ఏమాత్రం సరిపోవు. కనీసం 30 వేల బస్సులు అవసరం. దీనితో వేలాది మందికి ఉపాధి దొరుకుతుంది. ఇందుకు అద్దె బస్సులు ఏమాత్రం పరిష్కారం కాదు. ప్రభుత్వమే నిధులు ఇచ్చి ఆర్టీసీకి బస్సులను కొనుగోలు చేయాలి. ఆర్టీసీ ఆదాయంలో ప్రతి నెలా 25 శాతం సొమ్ము ప్రభుత్వ ఖజానాకు చేరుతోంది. దీనిని ఉద్యోగుల బకాయిల చెల్లింపుకు, కొత్త బస్సుల కొనుగోలుకు వినియోగించాలి. ఆర్టీసీ విస్తరణ జరగాలి. ప్రజలకు ఎప్పటిలా సేవలందించాలి.

ఆర్టీసీ సంస్థ ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూనే ప్రజలకు, ప్రయాణికులకు, వివిధ తరగతులకు, సామాజిక తరగతులకు, సీనియర్ సిటిజన్లకు, విద్యార్థులకు జర్నలిస్టులకు సాలీనా రూ. 1500 కోట్ల విలువైన టికెట్ల రాయితీలు ఇస్తున్నది. ప్రభుత్వం ఈ రాయితీల సొమ్మును ఆర్టీసీలకు తిరిగి చెల్లించడం లేదు. ఆర్టీసీ విస్తరణ ఆగిపోతే ఈ రాయితీలు లభ్యం కావు. రూ. 50 వేల కోట్ల విలువచేసే ఆస్తులు కలిగిన, అత్యంత ప్రజాదరణ కలిగిన ప్రజా రవాణా సంస్థ ప్రజల సామాజిక ఆస్తి. దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత పౌర సమాజానిదే. ప్రజా రవాణా వ్యవస్థ కనుమరుగైతే ప్రైవేటు సంస్థల దోపిడీకి పట్టపగ్గాలుండవు. పండుగల రోజుల్లో ప్రైవేటు బస్సుల రేట్లు రెండు మూడు రెట్లు అమాంతం పెంచుతుండటం చూస్తూనే ఉన్నాం. ఆర్టీసీని కాపాడుకునేందుకు ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు...ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల సహకారంతో విశాల ప్రజా ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉన్నది.

(వ్యాసకర్త శాసనమండలి సభ్యులు)

సందర్భం

సమైక్య పోరాటంతోనే సమస్యల పరిష్కారం

అల్లూరి సీతారామరాజు పుట్టిన గడ్డ, రైస్ మిల్ కార్మికుల ఉద్యమాలకు కేంద్రమైన భీమవరంలో జనవరి 2 నుంచి 4 వరకు సిఐటియు రాష్ట్ర 16వ మహాసభ దిగ్విజయంగా జరిగింది. రాష్ట్రం నలుమూలల నుంచి కాకలు తీరిన కార్మిక యోధులు కార్మిక సమస్యలపై, భవిష్యత్ ఉద్యమాలపై సుదీర్ఘంగా చర్చించారు. రాశి లోనూ వాసిలోనూ సిఐటియు ఈ కాలంలో పెరిగింది. కోవిడ్ తరువాత జరిగిన మహాసభ ఇది. స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల చరిత్రలో కోవిడ్‌ను అడ్డం పెట్టుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై తీవ్రమైన దాడిని కొనసాగిస్తున్నాయి. కార్మిక చట్టాలను మార్చి లేబర్ కోడ్స్ తెచ్చాయి. ఈ సవాల్‌ను సిఐటియు నాయకత్వం తిప్పికొట్టింది. గత మూడేళ్ళల్లో 3 జాతీయ సమ్మెలు జరిగాయి. దేశంలో విద్యుత్ ప్రైవేటీకరణకు కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనాయి. దేశంలో మోడీ నియోజకవర్గం వారణాసితో సహా జమ్ము, కాశ్మీర్, పంజాబ్, చండీగఢ్, పాండిచ్చేరి, మహారాష్ట్రలలో విద్యుత్‌ను ప్రైవేట్‌కు అప్పగించాలనే ప్రతి చోట కార్మికులు, ఇంజనీర్లు, కాంట్రాక్టు కార్మికులు కలిసి సమ్మెలు చేసి ప్రైవేటీకరణను అడ్డుకున్నారు. కోల్ ఇండియా లిమిటెడ్‌లో 5 సంవత్సరాల వేతన ఒప్పందం ఇటీవలే కుదిరింది.



సిహెచ్. నరసింగరావు

కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చెయ్యడానికి యాజమాన్యం అంగీకరించింది. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో సుమారు 2 సంవత్సరాల పోరాటాల ద్వారా ఒక్క శాతం వాటా కూడా ప్రైవేట్ పరం కాకుండా విశాఖ స్టీల్‌ను కాపాడుకుంటున్నారు. పోరాటాల వల్లనే ఇది సాధ్యమయ్యింది. జనవరి 2 సాయంత్రం జరిగిన భారీ ప్రదర్శన, బహిరంగ సభ కార్మిక వర్గాన్ని ఉత్తేజపరిచాయి.

ప్రారంభ సభలో కా॥ తపన్‌సేన్ జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులను వివరించారు. రెండవ తేదీన ప్రతినిధుల సభ జరిగింది. రాష్ట్రంలోని 26 జిల్లాలతో పాటు రంపచోడవరం ప్రత్యేక జిల్లాతో సహా 27 జిల్లాలు, రంగాల ప్రతినిధులు స్పష్టంగా, సూటిగా మాట్లాడారు. రాష్ట్రంలో నలుమూలల నుంచి పాల్గొన్న ప్రతినిధులు తమ ప్రాంతాలు, రంగాల్లో నిరంతర సమరశీల పోరాటాలు సాగాయని చర్చల్లో స్పష్టం చేశారు. కార్మిక వర్గ పోరాటాల ఫలితంగానే కోవిడ్ వ్యాక్సిన్‌ను ప్రజలకు ఉచితంగా ఇవ్వడానికి కేంద్రం అంగీకరించింది. ఢిల్లీ చుట్టూ రైతుల పోరాటానికి సిఐటియు సంఘీభావం ప్రకటించింది. కోవిడ్‌ను అడ్డుపెట్టుకొని 58 కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను కార్మిక వర్గం తమ పోరాటాలతో తిప్పికొట్టింది.

కేంద్ర ప్రభుత్వ, కార్మిక వ్యతిరేక మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా 2023 ఏప్రిల్ 5వ తేదీన ఢిల్లీలో జరగబోయే కార్మిక, కర్షక మహా ప్రదర్శనను జయప్రదం చెయ్యాలన్న తీర్మానాన్ని మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. 2023 మార్చిలో రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై సమరభేరి మోగించాలని మహాసభ పిలుపునిచ్చింది. షెడ్యూల్డ్ పరిశ్రమల్లో కనీస వేతనాల సవరణ, అంగన్‌వాడీ, ఆశా తదితర స్కీం వర్కర్ల వేతనాల పెంపు, రిటైర్మెంట్ బెనిఫిట్లు, సంక్షేమ పథకాల అమలు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం, పెన్షన్, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను పునరుద్ధరించడం, బిల్డింగ్, ట్రాన్స్‌పోర్టు రంగాల సమస్యలను తక్షణం పరిష్కరించడం, అసంఘటిత రంగానికి సమగ్ర చట్టం లాంటి డిమాండ్లు ప్రధానంగా ఉన్నాయి. నివాస ప్రాంతాల్లో పని ద్వారానే పరిశ్రమల్లోని కార్మికులను సంఘటితం చెయ్యడం సాధ్యమవుతుంది. పారిశ్రామిక ప్రాంతాల్లో విస్తరించడం అత్యంత కీలక కర్తవ్యం. నివాస ప్రాంతాల పని ద్వారానే ఆర్.ఎస్.ఎస్ ను ఎదుర్కోవడం సాధ్యమని మహాసభ వక్కాణించింది. రాష్ట్రంలోని 679 మండలాల్లోనూ కార్యక్రమాలు జరుగుతున్నాయి. కానీ 476 మండల కేంద్రాల్లోనే కమిటీలు ఏర్పాటు చెయ్యగలిగాం. వచ్చే మహాసభ నాటికి అన్ని కమిటీలు ఏర్పాటు చెయ్యాలని మహాసభ నిర్దేశించింది. రాష్ట్రంలో వివిధ పరిశ్రమల్లో మహిళలపై లైంగిక వేధింపులు పెరిగాయి. రాష్ట్రంలో మున్సిపల్ కార్మిక మహిళలను లైంగిక వేధింపులకు గురిచేసిన అధికారులపై గుంటూరు, సాలూరులో ఫిర్యాదు చేసి సిఐటియు నాయకత్వం సస్పెండ్ చేయించింది. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రమాదాలు తీవ్రంగా పెరిగాయి. ప్రతి సందర్భంలోనూ సిఐటియు నాయకత్వం జోక్యం చేసుకొని ఎక్కువ నష్టపరిహారం ఇప్పించగలిగింది. విశాఖ ఎల్.జి పాలిమర్స్‌లో జరిగిన ప్రమాదంలో 15 మంది మృతి చెందారు. సిఐటియు పోరాట ఫలితంగా...బహుళజాతి సంస్థ ఎల్.జి డైరెక్టర్లు నెల రోజులకు పైగా విశాఖ సెంట్రల్ జైల్‌లో వున్నారు.

పారిశ్రామిక ప్రాంతాల్లో అనూహ్యమైన మార్పులు వచ్చాయి. వీటికనుగుణంగా మన పని విధానంలో నూతన ఒరవడి ఉండాలని తపన్‌సేన్ కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను ఎదుర్కోవడం మన ఒక్కరి ద్వారానే సాధ్యం కాదు. ఇతర సంఘాలను కలుపుకునేందుకు ఐక్య కార్యాచరణకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. నివాస ప్రాంతాల్లో పని, పారిశ్రామిక ప్రాంతాల్లో విస్తరణతో పాటు...విశాల ఐక్య పోరాటాలు సాగించాలన్న బృహత్ కర్తవ్యంతో ప్రతినిధులు పయనమయ్యారు.

(వ్యాసకర్త సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి)

మిగిలిన వారి సంగతేంటి..?

- తెలంగాణ సర్వీసులోని ఎపి క్యాడర్ ఎఐఎస్ అధికారుల్లో ఆందోళన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ సిఎస్ సోమేశ్ కుమార్ క్యాడర్ వివాదంలో..ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లాల్సిందేనని హైకోర్టు స్పష్టమైన ఆదేశాలిచ్చిన నేపథ్యంలో..ఆయన కోవలోనే తెలంగాణ సర్వీసులో ఉన్న అఖిల భారత సర్వీసు (ఎఐఎస్) అధికారుల్లో ఆందోళన నెలకొంది. తాము కూడా తెలంగాణ నుంచి సర్దుకోవాల్సిందేనా అని చెవులు కొరక్కొంటున్నారు. హైకోర్టు తీర్పు తర్వాత జరిగిన పరిణామాలు వారిని తీవ్రంగా కలవర పెడుతున్నాయి. హైకోర్టు తీర్పు కాపీ వచ్చిన నిమిషాల వ్యవధిలోనే సోమేశ్ కుమార్‌కు డిఒపిటి జారీచేసిన ఆదేశాలు..కేంద్ర వైఖరికి అద్దంపడుతున్నాయి. తెలంగాణలో పనిచేస్తున్న ఎపి క్యాడర్ ఐఎఎస్‌లు రొనాల్డ్ రాస్ (2006 బ్యాచ్), ఏ.వాణీ ప్రసాద్ (1995), వాకాటి కరుణ (2004) ప్రస్తుతం కీలక పోస్టుల్లో కొనసాగుతున్నారు. గత ఎనిమిదేళ్లుగా తెలంగాణ ప్రభుత్వంలో పనిచేసి ఇప్పుడు ఎపికి వెళితే పరిస్థితి ఏంటని వారు మదన పడుతున్నారు. డిజిపి అంజనీ కుమార్ ((1990 బ్యాచ్)తో పాటు ఐపిఎస్‌లు అభిలాష్ బిస్త్ (1994), సంతోష్ మెహ్రా (1987)లను ఎపికి కేటాయించినా..వారు ప్రస్తుతం తెలంగాణలో కొనసాగుతున్నారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో వీరి భవితవ్యం కూడా ప్రశ్నార్థకంగా మారింది. ఎపి క్యాడర్‌కు చెందిన అధికారులు ఇక్కడ ప్రాధాన్యం కలిగిన పోస్టుల్లో ఉన్నారని వారిని వెనక్కి పంపాలని గత కొంతకాలంగా కాంగ్రెస్ డిమాండ్ చేస్తున్నది. సోమేశ్ కుమార్ తీర్పు నేపథ్యంలో వీరిపై కూడా హైకోర్టును ఆశ్రయిస్తే అదే తీర్పు వస్తుందనే చర్చ జరుగుతోంది.

1861 పోలీస్‌యాక్ట్‌కు లోబడే జిఒ 1

- అడిషనల్ డిజిపి రవిశంకర్ అయ్యన్నార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఇటీవల జరిగిన సంఘటనలను దృష్టిలో వుంచుకొని ప్రజల రక్షణ, అత్యవసర సేవలకు, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వుండేందుకు రాష్ట్రప్రభుత్వం 1861 పోలీస్‌యాక్ట్‌కు లోబడే జిఒ నెంబర్ 1ను తీసుకొచ్చిందని రాష్ట్ర అడిషనల్ డిజిపి రవిశంకర్ అయ్యన్నార్ తెలిపారు. మంగళవారం మంగళగిరిలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఆయన జీఓనెంబర్ 1పై వివరణ ఇచ్చారు. షరతులకు లోబడి సభలు, సమావేశాలకు అనుమతి ఇస్తామన్నారు. పోలీసులు వేదిక స్థలాన్ని పరిశీలించి అనుమతులు ఇస్తారని తెలిపారు.

25 ఏళ్లకు గుర్తొచ్చిందా?

- భోపాల్ కేసులో కేంద్రం తలంటిన సుప్రీంకోర్టు
- అదనపు పరిహారం కోరడంపై ఆగ్రహం

న్యూఢిల్లీ : భోపాల్ గ్యాస్ లీక్ ఘటనలో బాధితులకు అదనపు పరిహారం కోరుతూ కేంద్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు మంగళవారం నాడు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ తీరుపై ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పరిహారం చెల్లింపు విషయంలో పునరాలోచన చేయడానికి ఇంతటి సుదీర్ఘకాలం పట్టిందా అంటూ తీవ్రంగా ఆక్షేపించింది. 'పరిహారంలో తప్పు జరిగిందని గుర్తించడానికి మీకు 25 ఏళ్లు కావాల్సివచ్చిందా? ఇది సరిపోతుందా? లేదా ఇంకా 26-27 ఏళ్లు కావాలా? పరిహారం పెంపుపై నిర్ణయం తీసుకోవడానికి 26 ఏళ్లు సరిపోతాయని మీరు చెప్పగలరా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించింది. వందలాది మంది ప్రాణాలను బలిగొన్న ఈ కాలకూట విష దుర్ఘటనకు సంబంధించి బాధితులకు పరిహారం చెల్లింపుపై 1989లో యూనియన్ కార్బైడ్ కార్పొరేషన్ (యుసిసి), కేంద్ర ప్రభుత్వానికి మధ్య ఒప్పందం జరిగింది. 470 మిలియన్ డాలర్లు పరిహారంగా చెల్లించేందుకు అప్పట్లో అంగీకారం కుదిరింది. అయితే అది ఏమాత్రం సరిపోదని సర్వత్రా విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో యుసిసి నుంచి అదనపు పరిహారం కోరుతూ కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో సుప్రీం ధర్మాసనం పై వ్యాఖ్యలు చేసింది. భోపాల్‌లోని యుసిసి కర్మాగారం నుంచి విష వాయువు లీక్ కావడంతో దాని ప్రభావం ఇప్పటికీ అక్కడి ప్రజానీకంపై పడుతోందని అనేక అధ్యయనాలు వెల్లడించాయి.

నిర్లక్ష్యపు 'ముద్ర'

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

పేద చేనేత కార్మికులను ఆదుకునేందుకు కేంద్రం అమలు చేస్తున్న రుణ పథకానికి నిబంధనల పేరుతో అడ్డంకులు నెలకొంటున్నాయి. అటు అధికారులు, ఇటు బ్యాంకర్లు కూడా పథకం అమలులో అనుసరిస్తున్న నిర్లక్ష్య విధానానికి నేతన్నలు ఇబ్బందులు పడుతున్నారు. గ్యారంటీలు, మార్జిన్ మనీ అంటూ పెరుగుతున్న వేధింపులతో రుణాలు కూడా పొందలేకపోతున్నారు. దీనిపై పలు దఫాలు బ్యాంకర్లతో, అధికారుతో భేటీలు పెడుతున్నప్పటికీ ఫలితం కనిపించడం లేదన్న విమర్శలు వస్తున్నాయి.నేత కార్మికులకు రుణాలు ఇవ్వడం, కొన్ని రుణాలను మాఫీ చేయడంకోసం ముద్ర పథకాన్ని అమలు చేస్తున్నారు. దేశ వ్యాప్తంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నప్పటికీ నిబంధనల పేరిట ఇబ్బందులను తొలగించడం లేదు. రుణాలు ఇచ్చేందుకు లబ్ధిదారుల నుంచి గ్యారంటీ కోరుతున్నారు. చేనేత కార్మికుల సొసైటీ నుంచి కూడా రుణాలకు గ్యారంటీపై వత్తిడి చేస్తున్నారు. అలా గ్యారంటీలు ఇస్తేనే రుణాలిస్తామని బ్యాంకర్లు తేల్చిచెబుతున్నారు. ఇదే సమయంలో తీసుకునే రుణాలకు 20 శాతం వరకు మార్జిన్ మనీ లబ్ధిదారులు చెల్లించాలన్నది మరో నిబంధనగా అమలు చేస్తుండడంతో నేతన్నలపై వత్తిడి మరింత పెరుగుతోంది.ఇదే సమయంలో రుణాలకు నిర్దిష్ట పరిమితి లేకపోయినప్పటికీ... 50వేల కన్నా ఎక్కువ రుణం తీసుకునేందుకు సాంకేతిక సమస్యలు నెలకొంటున్నట్లు తెలుస్తోంది. జన సమర్థ్ పోర్టల్ దీనికి స్పందించడం లేదని, అందుకే 50 వేల లోపే రుణాలు దక్కుతున్నాయని లబ్ధిదారులు వాపోతున్నారు. ఇదే అంశంపై రాష్ట్ర చేనేత శాఖ అధికారులు కూడా బ్యాంకర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. రుణాలు ఇవ్వడంలో సమస్యలను త్వరగా పరిష్కరించాలని వారు బ్యాంకర్లను కోరుతున్నారు.

రూ.249.26 కోట్లతో ఆలయాల అభివృద్ధి

- దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

దేవాదాయ, ధర్మాదాయశాఖ పరిధిలోని పలు దేవాలయాలను కామన్‌గుడ్ ఫండ్ (సిజిఎఫ్) నిధులతో అభివృద్ధి చేసేందుకు రూ.249.26 కోట్లతో కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. సచివాలయం రెండో బ్లాక్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇందులో రూ.70 కోట్ల విలువైన పనులు ఇప్పటికే పూర్తయ్యాయని, మిగిలిన రూ.180 కోట్లకు సంబంధించిన పనులు టెండర్ల దశలో ఉన్నాయని తెలిపారు. అన్ని నియోజకవర్గాల్లోని ఆలయాలను అభివృద్ధి పరిచేందుకు ఈ నిధులను వెచ్చిస్తున్నామని, మ్యాచింగ్ కంట్రిబ్యూషన్‌గా ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలకు 20శాతంగానూ, మిగిలిన జిల్లాలకు 33శాతంగానూ నిర్ణయించామని తెలిపారు. అభివృద్ధి పనులన్నింటినీ నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలనే లక్ష్యంతో ఇంజనీరింగ్ అధికారులకు లక్ష్యాలను నిర్దేశించి ప్రతి 15 రోజులకొకసారి పనుల ప్రగతిని సమీక్షిస్తామని చెప్పారు. హిందూమత ధర్మ ప్రచారానికి త్వరలో పీఠాధిపతులు, మఠాధిపతులతో విశిష్ట సదస్సును దేవాదాయ, ధర్మాదాయశాఖ ఆధ్వర్యాన నిర్వహిస్తామని, తేదీలను త్వరలో ప్రకటిస్తామని పేర్కొన్నారు.

అర్చక, ఉద్యోగుల సంక్షేమ ట్రస్టు బోర్డు నియామకం

- జిఒఆర్‌టి నెంబర్ 43 విడుదల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

దేవాదాయ, ధర్మాదాయశాఖలో అర్చక, ఉద్యోగుల సంక్షేమ ట్రస్టుబోర్డును ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు మంగళవారం జిఒఆర్‌టి నెంబరు 43ని విడుదల చేసింది. ట్రస్టు బోర్డు ఛైర్మన్‌గా సాధారణ పరిపాలనాశాఖ, ప్రిన్సిపల్ సెక్రటరీ వ్యవహరిస్తారు. సెక్రటరీ / కోశాధికారిగా దేవాదాయశాఖ కమిషనర్ వ్యవహరించనున్నారు. మెంబర్లుగా రెవెన్యూ (ఎండోమెంట్స్) ప్రిన్సిపల్ సెక్రటరీ, ఆర్థికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, టిటిడి ఫైనాన్సియల్ అడ్వైజరు, చీఫ్ అకౌంట్స్ ఆఫీసరు, ఎపి అర్చక సమాఖ్య ప్రతినిధులు ఎ.ఆత్రేయబాబు (కలిదిండి, కృష్ణ జిల్లా) పి.శ్రీనివాసులు (కోటపాడు, కర్నూలు జిల్లా) ఎపి హిందూ దేవాదాయ, ధర్మాదాయసంస్థ సిబ్బంది సంఘం ప్రతినిధి వి.శ్రీనివాస్‌ను నియమించారు. సభ్యుల్లో నాన్ అఫీషియల్ మెంబర్లు పదవీకాలం బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి మూడేళ్లపాటు ఈ పదవిలో కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

13మంది సభ్యులతో ఆగమం అడ్వైజరీ బోర్డు నియామకం

ఆగమం అడ్వైజరీ బోర్డును ప్రభుత్వం మంగళవారం నియమించింది. డాక్టర్ వేదాంతం సత్య శ్రీనివాస అయ్యంగార్‌ను ఛైర్మన్‌గా నియమించారు. సభ్యులుగా. ఆచార్య దోర్బల ప్రభాకర్ శర్మ, పి.కృష్ణమాచార్యులు, నందుల మఠం శశి భూషణ సిద్ధాంతి, బొద్దుపల్లి కత్తేత్రేయశాస్త్రి, మృత్యుంజయశర్మ, ఖండవల్లి సూర్యనారాయణాచార్యులు అలియస్ రమణబాబు, కళ్లేపల్లి సుబ్రహ్మణ్యం, బుట్టే వీరభద్ర సిద్ధాంతి, అక్కి రాఘవేంద్రాచార్య, ఆర్‌వివి గోపాలాచార్యులు, జెకె సుబ్బారావు, వారణాసి నాగభూషణంలను ప్రభుత్వం నియమించింది.

జిఒ 1పై టిడిపిది తప్పుడు ప్రచారం

- వైసిపి లీగల్‌సెల్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాజకీయ పార్టీలు నిర్వహించే సభలతో ప్రజలకు అసౌకర్యం కలగకూడదని రోడ్లపై కాకుండా మైదానాల్లో సభలు పెట్టుకోవాలని జీఓ నెంబర్ 1ని తెలుగుదేశంపార్టీ చీకటి జీఓ అని దుష్ప్రచారానికి పాల్పడుతోందని వైసిపి లీగల్‌సెల్ అధ్యక్షులు ఎం మనోహర్‌రెడ్డి అన్నారు. మంగళవారం తాడేపల్లిలోని వైసిపి కేంద్రకార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

థాయ్‌లాండ్‌లో మళ్లీ టూరిస్టుల సందడి

బ్యాంకాక్ : థాయ్‌లాండ్‌లో టూరిస్టుల సందడి మొదలైంది. పర్యాటకానికి నెలవైన థాయ్‌లాండ్ కరోనా ప్రభావంతో గడచిన మూడేళ్లుగా టూరిస్టుల్లేక వెలవెలబోయింది. తాజాగా థాయ్‌లాండ్‌కి టూరిస్టులు క్యూ కడుతున్నారు. చైనాలోని జియోమెన్ నగరానికి చెందిన 269 మంది పర్యాటకులు సోమవారం థాయ్‌లాండ్‌లోని సువర్ణభూమి విమాశ్రయానికి చేరుకున్నారు. వారికి ఆ దేశ ఉప ప్రధానమంత్రి అనుతిన్ చార్న్ విరాకుల్.. పుష్పగుచ్ఛాలు, బహుమతులు ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా టూరిజంపై అనుతిన్ మాట్లాడుతూ.. 'చైనాతో పాటు ఇతర దేశాల నుంచి ఈ ఏడాది థాయ్‌లాండ్‌కి టూరిస్టులు రానున్నారు. దీంతో గత కొన్నేళ్లుగా దెబ్బతిన్న పర్యాటక రంగం.. ఈ ఏడాది పుంజుకోనుంది. దేశ ఆర్థిక పునరుద్ధరణకు, ఉద్యోగాల కల్పనకు పర్యాటక రంగం దోహదపడుతుంది.' అని అన్నారు. కాగా, చైనా నుంచి థాయ్‌లాండ్‌కు ఈ ఏడాదిలో దాదాపు మూడు లక్షల మంది టూరిస్టులు రానున్నారని ప్రభుత్వం అంచనా వేసింది. అయితే పర్యాటకులు వ్యాక్సినేషన్ ఆధారిత పత్రాల్ని చూపించాల్సిన అవసరం లేదు. కానీ, ప్రయాణీకులకు తప్పనిసరిగా కోవిడ్ వైరస్‌తో సహా ఆరోగ్య బీమా ఉండాలని అనుతిన్ తెలిపారు.

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ — **డిమాండ్ నోటీసు**

రిజిస్టర్డ్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సాయిదా పేట, చెన్నై-600015, తమిళనాడు, ఇండియా. www.hindujahousingfinance.com

దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు హామీదారుల మీ స్థిరాస్తులను తాకట్టుపెట్టుట ద్వారా హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ నుండి గృహ రుణాలు/ఆస్తి సదుపాయంపై రుణం పొందారు. వాటిని తిరిగి చెల్లించుటలో డిఫాల్టిచెందారు.మీ రుణాలు నాన్ పెర్ఫామింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 అమలులోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును జారీచేసింది. చివరిగా తెలిసిన చిరునామాలకు బకాయిల రికవరీ కోసం నోటీసులు పంపబడినవి అయితే అవి తిరిగి ఇవ్వబడలేదు. అందులో ఉన్న సమాచారం ఏమంటే మీపై కంటెంట్ రూపేనా ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే సెక్షన్ 13 (2) ప్రకారం మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా ఇక్కడ ప్రచురించబడుచున్నది. రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, బకాయి మొత్తం, సెక్షన్ 13(2) కింద పంపిన డిమాండ్ నోటీసు మరియు క్లయిమ్ చేయబడిన మొత్తం వివరలు ఈ క్రింది విధంగా ఇవ్వబడ్డాయి.

క్ర. సం.	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/హామీదారులు యొక్క పేర్లు/ఎల్ఎఎన్/లోన్ మొత్తం/శాఖ	ఎన్‌పిఎ తేది	డిమాండ్ నోటీసు తేది & బాకీపడిన మొత్తం
1	శ్రీమతి. స్వర్ణలత కండికట్ల, భర్త. శ్రీ. విజయ్‌కుమార్, శ్రీ. విజయ్‌కుమార్ కండికట్ల (మరణించిన), తండ్రి. సుందర రావు, ఎల్ఎఎన్ నెం. AP/VWD/BENZ/A000000395 & AP/VWD/VJDA/A000000289, రూ.28,00,000/- + రూ.1,18,317/- =రూ.29,18,317/- (ఇరవై తొమ్మిది లక్షల పద్దెనిమిది వేల మూడు వందల పదిహేడు రూపాయలు మాత్రమే) ఇరువురి నివాసం: డో.నెం. 61-8/5-13సి, పోలీస్ కాలనీ, కృష్ణలంక, కోటి నగర్ 5వ లైన్, విజయవాడ, కృష్ణాజిల్లా, ఎపి-520013.	28-02-20	31.12.2022 రూ॥ 38,97,027/- (ముప్పై ఎనిమిది లక్షల తొంభై ఏడు వేల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే) 30.12.2022 నాటికి దానిపై వడ్డీ తో సహా.
	వడ్డీ సృష్టించబడిన దానికి సంబంధించి సెక్యూర్డ్ అసెట్స్ వివరణ: కృష్ణాజిల్లా, విజయవాడ, పటమట ఎస్ఆర్ఓ, పెనమలూరు మండలం, కానూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, గణేష్ రెసిడెన్సీ వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఆర్.ఎస్.నం.122/1 తదుపరి ఆర్.ఎస్.నం.122/1సి, ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-2, 2వ అంతస్తు పరిధిలో 196.66 చ.గజాలు. లేదా 164.42చ.మీటర్లు. బయటకు 32.00 చ.గజాలు. (యుడిఎస్ స్థలం) ప్లింత్ ఏరియా 600 చ.అడుగులు., కామన్ ఏరియా 150 చ.అడుగులు. మరియు కార్ పార్కింగ్ 80 చ.అడుగులు. కృష్ణాజిల్లా యొక్క విజయవాడ, పటమట పరిధిలో ఉన్న క్రింది విధమైన హద్దులు: డో.నం.3-58. సైట్ సరిహద్దులు: షెడ్యూల్-ఎ: తూర్పు: 33 అడుగుల పంచాయతీ రోడ్డు, దక్షిణం: పి. సత్యానందం యొక్క ఆస్తి, పడమర: అట్లూరి రామచంద్రరావు ద్వారా ఇతరులకు అమ్మబడిన ఆస్తి, ఉత్తరం: పోతన రాధాకృష్ణ యొక్క ఆస్తి. ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: కామన్ కారిడార్ మరియు మెట్లు.		

పైన పేర్కొన్న రుణగ్రహీతలు యు/ఎస్ 13(2) నోటీసు జారీ చేసిన తేది నుండి 60 రోజుల లోపు బకాయిల చెల్లింపులు చేయాలని సూచించారు. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002, యు/ఎస్ 13(2) పైన పేర్కొన్న నిబంధనల ప్రకారం విఫలమైతే నోటీసు జారీ చేసిన తేది నుండి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది: 11.01.2023,
ప్రదేశం: విజయవాడ.

సం/- అధీకృత అధికారి,
హిందుజా హైసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

Piramal Capital & Housing Finance

పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో దీవాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌గా తెలిసినది)
CIN: L65910MH1984PLCO32639

రిజిస్టర్డ్ కార్యాలయం: యూనిట్ నెం.601, 6వ అంతస్తు, పిరామల్ అమితి బిల్డింగ్, పిరామల్ అగస్త్యా కార్పొరేట్ పార్క్, కమాని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబయి-400070-టి+91 22 3802 4000.
బ్రాంచ్ కార్యాలయం: 7-1-615, 616 & 617/ఎ, ఇమేజ్ టవర్స్, 4వ అంతస్తు, అమీర్‌పేట్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500016, తెలంగాణ.
సంప్రదించు వ్యక్తి: 1. దుర్గ విజయ ప్రసాద్ వానచర్ల-**9493330003, 2.** ఎల్.రమణ రావు: **9849271633, 3.** విశాల్ కెటెలె-9584966653,

ఇ- వేలం అమ్మకపు ప్రకటన- తాజా అమ్మకం

రుణగ్రహీత/ల నుండి బకాయి మొత్తాల రికవరీ కొరకు **సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002** క్రింద పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో డిహెచ్ఎఫ్ఎల్‌గా తెలిసినది) యొక్క అధీకృత అధికారిచే దిగువ పేర్కొన్న సెక్యూర్డు అసెట్ యొక్క స్వాధీనం చేసుకునేందుకు అనుగుణంగా భౌతిక స్వాధీనంలోని దిగువ వివరించినట్లుగా స్థిరాస్తి యొక్క కొనుగోలు కొరకు సీల్డు కవర్లలో **"ఎక్కడ ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ప్రతిపాదికన"** క్రింది సంతకందారుడు ఆఫర్లను ఆహ్వానిస్తున్నారు, వివరాలు దిగువ విధంగా ఉన్నాయి.

లోన్ కోడ్/ బ్రాంచ్/ రుణగ్రహీత(ల)/ సహ-రుణగ్రహీత(ల)/ హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేది & మొత్తం	ఆస్తి వివరణ	రిజర్వు ధర	ధరావత్తు (ఈఎండి) (ఆర్‌పిలో 10%)	బాకీపడిన మొత్తం (01-12-2022)
లోన్ కోడ్ నెం.00005317, విజయవాడ (బ్రాంచ్), విజయలక్ష్మి బాతుల (రుణగ్రహీత)	తేది: 09.09.2020, రూ.11,40,001/- (రూపాయలు పదకొండు లక్షల నలభై వేల ఒకటి మాత్రమే)	కొమరవోలు గ్రామ రోడ్డు, బిజెఆర్ స్టాచ్యూ, యకొమరవోలు గ్రామం, పామరు మండలం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-520008 వద్ద డ్రీమ్ సిటీ, ఫేజ్-2, రోడ్ నం.2, ప్లాట్ నం.90 విస్తీర్ణంగల ఆస్తి యొక్క మొత్తం భాగం.	రూ.12,40,000/- (రూ. పన్నెండు లక్షల నలభై వేలు మాత్రమే)	రూ.1,24,000/- (రూ. ఒక లక్ష ఇరువై నాలుగు వేలు మాత్రమే)	రూ.14,28,560/- (రూ. పద్నాలుగు లక్షల ఇరువై ఎనిమిది వేల ఐదు వందల అరవై మాత్రమే)
లోన్ కోడ్ నం.00006229, విజయవాడ (బ్రాంచి), రవి కుమార్ చలసాని (రుణగ్రహీత), సుష్మా చలసాని (సహ-రుణగ్రహీత-1)	తేది: 12.05.2021, రూ.16,92,245/- 'రూపాయలు పదహారు లక్షల తొంభై రెండు వేల రెండు వందల నలభై ఐదు మాత్రమే)	మంగళపురం రోడ్, చిల్లపల్లి సుగర్ ఫ్యాక్టరీ దగ్గర, లక్ష్మీపురం, చల్లపల్లి, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520002 వద్ద ఎల్.పి.నం.148/2015/విజెఎ, ప్లాట్ నం.1&2, విస్తీర్ణంగల ఆస్తి యొక్క మొత్తం భాగం.	రూ.23,00,000/- (రూ. ఇరువై మూడు లక్షలు మాత్రమే)	రూ.23,00,000/- (రూ. ఇరువై మూడు లక్షలు మాత్రమే)	రూ.21,03,334/- (రూపాయలు ఇరువై ఒక లక్షల మూడు వేల మూడు వందల ముప్పై నాలుగు మాత్రమే)

ఇ-వేలంతేది: 13-02-2023, ఉ॥11.00గం.ల నుండి మ.2.00గం.ల వరకు (ప్రతి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో), బిడ్ దాఖలుచేయుటకు చివరి తేది: 10.02.2023, సా.4.00గం.లకు ముందు.

వేలం యొక్క నియమ నిబంధనలు:

1. దిగువ వివరించినట్లుగా నియమాలు& నిబంధనల ప్రాతిపదికన అమ్మకం ఉంటుంది.

1. ఆస్తిని రిజర్వు ధరకు తక్కువకు విక్రయించబడదు.
2. సింగిల్ బిడ్డరు విషయంలో, బిడ్డరు/కొనుగోలుదారు తమ బిడ్‌ను 3 కోట్ల ఆర్‌పి కొరకు రూ.10,000/-లు మరియు 3 కోట్లకు మించిన (ఆస్తి రిజర్వుధర ఆర్‌పి) కొరకు కనీస పెంపుదల రూ.1,00,000/-తో నిర్వహించవలెను.
3. వేలం/బిడ్డింగ్ సర్వీస్ ప్రొవైడర్ అనగా., కంపెనీ పేరు: సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సైటు: https://www.bankeactions.com ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ విధానం" ద్వారా ప్రతినిధి పేరు: **శ్రీ ధరణి కృష్ణ,** సంప్రదించాల్సిన నంబరు: 9948182222, ను సంప్రదించవలెను.
4. ఇందు పై షెడ్యూలులో సెక్యూర్డ్ అసెట్స్ యొక్క సరైన వివరాలతోసహా జాగ్రత్తలు తీసుకోవలెను. ఈ ప్రకటనలో ఏవేని లోపాలు, తప్పుఒప్పులకు అధీకృత అధికారి జవాబుదారు కారు.
5. ఇ-వేలం అమ్మకం ప్రక్రియలో పాల్గొనుటలో మరియు వారి బిడ్‌ను సమర్పించుటకు ముందు ఇ-వేలం అమ్మకం కొరకు నియమాలు& నిబంధనల వివరాల కొరకు ...

[illegible]

రుణగ్రహీత/హామీదారు/తాకట్టుదారులకు షార్ఫసీ యాక్ట్ క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకపు ప్రకటన

వేలం తేదీకి ముందు తేదీ వరకు వర్తించు వడ్డీతోసహా పూర్తి గా సెక్షన్ 13(2) నోటీసులో పేర్కొన్నట్లుగా పూర్తి బకాయిని చెల్లించవలసిందిగా పై పేర్కొన్న రుణగ్రహీత/ హామీదారును కోరబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, ఆస్తి వేలంచేయబడుతుంది మరియు మిగతా బకాయిల కొరకు రుణగ్రహీత / హామీదారు నుండి వడ్డీ& ఖర్చులు ఏవేని ఉన్నట్లైతే వారి నుండే వసూలుచేయబడుతుంది.

తేది: 11.01. 2023
ప్రదేశం: కృష్ణ

సం/- (అధీకృత అధికారి)
పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

यूनियन बैंक ऑफ इंडिया — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ) — आन्ध्रा Andhra — कार्पोरेशन Corporation

అజిత్‌సింగ్ నగర్ (02231)
విజయవాడ, కృష్ణా జిల్లా 1 520015

NOTICE UNDER SECTION 13 (2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST

డిమాండ్ నోటీసు

టు : ఋణగ్రహీతలు : 1) జగన్‌మోహన్‌రావు నూతలపాటి, తండ్రి : వెంకటేశ్వరరావు నూతలపాటి, డి.నెం. 4-194, గంగానమ్మ గుడి రోడ్డు, గొల్లపూడి - 521225, కృష్ణా జిల్లా, ఎపి. **సిసి : జగన్‌మోహన్‌రావు నూతలపాటి,** తండ్రి : వెంకటేశ్వరరావు నూతలపాటి, ఫ్లాట్ నెం. 9, 4వ అంతస్తు, భారతి రెసిడెన్సీ, దగ్గరి డోర్ నెం. 4-135, గంగానమ్మ గుడి రోడ్డు, గొల్లపూడి - 521225. **2) కళ్యాణి నూతలపాటి,** భర్త : జగన్‌మోహన్‌రావు, డి.నెం. 4-194, గంగానమ్మ గుడి రోడ్డు, గొల్లపూడి - 521225, కృష్ణా, ఎపి. **సిసి : కళ్యాణి నూతలపాటి,** భర్త : జగన్‌మోహన్‌రావు, ఫ్లాట్ నెం. 9, 4వ అంతస్తు, భారతి రెసిడెన్సీ, దగ్గరి డోర్ నెం. 4-135, గంగానమ్మ గుడి రోడ్డు, గొల్లపూడి - 521225.

ఫెసిలిటీ / లోన్	లిమిట్స్	సమయం	బకాయి మొత్తము (రూ.) ది. 22-11-2022
HLGEN (022330100108707)	రూ. 30,00,000/-	2014-2015	Rs. 24,15,652.01

ప్రాథమిక హామీ : షెడ్యూలు : ఎ. శ్రీ నూతలపాటి జగన్ మోహన్‌రావు గారి పేరిట కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్, గొల్లపూడి, గంగానమ్మ గుడి రోడ్డు, దగర డి.నెం. 4-135, భారతి రెసిడెన్సీ కి చెందిన భూమి మరియు బిల్డింగ్ నందు 4వ అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. 9 (తూర్పు వైపు). **ఆస్తికి హద్దులు : తూర్పు :** పంచాయితీ రోడ్డు, **దక్షిణం :** కారెంపూడి వెంకట సుబ్బయ్య గారి ఆస్తి, **పడమర :** పంచాయితీ బజారు, **ఉత్తరం :** నూతలపాటి సాంబశివరావు & ధనేకుల బేబి గారి ఆస్తి. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** ఫ్లాట్ నెం. 10, మెట్లు మరియు లిఫ్టు, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము. పై ఆస్తికి చెందిన **అవిభక్త, పేర్కొనబడని వాటా 73 చ॥గు॥లతో కలిపి మొత్తం 766 చ॥గు॥లు మాత్రమే**

అమ్మా / అయ్యా,
విషయం : ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి - నిరర్థక ఆస్తులుగా వర్గీకరణ.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు **HLGEN** లోక్ క్రింద మా **అజిత్‌సింగ్ నగర్ బ్రాంచి** వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైనందున మీ **ఖాతాను ది. 22-11-2022**న నిరర్థక ఆస్తిగా **(NPA)** వర్గీకరించ బడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుప బడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికి, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ ...

[illegible]

తేది : 29-11-2022 సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ — **IDFC FIRST Bank**

CIN : L65110TN2014PLC097792

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 సెక్షన్ 13(2) కింద నోటీసు

ఏదైతే ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో కలవడమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పిలువడమైనది) నుంచి దిగువ తెలిపిన రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు దిగువ తెలియపరిచిన సెక్యూర్డ్ లోన్స్‌ను తీసుకొని ఉన్నారు. రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీతలు వారు వారి యొక్క ఆస్తులను తనఖా పెట్టి లోన్‌ను తీసుకున్నారు. వారు వారి యొక్క లోన్ అగ్రిమెంట ప్రకారం ఉన్న నియమాలు మరియు నిభంధనలు పాటించడంలో విఫలమైనారు మరియు వారి యొక్క లోన్‌ను ఆర్‌బిఐ గైడ్ లైన్స్ ప్రకారం ఎన్‌పిఎ లుగా వర్గీకరించబడినాయి. వారు సదరు (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో కలవడమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పిలువడమైనది) బ్యాంకు వారికి బకాయి ఉన్న మొత్తంను నోటీసులో జారీ చేయబడిన విధంగా దిగువ టేబుల్‌లో వివరింపబడ్డాయి మరియు బకాయిల మీద తదుపరి వడ్డీ కూడా ఉంటుంది మరియు అదే కాంట్రాక్టువల్ రేటు ప్రకారం తెలిపిన తేదీలలో ఆమోదించబడతాయి.

క్ర. సం	లోను అకౌంట్ నెం	లోను రకం	రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల యొక్క పేరు	సెక్షన్ 13(2) యొక్క నోటీసు తేది	సెక్షన్ 13(2) యొక్క నోటీసు ప్రకారం బకాయి మొత్తం	ఆస్తి యొక్క చిరునామా
1	14460372 & 35007451	ఆస్తి పై రుణం	1. అతిధి గృహ ఫుడ్స్, 2. పొదిలి నరసింహరావు, 3. పొదిలి రమాదేవి, 4. వెంకట్ రాయుడు పొదిలి.	27.12.2022	INR 3,80,22,615.96/-	అంశం నం.1: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ రిజిస్ట్రీ, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, లక్ష్మీపురం, ఆర్.ఎస్.నం.77,78,79, కొత్త వార్డు నం.2, మున్సిపల్ పాత వార్డు నం.2, ప్రస్తుత వార్డు నం.8, బ్లాక్ నం.2 యొక్క మొత్తం ఆముక్క మరియు పార్శిల్ సైట్‌తో పాటు ఎసిసి షెడ్ అందులో బేరింగ్ డో.నం.5-87-132/2 పరిధిలో 88 చ.గజాలు. (73.57 చ.మీటర్లు.) ఉన్న హద్దులు: తూర్పు: లబ్దిదారుడు పొదిలి రమాదేవి యొక్క ఆస్తి, పడమర: మున్సిపల్ రోడ్డు, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: పరెల్ల ఉమామహేశ్వరి యొక్క ఆస్తి. అంశం-2: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ రిజిస్ట్రీ, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, లక్ష్మీపురం, ఆర్.ఎస్.నం.77,78,79, బ్లాక్ నం.2, ప్రస్తుత వార్డు నం.8, మున్సిపల్ పాత వార్డు నం.2, కొత్త వార్డు నం.2 యొక్క డో.నం.5-87-132/2 లో ఉన్న విస్తీర్ణం 215.30 చ.గజాలు (180.01 చ.మీటర్లు.) ఉన్న సైట్ హద్దులు: తూర్పు: 5 అడుగుల వెడల్పు పాసేజ్, పడమర: పరెల్ల ఉమామహేశ్వరి మరియు మన్నెపల్లి ఉషారాణి యొక్క ఆస్తి, ఉత్తరం: 30 అడుగుల వెడల్పు మున్సిపల్ రోడ్డు, దక్షిణం: ఎనిమిరెడ్డి వెంకాయమ్మ యొక్క ఆస్తి.
2	14372441	ఆస్తి పై రుణం	1. సాయి జ్యోతి కాటన్ గిన్నింగ్ మిల్, 2. శ్రీవల్లి అడక, 3. సుధాకర్ అడ్కా	24.12.2022	INR 1,90,41,125.81/-	గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ రిజిస్ట్రీ, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, నల్లపాడు గ్రామం, డో.నం.34/1లో ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ పరిధిలో 118 చ.గజాలు. (98.65 చ.మీటర్లు.) యొక్క అవిభక్త వాటా లో మొత్తం విస్తీర్ణం 590 చ.గజాలు. సైట్‌తో పాటు ఒక ఫ్లాట్ వస్తా రెసిడెన్సీ యొక్క 4వ అంతస్తు లో ఫ్లాట్ నం.5 తో ప్లింత్ ఏరియా యొక్క 3937.1/2 చ.అడుగులతో పాటు సౌలభ్య హక్కులు మరియు 2 కార్ పార్కింగ్ సౌకర్యాలు ఉన్న దీని హద్దులు: తూర్పు: 40 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: కెకె జోషి బాబు యొక్క ఆస్తి, ఉత్తరం: దాసరి లక్ష్మి నరసమ్మ యొక్క ఆస్తి, దక్షిణం: కనిగల్ల ఆదినారాయణ యొక్క ఆస్తి.

మీకు తెలియజేయవలసినది ఏమనగా గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో కలవడమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ ...

[illegible]

తేది: 11.01.2023,
ప్రదేశం: గుంటూరు.

సం/- అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్

HDFC — **హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్.**
బ్రాంచి చిరునామా: 1వ అంతస్తు, శ్రీ హరీ టవర్స్, 59ఏ-1-5/1, మేరీస్ స్టెల్లా కాలేజ్ దగ్గర, విజయవాడ-520008.

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం) యొక్క సెక్షన్ 13 (2) క్రింద.

ఏదైతే దిగువ సంతకందారుడు హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్.డి.ఎఫ్.సి లిమిటెడ్) అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్‌యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క **రూల్ 3తో చదువు**తూ సెక్షన్ 13(12) క్రింద, డిమాండ్ నోటీసు జారీచేస్తు సెక్షన్ 13(2) క్రింద ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు) / చట్టబద్ధ ప్రతినిధు(లు) దిగువన సూచిస్తు, దిగువ ఇవ్వబడిన వివరాల ప్రకారం సంబంధిత నోటీసు /ల తేది నుండి 60 రోజులలోపు, సంబంధిత డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించమని పేర్కొనడం జరిగినది. దిగువ సంతకందారుడు ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు) / చట్టబద్ధ ప్రతినిధు(లు) గల సంబంధిత చివరి చిరునామాకు నోటీసులు పంపించడం జరిగింది. దిగువ సంతకందారుడి వద్ద కాపీలు అందుబాటులో ఉన్నాయి. మరియు ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు) / చట్టబద్ధ ప్రతినిధు(లు) వారి అభీష్టానుసారం దిగువ సంతకందారుడి నుండి కార్యాలయం పనివేళలలో కాపీలను పొందవచ్చు. పైదానిని అనుసరించి ఇందుమూలముగా ఇవ్వబడిన నోటీసు ప్రకారం, మరొకసారి, ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు) / చట్టబద్ధ ప్రతినిధు(లు)ను కోరడమేమనగా ఈ నోటీసు ప్రచురించిన తేది నుండి 60 రోజులలోగా హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్‌కు మొత్తాన్ని చెల్లించమని కోరడమైనది. సంబంధిత పేర్లు దిగువ పేర్కొనబడినవి, చెల్లించాల్సిన మరియు / లేదా గుర్తించిన ఈ తేది వరకు కాలమ్(సి)లో పేర్కొన్న సంబంధిత తేదిల నుండి డిమాండ్ నోటీసులో వివరించిన సంవత్సరానికి 18% తదుపరి వడ్డీతో కలుపుకొని, లోను ఒప్పందంలను మరియు ఇతర డాక్యుమెంట్‌లు / రాతపూర్వకాలు చదువుకోవలెను, ఏదైనా సంబంధిత ఋణగ్రహీత(ల) చేత అమలైతే, లోను తిరిగిచెల్లించే బాకీ కొరకు సంబంధిత ఋణగ్రహీత(లు) హెచ్.డి.ఎఫ్.సి లిమిటెడ్‌కు తాకట్టు పెట్టిన సెక్యూరిటీగా ఉన్న దిగువ సెక్యూరిటీ ఆస్తు(లు) దిగువన ఇవ్వడమైనది.
ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధు(లు)ను గమనించవలసింది ఏమనగా చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నిబంధనలు అహ్వానం మేరకు అందుబాటులో ఉన్న సమయం ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవచ్చు.

సం.	ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు) / చట్టపూర్వకముగా ప్రాతినిధ్యము వహించువారు(లు)	మొత్తం బకాయిలు	డిమాండ్ నోటీసు తేది.	సెక్యూర్డ్ అస్సెట్(లు) / స్థిరాస్తి వివరములు
1	మొహ్మద్ అజ్గర్ అలీ (ఋణగ్రహీత), మొహ్మద్ సర్తాజ్ (సహ-ఋణగ్రహీత) మరియు మెస్సర్స్ శ్రీ సాయి ట్రాన్స్‌పోర్ట్. **లోన్ అకౌంట్ నెం: 632430658 & 633194041.**	ది. 30-నవంబర్-22 నాటికి రూ.25,99,483/- మరియు రూ.1,07,016/- మొత్తం రూ.27,99,483/- (అక్షరాల ఇరవై ఏడు లక్షల తొంభై తొమ్మిది వేల నాలుగు వందల ఎనభై మూడు రూపాయలు మాత్రమే)	ది. 04-జనవరి-2023	కృష్ణాజిల్లా, గన్నవరం గ్రామం, గన్నవరం గ్రామపంచాయతి ఏరియా, ఆర్.యస్.నెం.428, డోర్.నెం.11-78/4లో 290.4 చ॥గ॥లు లేదా 242.81 చ॥మీ॥లలో క్రింది అంతస్తు మరియు మొదటి అంతస్తుతో నిర్మించిన ఆర్.సి.సి రూఫ్‌డ్ భవనం ఈ దిగువ హద్దులలో **తూర్పు:** అబ్దుల్ కలాం గారికి చెందిన భూమి, **దక్షిణం:** నర్రా సాంబశివరావు మరియు ఇతరులకు చెందిన భూమి, **పడమర:** మొహ్మద్ ఇక్బాల్ గారికి చెందిన భూమి, **ఉత్తరం:** పువ్వల సుబ్బారావు గారికి చెందిన ఆస్తి మరియు ఉత్తరం మెయిన్ బజార్‌కు 9 లింక్స్ వెడల్పు రోడ్డు.

సంవత్సరానికి 18% తదుపరి వడ్డీతో, అదనపు ఖర్చులు, ఛార్జీలు, వగైరాలాంటివి చెల్లింపబడే/లేదా గుర్తించిన తేది వరకు వర్తింపబడును. హెచ్.డి.ఎఫ్.సి లిమిటెడ్ కు ఋణగ్రహీతలు తిరిగి చెల్లించలేక విఫలం చెందినట్టయితే, హెచ్.డి.ఎఫ్.సి లిమిటెడ్ వారు పై సెక్యూర్డ్ ఆస్తు(లు) / స్థిరాస్తు(లు) తదుపరి చర్యలు చేపట్టుతారు. సదరు చట్టం సెక్షన్ 13(4) క్రింద సంబంధిత ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధు(లు) ఖర్చులు మరియు పర్యవసానాలకు మొత్తం బాధ్యత వహించగలరు.
ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధు(లు) హెచ్.డి.ఎఫ్.సి లిమిటెడ్ వారిని సంప్రదించకుండా పైన వివరించిన సెక్యూర్డ్ ఆస్తు(ల) / స్థిరాస్తు(లు)ను అమ్మకంగాని, లీజు లేదా ఇతరత్రములకు బదిలీచేయుట నిషేదించమైనది.

[illegible]

ప్రదేశం : విజయవాడ
తేది : 09-01-2023

సం/- అధీకృత అధికారి
హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ తరుపున

79 శాతం జడ్జీలు పెత్తందారీ కులాల వారే

- ఐదేళ్ల నియామకాల్లో ఎస్‌సి, మైనారిటీలు రెండు శాతమే
- పార్లమెంటరీ ప్యానెల్‌కు నివేదించిన కేంద్రం

హైకోర్టు న్యాయమూర్తుల నియామకాలు (2018-2022)

కేటగిరి	బార్	సర్వీస్	మొత్తం	శాతం
జనరల్	213	211	424	79
ఇతర వెనుక బడిన తరగతులు (ఒబిసి)	28	29	57	11
మైనార్టీలు	8	6	14	2.6
షెడ్యూల్డ్ తరగతులు (ఎస్‌సి)	7	8	15	2.8
షెడ్యూల్డ్ తెగలు (ఎస్‌టి)	3	4	7	1.3
సమాచారం అందుబాటులో లేనివారు	12	8	20	
మొత్తం	271	266	537	

● 19-12-2022 వరకు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలోని వివిధ హైకోర్టులకు గత ఐదేళ్ల కాలంలో జరిగిన న్యాయమూర్తుల నియామకాల్లో 79 శాతం మంది జడ్జీలు పెత్తందారీ సామాజిక తరగతులకు చెందినవారే నియమితులయ్యారు. షెడ్యూల్డ్ తరగతులు, మైనారిటీలకు చెందినవారు రెండు శాతం మాత్రమే. విస్మయకరమైన ఈ గణాంకాలను లా అండ్ జస్టిస్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి కేంద్ర ప్రభుత్వం నివేదించింది. న్యాయ వ్యవస్థలో లోపించిన సామాజిక సమతుల్యతకు ఈ గణాంకాలు అద్దం పడుతున్నాయి. 2018-2022 మధ్య కాలంలో నియమితులైన హైకోర్టు న్యాయమూర్తులలో 79 శాతం మంది పెత్తందారీ సామాజిక తరగతులకు (జనరల్ కేటగిరీ) చెందినవారే ఉన్నారు. 2018 నుండి 2022 డిసెంబర్ 19 వరకు వివిధ హైకోర్టులకు 537 మంది న్యాయమూర్తులు నియమితులయ్యారు. వీరిలో 79 శాతం జనరల్ కేటగిరీ, 11 శాతం ఇతర వెనుకబడిన తరగతులు (ఒబిసి), 2.6 శాతం మైనారిటీ, 2.8 శాతం షెడ్యూల్డ్ తరగతులు (ఎస్‌సి), 1.3 శాతం షెడ్యూల్డ్ తెగల (ఎస్ టి) వారు ఉన్నారు. న్యాయమూర్తుల నియామకాల్లో షెడ్యూల్డ్ తరగతులు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, మహిళలకు చెందిన అభ్యర్థులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాల్సివుంది. రాజ్యాంగ న్యాయస్థానాలకు నియామక ప్రక్రియలో సామాజిక వైవిధ్యం, సామాజిక న్యాయం పాటించాలని, ఇది సుప్రీంకోర్టు కొలీజియం, హైకోర్టు కొలీజియం ప్రాథమిక బాధ్యత అని రాజ్యాంగ నిపుణులు తెలియజేస్తున్నారు. అయితే న్యాయమూర్తుల నియామకంలో కొలీజియంకు ఉన్న ప్రాధాన్యత ప్రస్తుత అసమానతలను తొలగించలేదని పార్లమెంటరీ స్థాయీ సంఘం ముందు కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. అయితే రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 217, 224 ప్రకారం హైకోర్టు న్యాయమూర్తుల నియామక సూత్రం ప్రకారం 'రిజర్వేషన్లు కల్పించడం లేదు' అని న్యాయమంత్రిత్వ శాఖ తన నివేదికలో పేర్కొంది. సుప్రీం కోర్టు కొలీజియం సిఫార్సులను పంపినప్పుడల్లా, న్యాయ మంత్రిత్వ శాఖ వాటిని పరిశీలిస్తుంది. ఇంటెలిజెన్స్ బ్యూరో సిఫార్సు చేసిన అభ్యర్థుల నేపథ్యాన్ని తనిఖీ చేస్తుంది. ఆపై వారి సలహా కోసం హైకోర్టు కొలీజియం సిఫార్సులతో సహా వివరణాత్మక నివేది కను సుప్రీంకోర్టు కొలీజియానికి పంపుతుంది. సుప్రీంకోర్టు కొలీజియం పేర్లను క్లియర్ చేసిన తర్వాత, కేంద్ర ప్రభుత్వం నియామకాలను నోటిఫై చేస్తుంది. ప్రభుత్వం, అత్యున్నత న్యాయస్థానం మధ్య భిన్నాభిప్రాయాలొస్తే ప్రభుత్వం పేర్లను పునఃపరిశీలన కోసం సుప్రీంకోర్టు కొలీజియానికి తిరిగి పంపుతుంది. కానీ కొలీజియం అదే పేరును పునఃప్రతిపాదిస్తే ప్రభుత్వం కొలీజియం నిర్ణయానికే కట్టుబడివుండాలి.

ఇతర సంస్థలలో కూడాఇదే పరిస్థితి

న్యాయస్థానాలతో పాటు ఇతర రాజ్యాంగ సంస్థల్లోనూ సామాజిక సమతుల్యత కనిపించడం లేదు. రిజర్వేషన్ చేసిన పోస్టులను భర్తీ చేయడంలో కేంద్రంలోని మోడీ సర్కార్ తీవ్ర నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తోంది. బ్యాక్‌లాగ్ పోస్టులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. భర్తీకి నోచుకోవడం లేదు. అఖిల భారత వైద్య విధాన సంస్థ (ఎయిమ్స్)ను ఉదాహరణగా తీసుకంటే అందులో వెనుకబడిన తరగతులకు కేటాయించిన పోస్టులు ఖాళీలుగానే ఉన్నాయి. 1,111 అధ్యాపక స్థానాల్లో.. అసిస్టెంట్ ప్రొఫెసర్ల కోసం మొత్తం 275, ప్రొఫెసర్ల కోసం 92 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. అయితే, పార్లమెంటరీ కమిటీ తన నివేదికలో అర్హత ఉన్నప్పటికీ, సమర్థులు, అనుభవజ్ఞులైన రిజర్వ్‌డ్ కేటగిరీ వైద్యులను ఫ్యాకల్టీ స్థానాల్లో నియమించడం లేదని పేర్కొంది.ఇక ప్రయివేటు సంస్థలు విషయం చెప్పనవసరం లేదు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా పరిగణించే మీడియా రంగంలో సైతం పెత్తందారీ సామాజిక తరగతులదే పైచేయి. ఆక్స్‌ఫామ్ ఇండియా-న్యూస్‌లాండ్రీ నివేదిక ప్రకారం దేశంలోని మీడియా సంస్థల్లో 90 శాతం పోస్టుల్లో పెత్తందారీ సామాజిక తరగతులకు చెందినవారే నియమితులయ్యారు.

కేంద్రానికి కొమ్ముకాసే గవర్నర్లతో పెడధోరణులు

- తమిళనాడు గవర్నర్ వాకౌట్‌పై సర్వత్రా విమర్శలు
- గతంలో కేరళ, త్రిపుర, బెంగాల్ అసెంబ్లీల్లోనూ ఇలాగే !



సివిల్స్ అధికారులతో మంగళవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న గవర్నర్ రవి

చెన్నై : రాజ్యాంగ బాధ్యతలను నిర్వహించాల్సిన గవర్నర్లు ఆ పని చేయకుండా ప్రజాస్వామ్య ప్రభుత్వాలపై పెత్తనం చలాయించేందుకు ప్రయత్నిస్తుండటంతో అనేక రాష్ట్రాల్లో రాజ్‌భవన్‌లు వివాదస్పద కేంద్రాలుగా మారుతున్నాయి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రత్యర్థి పక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో గవర్నర్ల ద్వారా తన విధానాలను చొప్పించాలని కుట్రలు సాగిస్తుండటం వల్లే రాజ్యాంగ వ్యవస్థలు నీరుగారిపోతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తమిళనాడు గవర్నరు ఆర్ఎస్ రవి తన ప్రసంగంలో కొన్ని భాగాలు మినహాయించడం, ముఖ్యమంత్రి స్టాలిన్ వాటిని గుర్తు చేయడంతో శాసనసభ నుంచి వాకౌట్ చేయడంతో గవర్నర్ల వ్యవస్థ తీరుపై విస్తృత చర్చ నడుస్తోంది. వాస్తవానికి గవర్నరు ఇలా వ్యవహరించడం ఇదే తొలిసారి కాదు. గతంలోనే ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్న సందర్భాలున్నాయి. కేంద్రానికి కొమ్ముకాస్తూ రాష్ట్రంలో ప్రజలు ఎన్నుకున్న ప్రజాస్వామ్య ప్రభుత్వంపై పెత్తనం చలాయించాలనే పెడ ధోరణుల వల్లే ఇలాంటి ఘటనలకు దారితీస్తున్నాయి. అయితే తమిళనాడులో గవర్నర్ సభ నుంచి వాకౌట్ చేయడం ఇదే తొలిసారి. కానీ, పొరుగున గల కేరళలో 1969 జనవరి నుండి కనీసం మూడుసార్లు ఇటువంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. ఆనాడు కేరళ గవర్నర్‌గా వున్న వి విశ్వనాథన్, కేంద్రం గురించి విమర్శనాత్మక ప్రస్తావనలను చదవడానికి నిరాకరించారు. దాంతో సిపిఎంకి చెందిన ముఖ్యమంత్రి ఇ.ఎం.ఎస్.నంబూద్రిపాద్ లేచి నిలబడి వదిలిపెట్టిన ప్రసంగ భాగం గురించి గవర్నర్ దృష్టికి తీసుకువచ్చారు. దానికి గవర్నర్ సమాధానమిస్తూ, ఆ భాగాన్ని చదవబోనని తాను ఇంతకుముందే తెలియచేశానని చెప్పారు. 2001జూన్‌లో కాంగ్రెస్‌కి చెందిన ఎ.కె.ఆంటోనీ ముఖ్యమంత్రిగా వున్నపుడు గవర్నర్ సుఖ్‌దేవ్ సింగ్ కాంగ్, అలాగే 2018 జనవరిలో సిపిఎంకి చెందిన పినరయి విజయన్ ముఖ్యమంత్రిగా వున్నపుడు గవర్నర్ పి.సదాశివమ్ కూడా ఇలాగే వ్యవహరించారు. గవర్నర్ ప్రసంగం ముద్రణ ప్రతిని రికార్డుల్లో వుంచడం మంచిదని 2001లో అప్పటి అసెంబ్లీ స్పీకర్ వక్కోమ్ బి.పురుషోత్తమన్ రూలింగ్ ఇచ్చారు.

1969 మార్చిలో పశ్చిమ బెంగాల్ గవర్నర్ ధర్మ వీర కూడా తన ప్రసంగంలో రెండు పేరాలను విడిచిపెట్టారు. ఆనాడు బంగ్లా కాంగ్రెస్‌కి చెందిన అజయ్ కుమార్ ముఖర్జీ ముఖ్యమంత్రిగా వున్నారు. గవర్నర్ చర్యకు ముఖ్యమంత్రి బలహీనమైన రీతిలో నిరసన వ్యక్తం చేశారని, మొత్తంగా ప్రసంగాన్ని చదవి వినిపించాలని కోరారని హిందూ పత్రిక ఆనాటి తన వార్తా కథనంలో పేర్కొంది. 2017 ఫిబ్రవరిలో త్రిపురలో కూడా ఇదే రీతిలో ఘటన చోటు చేసుకుంది. మాణిక్ సర్కార్ ముఖ్యమంత్రిగా వున్నపుడు గవర్నర్ తథాగత రాయ్ ఈ చర్యకు పాల్పడ్డారు. ఇక తమిళనాడుకు వస్తే, 2011 జూన్‌లో జయలలిత ముఖ్యమంత్రిగా వున్న సమయంలో గవర్నర్ సూర్జిత్ సింగ్ బర్నాలా కేవలం ముఖ్యమైన అంశాలను మాత్రమే సభకు చదివి వినిపించారు. స్పీకర్ డి.జయకుమార్ మొత్తంగా తమిళ అనువాదాన్ని చదివారు. ఆనాడు అనారోగ్యం కారణంగా చదవలేకపోతున్నానని బర్నాలా తెలిపారు. కానీ 2003 జనవరిలో గవర్నర్ ప్రసంగంపై వివాదం తలెత్తింది. 50నిముషాల పాటు ఆంగ్లంలో గవర్నర్ పి.ఎస్.రామ్మోహన్ రావు ప్రసంగించిన తర్వాత జాతీయ గీతాలాపన జరిగింది. దాంతో ఆ రోజు కార్యకలాపాలు ముగిసాయి. తమిళ అనువాదాన్ని పూర్తిగా విడిచిపెట్టారు. దానిపై సాంప్రదాయాన్ని ఉల్లంఘించారంటూ ముఖ్యమంత్రి జయలలితపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. కానీ స్పీకర్ కాళిముత్తు ఆ నిర్ణయాన్ని సమర్థించారు. గవర్నర్; ఎంఎల్ఎల సమయాన్ని ఆదా చేశారంటూ వ్యాఖ్యానించారు.

స్వర్ణదేవాలయాన్ని సందర్శించిన రాహుల్ గాంధీ

చండీగఢ్ : కాంగ్రెస్ నేత రాహుల్ చేపడుతున్న భారత్ జోడో యాత్ర బుధవారం పంజాబ్‌లో ప్రవేశించనుంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఆయన అమృతసర్‌లోని స్వర్ణ దేవాలయాన్ని సందర్శించారు. పంజాబ్ కాంగ్రెస్ చీఫ్ అమరీందర్‌సింగ్ రాజా వారింగ్, ప్రతిపక్ష నేత పర్తాప్ సింగ్ భజ్వా, స్థానిక ఎంపి గుర్జీత్ సింగ్ ఔజ్లా, ఇతర పార్టీ నేతలు ఉన్నారు. 116వ రోజు హర్యానాలోని అంబాలాలో జోడోయాత్ర ముగిసిందని ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నే జైరాం రమేష్ ట్వీట్ చేశారు.

విమానం భోజనంలో రాళ్లు

- మరో వివాదంలో ఎయిర్ ఇండియా

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని ఎయిర్ ఇండియాను కార్పొరేట్ కంపెనీకి కట్టబెట్టిననాటి నుంచి ఆ సంస్థ వివాదాలతో మునిగితేలుతుంది. ప్రయాణికులపై మూత్ర విసర్జన ఘటన మరువక ముందే మరో వివాదస్పద ఘటన వెలుగులోకి వచ్చింది. ఎయిర్ ఇండియా విమానంలో వడ్డించిన భోజనంలో రాళ్లు వచ్చాయంటూ ఓ మహిళా ప్రయాణికురాలు ఫిర్యాదు చేశారు. అందుకు సంబంధించిన ఫొటోలను ట్విటర్‌లో షేర్ చేస్తూ ఎయిర్‌లైన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. జనవరి 8న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎయిరిండియా విమానంలో తనకు ఈ చేదు అనుభవం ఎదురైనట్లు శార్వప్రియ సంగ్వాన్ అనే మహిళ ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ కాస్తా వైరల్ అవడంతో ఎయిరిండియా తీరును తప్పుబడుతూ పలువురు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. దీంతో తాజా ఘటనపై ఎయిరిండియా స్పందించింది. “ఇది ఆందోళనకర విషయమే. దీని గురించి కేటరింగ్ టీంతో మాట్లాడుతున్నాం. మీ సమస్యను పరిష్కరించేందుకు కొంత సమయం ఇవ్వండి. దీన్ని మా దష్టికి తీసుకొచ్చినందుకు కతజ్ఞతలు” అని ఎయిరిండియా ఆమె ట్వీట్‌కు బదులిచ్చింది.

కాలిఫోర్నియాను ముంచెత్తుతున్న భారీ వర్షాలు

లాస్‌ఏంజెల్స్ : కాలిఫోర్నియాను మరో శక్తివంతమైన తుపాను చుట్టుముట్టింది. తుపానుల ప్రభావంతో గత నెల రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఫలితంగా వరదలు, బురద ముప్పు నగరానికి పొంచి వుందని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే కాలిఫోర్నియాలోని పలు ప్రాంతాల్లోకి వరద నీరు చేరుతోంది. లోతట్టు ప్రాంతాల్లో బురద ప్రవాహం పెరుగుతోంది. వరద నీటి ప్రవాహానికి సోమవారం ఐదేళ్ళ బాలుడు కొట్టుకుపోయాడు. నీటి ప్రవాహాలు చాలా ప్రమాదకరంగా వున్నాయని, గజ ఈతగాళ్ళకు కూడా ప్రమాదకరమైన పరిస్థితులు నెలకొన్నాయని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తమవాలని అధికారులు కోరుతున్నారు. హాలీవుడ్ ప్రముఖులు ఎక్కువగా నివసించే మాంటెసిటో ప్రాంతంలో బురద ముంచెత్తే ప్రమాదముందని వెంటనే ఇక్కడి ప్రజలు నగరాన్ని వీడాలని అధికారులు అత్యవసర హెచ్చరికలు జారీ చేశారు. ప్రిన్స్ హ్యారీ, మేఘనా మెర్కెల్, ప్రముఖ వ్యాఖ్యాత ఓప్రా విన్‌ఫ్రే, ప్రముఖ నటులు జెన్నిఫర్ అనిస్టన్, ల్యారీ డేవిడ్, సహా పలువురు నటులు ఇక్కడ నివసిస్తున్నారు. తుపాను, భారీ వర్షాల కారణంగా వేలాదిమంది ప్రజలు విద్యుత్ లేకుండా అంథకారంలో మగ్గుతున్నారు. కొన్ని పాఠశాలలు కూడా మూతపడ్డాయి. వీధులు జలాశయాలను తలపిస్తున్నాయి. పెద్ద పెద్ద వృక్షాలు సైతం నేలకూలాయి. తాజాగా ఇద్దరు సోమవారం మరణించడంతో ఇప్పటివరకు ఈ తుపాను, వర్షాలతో మరణించినవారి సంఖ్య 14కి పెరిగింది. వచ్చే 24 గంటల్లో 20 సెంటిమీటర్లకు పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

మెట్రో పిల్లర్ కూలి తల్లీబిడ్డ మృతి

బెంగళూరు : నిర్మాణంలో ఉన్న మెట్రో పిల్లర్ కూలడంతో తల్లీబిడ్డ మరణించిన ఘటన బెంగళూరులో మంగళవారం చోటుచేసుకుంది. బెంగళూరులోని నగవరా ప్రాంతంలో మంగళవారం ఉదయం భార్యా, భర్త వారి పిల్లలు బైక్‌పై వెళుతుండగా.. రోడ్డు పక్కనే మెట్రో రైలు నిర్మాణాల్లో భాగంగా ఉన్న 40 అడుగుల ఇనుప స్తంభం అకస్మాత్తుగా వారి బైక్‌పైకి దూసుకొచ్చింది. వీరంతా బైక్‌పై నుంచి కింద పడటంతో తీవ్రంగా గాయపడ్డారు. స్థానిక ప్రజలు వారిని వెంటనే సమీపంలోని అల్టియస్ హాస్పిటల్‌కి తరలించారు. అయితే చికిత్స పొందుతూ తల్లి తేజశ్విని, కవలపిల్లల్లో ఒకరైన మూడేళ్ల కుమారుడు విహాన్ మృతి చెందారు. తేజశ్విని భర్త లోహిత్, కుమార్తె ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని డిప్యూటీ కమిషనర్ డాక్టర్ భీమశంకర్ ఎస్ గులేద్ తెలిపారు. లోహిత్ బైక్ నడుపుతుంటే అతను, తన భార్య ఇద్దరూ హెల్మెట్ ధరించారని పోలీసులు తెలిపారు. కాగా, ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పిల్లర్ కూలడానికి గల కారణాలను తెలుసుకునేందుకు ఘటనా స్థలానికి నిపుణులను పంపినట్లు డిప్యూటీ కమిషనర్ వెల్లడించారు. అలాగే బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (బీఎంఆర్‌సీఎల్) నిర్లక్ష్యానికి పాల్పడిందన్న ఆరోపణలపై కూడా విచారణ జరుపుతామని పోలీసులు తెలిపారు. ఇక ఈ ఘటనపై బృహత్ బెంగళూరు పాలికే (బిబిఎంపి)కి వ్యతిరేకంగా స్థానికులు, ప్రయాణీకులు నిరసన చేపట్టారు. కాగా మృతుల కుటుంబానికి బిఎంఆర్‌సిఎల్ రూ.20 లక్షల పరిహారం అందజేస్తామని ప్రకటించింది. క్షతగాత్రుల వైద్య ఖర్చులను తామే చెల్లిస్తామని పేర్కొంది.

మరో వివాదం రాజేసిన తమిళనాడు గవర్నరు రవి

- సంక్రాంతి ఆహ్వానాల్లో కానరాని రాష్ట్ర ప్రభుత్వ చిహ్నం
- 'గెటౌట్ రవి' పోస్టర్లతో ప్రజానీకం ఆగ్రహం

న్యూఢిల్లీ : తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్. రవి మరో వివాదానికి ఆజ్యం పోశారు. రాజ్‌భవన్‌లో జరిగే సంక్రాంతి వేడుకలకు హాజరవ్వాలంటూ రాష్ట్ర ఎమ్మెల్యేలకు ఆహ్వానపత్రిక పంపారు. అయితే తమిళ నాడు ప్రభుత్వం బదులుగా 'తమిళగం అజునర్ ' అని ఆహ్వాన పత్రికలో పేర్కొనడంపై రాష్ట్ర ప్రభుత్వం మండిపడుతోంది. గవర్నర్ ఆహ్వాన పత్రికలో రాష్ట్ర ప్రభుత్వ చిహ్నానికి బదులుగా కేంద్ర ప్రభత్వ చిహ్నం ఉండటం గమనార్హం. ఆంగ్ల వెర్షన్‌లో రాష్ట్ర గవర్నర్ పేరు రాశారు. తమిళనాడుని తమిళగం అంటూ గతంలో వ్యాఖ్యానించడంపై వివాదాస్పదమైన సంగతి తెలిసిందే.

తమిళనాడు అసెంబ్లీని ఉద్దేశించి తొలిరోజు చేసే ప్రసంగంలో 'అంబేద్కర్, ద్రవిడ నేతలు, ద్రవిడ పాలన'ను ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ప్రస్తావించకపోవడం వివాదానికి దారి తీసింది. దీనిపై సిఎం అభ్యంతరం వ్యక్తం చేయడంతో, గవర్నర్ అసెంబ్లీ నుండి అర్ధంతరంగా వాకౌట్ చేశారు. శాసనసభను ఉద్దేశించి గవర్నర్ చేసే సాంప్రదాయ ప్రసంగం నుండి కొన్ని ఎంపిక చేసిన భాగాలను వదిలివేయడాన్ని ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ తీవ్రంగా వ్యతిరేకించారు.కాగా గవర్నరు తీరును నిరసిస్తూ చెన్నైలోని వల్లువర్ కొట్టం, అన్నాశాలై ప్రాంతాల్లో “గెటౌట్ రవి” పోస్టర్లు వెలిశాయి. ఇందుకు సంబంధించిన హ్యాష్‌ట్యాగ్ మంగళవారం ట్విట్టర్‌లో ట్రెండింగ్ అయ్యింది. గవర్నర్ చర్యలను వ్యతిరేకిస్తూ తంథై పెరియార్ ద్రవిడ కళగం కార్యకర్తలు కోయంబత్తూరులో నిరసనలకు దిగారు. గవర్నర్ దిష్టిబొమ్మలను తగలబెట్టేందుకు ప్రయత్నించారు.

గవర్నర్ వ్యతిరేక నిరసనలకు ప్రతిగా స్థానిక బీజేపీ కార్యకర్తలు ప్రదర్శనలకు దిగారు. దీంతో పలుచోట్ల కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అసెంబ్లీలో జరిగిన పరిణామాలపై స్టాలిన్ కుమారుడు, రాష్ట్ర మంత్రి ఉదయనిధి మాట్లాడుతూ, గవర్నర్ తీరు, దీనిపై అసెంబ్లీ తీర్మానం చేయడం రాష్ట్ర అసెంబ్లీ చరిత్రలోనే అసాధారణ ఘట్టమని అన్నారు. హక్కులకు భంగం కలిగినప్పుడు ఆందోళన వ్యక్తం చేసిన తొలి ముఖ్యమంత్రి స్టాలిన్ అని చెప్పారు.

ప్రజాస్వామ్యానికి బ్రెజిలియన్ల మద్దతు

- లూలా సర్కార్‌కు సంఘీభావంగా భారీ ర్యాలీలు
- బోల్సనారోను జైలుకు పంపాలని నినదించిన ప్రజలు
- జన సందోహంతో నిండిపోయిన సావోపోలో, రియో నగరాలు

సావో పోలోలో నిర్వహించిన భారీ ర్యాలీలో 'మేము ప్రజాస్వామ్యవాదులం' అని పోర్చుగీసులో రాసివున్న బ్యానర్‌ను ప్రదర్శిస్తున్న ప్రజలు

బ్రసీలియా : ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బ్రెజిలియన్లు కదంతొక్కారు. బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు బోల్సనోరా అనుచరుల దాడిని ఖండిస్తూ భారీ ప్రదర్శనలు నిర్వహించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటామని లూలా సర్కార్‌కు మద్దతుగా నినదించారు. అమెరికా సామ్రాజ్యవాద కుట్రలకు లొంగిపోయిన బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు బోల్సనారో ఇటీవల జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో పరాజయం పాలైన సంగతి తెలిసిందే. ఈ పరాజయాన్ని జీర్ణించుకోలేక దేశ న్యాయవ్యవస్థపైనా అబాండాలు మోపుతూ..గత ఆది, సోమవారాల్లో పార్లమెంట్, అధ్యక్ష భవనం, అత్యున్నత న్యాయస్థానాలపై బోల్సనారో తన అనుచరులతో మూకుమ్మడి దాడులు చేయించారు. ఈ దాడులను మంగళవారం దేశవ్యాప్తంగా రియో డీ జెనిరో, సావోపోలో సహా పలు నగరాల్లో వేలాదిమంది ప్రజాస్వామ్య అనుకూల ర్యాలీలు నిర్వహించారు. 'క్షమాభిక్ష లేదు, బోల్సనారోను జైలుకు పంపాలి' అని నినదిస్తూ అతిపెద్ద నగరమైన సావోపోలోలో వేలాదిమంది ప్రజలు ప్రదర్శన నిర్వహించారు. బ్రెజిల్‌లో అత్యంత ప్రఖ్యాతి చెందిన వీధి పాలిస్టా అవెన్యూలో ఒక భాగం బ్రహ్మాండంగా సాగిన ప్రజా ప్రదర్శనతో పూర్తిగా నిండిపోయింది. మొత్తంగా ఎక్కడ చూసినా జనం...న్యాయం కోసం నినదిస్తూ ముందుకు సాగారు. ఆ ప్రాంతమంతా అరుణవర్ణమయమైంది. లూలా వర్కర్స్ పార్టీ పతాకమైన ఎరుపు రంగులో అనేకమంది దుస్తులు ధరించారు. 'కుట్రదారులకు క్షమాభిక్ష లేదు' అని రాసివున్న ప్లకార్డులను ప్రదర్శించారు. ఆదివారం నాటి మూక దాడులకు కారకులైన వారిని శిక్షించాల్సిందేనని డిమాండ్ చేశారు. బోల్సనారోకు జైలే గతి అంటూ నినాదాలు చెలరేగాయి. “బ్రసీలియాలో ఆదివారం జరిగిన ఘటనలతో ఏకీభవించలేం, అదొక పీడకల మాదిరిగా వుంది. ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసమున్న వారెవరూ అలా వ్యవహరించలేరు” అని గాబ్రియెల్ అనే ప్రదర్శకుడు మీడియాతో వ్యాఖ్యానించారు. ఎన్నికల ఫలితాలు చెల్లవంటూ దాడులకు దిగిన వారిని నిన్న ప్రపంచ దేశాలు చూశాయి. కానీ మా ప్రభుత్వం పట్ల మాకు విశ్వాసముంది, మా ప్రజాస్వామ్యం పట్ల మాకు నమ్మకముంది అని అంటున్న వేలాదిమందిని ఈనాడు చూస్తున్నారు. బ్రెజిల్‌కు ప్రాతినిధ్యం వహించేది వారు కాదు, మేము” అని ఆయన వ్యాఖ్యానించారు. దేశ రాజధానిలో చాలాచోట్ల పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరించారు. వాతావరణమంతా ఉద్రిక్తంగా వున్నట్లు కనిపిస్తోందని మీడియా వార్తలు పేర్కొంటున్నాయి.

1500 మంది అరెస్టు

కాగా మరోవైపు అమెరికాలో వుంటూ దేశంలో దాడులకు పాల్పడేలా తన అనుచరులను రెచ్చగొట్టిన బోల్సనారో కడుపు నొప్పితో సోమవారం ఫ్లోరిడాలోని ఆస్పత్రిలో చేరారు. ఆదివారం నాటి దాడుల ఘటనలో దాదాపు 1500 మందిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. బ్రసీలియా గవర్నర్ ఇబనెస్ రోకాను 90 రోజుల పాటు ఆ పదవి నుండి తొలగిస్తూ సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అల్లర్లను, దాడులను నివారించడంలో గవర్నర్ విఫలమయ్యారని న్యాయ శాఖ మంత్రి అలెగ్జాండర్ డీ మోరెస్ విమర్శించారు. దాడులతో అల్లరి మూకలు రెచ్చిపోతుంటే మౌనంగా చూస్తూ కూర్చున్నారని విమర్శించారు.

మళ్లీ జెఎన్‌యుపై గురి

- మాజీ ఉపాధ్యక్షురాలు షెహ్లాపై విచారణకు ఎల్‌జి అనుమతి

న్యూఢిల్లీ : జవహార్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం (జెఎన్‌యు)పై కేంద్ర ప్రభుత్వం మరోమారు కుయుక్తులకు తెర లేపుతోంది. సామాజిక మాధ్యమాల్లో తన అభిప్రాయాలు వ్యక్తం చేయడమే నేరమైనట్టు జెఎన్‌యు విద్యార్థి సంఘం మాజీ నేత షెహ్లాపై ఏకంగా విచారణ చేపట్టేందుకు సిద్ధమైంది. ఆర్మీపై ట్వీట్ చేసినందుకు గాను జెఎన్‌యు స్టూడెంట్స్ యూనియన్ మాజీ ఉపాధ్యక్షురాలు షెహ్లా రషీద్ షొరాను విచారించేందుకు అనుమతిస్తూ ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. 2019లో భారత్ ఆర్మీపై ఆమె చేసిన ఆరోపణలపై స్థానిక స్పెషల్ సెల్ పోలీస్‌స్టేషన్‌లో ఐపిసి సెక్షన్ 153 కింద కేసు నమోదైందని ఎల్‌జి కార్యాలయంలోని ఓ అధికారి తెలిపారు. అలఖ్ అలోక్ శ్రీవాస్తవ ఫిర్యాదు ఆధారంగా ఎఫ్ఐఆర్ నమోదైందని అన్నారు. ఆమె తన ట్వీట్ ద్వారా వివిధ వర్గాల మధ్య శతృత్వాన్ని పెంచి, సామరస్య వాతావరణానికి విఘాతం కలిగించే చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఈ కేసు విచారణ నిమిత్తం ఢిల్లీ పోలీసులు అనుమతి కోరారని, ఢిల్లీ హోం శాఖ మద్దతునిచ్చిందని ఆ అధికారి తెలిపారు. కాశ్మీర్‌లో ఆర్మీ స్థానికుల నివాసాల్లోకి ప్రవేశించి.. వారిని హింసిస్తోందని ఆగస్ట్ 18, 2019లో షొరా ట్వీట్ చేశారు.

కృష్ణా జలాల వ్యవహారం...

కర్ణాటక పిటిషన్‌పై నేడు విచారణ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కష్ణా జలాల కేటాయింపు తీర్పును సమీక్షించాలని కర్ణాటక దాఖలు చేసిన పిటిషన్ విచారణ బుధవారానికి వాయిదా పడింది. కష్ణా నదీ జలాల కేటాయింపుపై కష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ 2010లో తీర్పు ఇచ్చి 2013లో సవరించిన తీర్పును గెజిట్లో ప్రచురించాలంటూ కర్ణాటక ప్రభుత్వం సుప్రీకోర్టులో 2011లో పిటిషన్ దాఖలు చేసింది. పిటిషన్ విచారణలో ఉండగానే తీర్పును సమీక్షించాలంటూ ఇంటర్ లోకేటరీ (ఐఎల్) అప్లికేషన్ దాఖలు అయింది. దానిపై సుప్రీంకోర్టు స్టే ఇచ్చింది. తాజాగా పిటిషన్లు మంగళవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ వి. రామసుబ్రమణియన్ తో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. కర్ణాటక తరపున సీనియర్ న్యాయవాది శ్యాం దివాన్ వాదనలు వినిపించారు. పిటిషన్లను అత్యవసరంగా విచారణ చేపట్టాలని, కష్ణా నదిపై ప్రాజెక్టులు, కాలువల ఇతర భారీ మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 13 వేల కోట్లు వెచ్చించిందని తెలిపారు. ఈ దశలో తెలంగాణ తరపు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ జోక్యం చేసుకుంటూ ఎటువంటి అనుమతులు లేకుండా చేశారన్నారు. కష్ణా జలాలపై బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులకు అనుగుణంగా తాము భారీ ఎత్తున నిధులు కేటాయించి పనులు చేపట్టామని శ్యాం దివాన్ తెలిపారు. ఈ దశలో జస్టిస్ సూర్యకాంత్ జోక్యం చేసుకొని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ 2013లో ఇచ్చిన తీర్పు ఆధారంగా 75 టిఎంసిల నీటి వినియోగానికి మీరు అనుమతి కోరుతున్నారా..? మొత్తం వినియోగానికి కేంద్రం అనుమతించవచ్చా? అని ప్రశ్నించారు. స్పందించిన శ్యాం దివాన్ ఏ విధంగా అనుమతించినా ఇబ్బంది లేదని తెలిపారు. తాము వినియోగించుకున్న నీటి లెక్కలు తెలిపేందుకు మీటర్లు, పర్యవేక్షణకు బోర్డు ఉందన్నారు. అప్లికేషన్ పై ఉన్న స్టే ఎత్తివేయాలని మీరు కోరుతున్నారా? అని ధర్మాసనం ప్రశ్నించగా అవునని శ్యాం దివాన్ బదులిచ్చారు. మహారాష్ట్ర తరపు సీనియర్ న్యాయవాది నఫడే కర్ణాటక దాఖలు చేసిన అప్లికేషన్ కు తాము మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. కోర్టు సమయం పూర్తవడంతో బుధవారం వాదనలు వింటామని ధర్మాసనం పేర్కొంది. శ్యాం దివాన్ వాదనలపై అభిప్రాయాలను లిఖితపూర్వకంగా అందజేస్తామని వైద్యనాథన్ తెలిపారు.

ఓఎంసిపై విచారణ వాయిదా

ఆంధ్రప్రదేశ్, కర్ణాటక సరిహద్దుల్లో మైనింగ్ కొనసాగింపు కోసం ఓబుళాపురం మైనింగ్ కంపెనీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. పిటిషన్‌ను మంగళవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ రామసుబ్రమణియన్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. కర్ణాటక ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది శ్యాం దివాన్, ఓబుళాపురం కంపెనీ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గిలు వాదనలు వినిపించారు.

బ్రిటన్ తొలి అంతరిక్ష ప్రయోగం విఫలం



లండన్ : బ్రిటన్ సొంత గడ్డపై నుంచి సోమవారం అర్ధరాత్రి చేపట్టిన తొలి అంతరిక్ష ప్రయోగం విఫలమైంది. షెడ్యూలు ప్రకారం..న్యూక్వే విమానాశ్రయంలోని కార్న్‌వాల్ స్పేస్‌పోర్టు నుంచి 70 అడుగులు (21 మీ) పొడవున్న ఈ వ్యోమనౌకను ప్రత్యేకమైన వర్జిన్ ఆర్బిట్ అట్లాంటిక్ బోయింగ్ 747 విమానం సాయంతో 10,000 మీటర్ల ఎత్తుకు తీసుకెళ్లి అక్కడి నుంచి దాని ఇంజిన్లను మండించి అంతరిక్షంలోకి పంపాలని నిర్ణయించారు. అనుకున్నట్టే తొలుత ఈ రాకెట్‌ను బోయింగ్ విమానంపై 10,000 మీటర్లకు చేర్చారు. అక్కడ రాకెట్ ఇంజిన్లను మండించారు. కానీ, అసాధారణమైన సాంకేతిక సమస్యలు ఎదురుకావడంతో ఈ రాకెట్ భూకక్ష్యలోకి చేరుకోలేదు. రాకెట్ పైభాగంలో సమస్య తలెత్తినట్లు తెలుస్తోంది. దీనిపై వర్జిన్ ఆర్బిట్ సహా, పలు ప్రభుత్వ విభాగాలు దర్యాప్తు జరపనున్నాయి. మరో వైపు వర్జిన్ అట్లాంటిక్ బోయింగ్ విమానం సురక్షితంగా బేస్‌కు చేరుకొంది. ఈ రాకెట్‌లో తొమ్మిది ఉపగ్రహాలు ఉన్నట్లు ది గార్డియన్ పత్రిక పేర్కొంది. ఈ కార్యక్రమానికి అధిపతిగా వ్యవహరిస్తున్న మెల్లీసా థోర్పే మాట్లాడుతూ “ఇది నిజంగా భావోద్వేగమైన సమయం. మేము చాలా కష్టపడ్డాం. ఇది నిజంగా నిరాశపర్చింది. అంతరిక్షం కఠినంగా ఉంటుంది. ఈ విషయం మాకు తెలుసు” అని పేర్కొన్నారు. తమ ప్రణాళిక ప్రకారం విమానం నుంచి రాకెట్‌ను విజయవంతంగా జారవిడిచామన్నారు. అతి త్వరలోనే మరో ప్రయోగం చేపడతామని వెల్లడించారు. రాకెట్ శకలాలు ఎక్కడ పడ్డాయన్న విషయాన్ని మాత్రం అధికారులు వెల్లడించలేదు. రాకెట్‌కు బీమా చేయించడంతో తయారీదారులు, ప్రయోగ నిర్వాహకులకు పరిహార సొమ్ము లభించనుంది. బ్రిటన్‌కు తన సొంత గడ్డ మీద ఇదే తొలి రాకెట్ ప్రయోగం కావడం విశేషం. ఇది వరకు బ్రిటన్ కొన్ని ఉపగ్రహాలను వినువీధిలోకి పంపినా..అవన్నీ కూడా ఇతర దేశాల ద్వారా పంపినవే. సొంతగడ్డపై జరుగుతున్న తొలి రాకెట్ ప్రయోగాన్ని 'స్టార్ట్ మీ అప్' ప్రత్యేక కార్యక్రమం ద్వారా వీక్షించిన ప్రజలంతా ప్రయోగం విఫలం కావడంతో తీవ్ర నిరాశ చెందారు.

పెరులో వెల్లువెత్తుతున్న ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు

- 17 మంది మృతి

లిమా : ఆగ్నేయ పెరూలోని జులియాకా విమానాశ్రయం సమీపంలో సోమవారం జరిగిన ఘర్షణల్లో సుమారు 17 మంది మరణించారు. పెరూ అధ్యక్షుడు డినా బోలువార్టే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనకారులు విమానాశ్రయంలోకి ప్రవేశించేందుకు యత్నించారు. అక్కడి అధికారులు వారిని అడ్డుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కాల్పుల్లో 17 మంది మరణించగా, 64 మందికి గాయాలైనట్లు స్థానిక అధికారిక కార్యాలయం తెలిపింది. మాజీ అధ్యక్షుడు పెడ్రో కాస్టిల్లో అరెస్ట్ అనంతరం గతేడాది డిసెంబర్ నుండి దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. తిరుగుబాటు ఆరోపణలపై కాస్టిల్లో 18నెలల ముందస్తు నిర్బంధంలో ఉన్నారు. ఈ ఆరోపణలను కాస్టెల్లో తిరస్కరిస్తున్నారు. ముందస్తు ఎన్నికలు జరపాలని, కాస్టిల్లోను విడుదల చేయాలని, నూతన అధ్యక్షుడు డినా బోలువార్టే రాజీనామా చేయాలంటూ నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు. బొలివియా సరిహద్దులోని పునో ప్రాంతంలోఉన్న జూలియాకా ప్రభుత్వ నిరసనలకు కేంద్రంగా మారింది. జనవరి4న భారీ సమ్మె జరిగింది.

LEFTCOLUMN

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపి - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం పూర్వపు ఆంధ్రాబ్యాంక్ / కార్పొరేషన్ బ్యాంక్ ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇప్పుడు ఈ ఖాతాలు అస్సెట్‌ని రికవరీ బ్రాంచి, విజయవాడ కు బదలాయించబడినది, అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం **"ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన **బకాయి మొత్తము** కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ వారిచే** ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 25-01-2023**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. **బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేదీ, రిజర్వు ధర, ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.**

1) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) శ్రీ ధనేకుల రామకాళేశ్వరరావు, తండ్రి : ధనేకుల కోటేశ్వరరావు, డి.నెం. 74-31/1-19/- (కొత్త), 74-121-10 (పాత), శ్రీ కస్తూరి టవర్స్, మొత్తం మొదటి అంతస్తు, దీప్తి హైస్కూల్ రోడ్డు, పటమట, విజయవాడ, కృష్ణా జిల్లా. **2) మిస్ ధనేకుల ఇందిర ప్రియదర్శని,** భర్త : ధనేకుల రామ కాళేశ్వరరావు, డి.నెం. 74-31/1-19/- (కొత్త), 74-121-10 (పాత), శ్రీ కస్తూరి టవర్స్, మొత్తం మొదటి అంతస్తు, దీప్తి హైస్కూల్ రోడ్డు, పటమట, విజయవాడ, కృష్ణా జిల్లా.
బకాయి మొత్తం : ది. 29-06-2022 నాటికి రూ. 52,80,644/- (అక్షరాలా యాభై రెండు లక్షల ఎనభై వేల ఆరు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) మరియు ది. 30-06-2022 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : కృష్ణా జిల్లా, విజయవాడ, పటమట, అశోక్‌నగర్, గద్దె రాంమోహన్‌రావు గారి ఇంటి వెనుక, దీప్తి హైస్కూల్ రోడ్డు, డి.నెం. 74-31-1-19/1, ఆర్.ఎస్.నెం. 221/7 వద్ద మొత్తం 266.20 చ॥గ॥లలోని అవిభక్త మరియు పేర్కొనబడనివాటా 66.55 చ॥గ॥లలో కస్తూరి టవర్స్ నందు మొదటి అంతస్తు మొత్తం. **ఆస్తికి హద్దులు : ఉత్తరం :** కాజా సీతారామణమ్మ గారి ఆస్తి, **దక్షిణం :** ముమ్మినేని వినయ్‌కుమార్ గారి ఆస్తి, **తూర్పు :** రోడ్డు, **పడమర :** గద్దె అనురాధ గారి ఆస్తి, **ఫ్లాట్‌కి హద్దులు : ఉత్తరం :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **తూర్పు :** లిఫ్ట్ మరియు కామన్ కారిడార్, **పడమర :** మెట్లు మరియు కామన్ కారిడార్ **(సేల్ డీడ్ నెం. 87/2018, తేది : 03/01/2018, ఎస్.ఆర్.ఓ. పటమట, కృష్ణా జిల్లా)**

రిజర్వు ధర : రూ. 39,50,000/- ధరావత్తు : రూ. 3,95,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 5,000/-

2) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మెస్సర్స్ ది హిందూస్తాన్ ఆటోమొబైల్స్, మేనేజింగ్ పార్టనర్ కమ్ వర్కింగ్ పార్టనర్, శ్రీ సురేంద్రసింగ్ సుహాని & శ్రీమతి తారంజిత్ కౌర్ సుహాని, ప్లాట్ నెం. 127, బ్లాక్ నెం. సి-4, కామినేని హాస్పిటల్ రోడ్డు, కొత్త ఆటోనగర్,కానూరు, విజయవాడ-520007. **2) శ్రీ సురేంద్రసింగ్ సాహెబ్** (మేనేజింగ్ కమ్ వర్కింగ్ పార్టనర్), తండ్రి : సర్దార్ సింగ్ సహాని, ప్లాట్ నెం. 69, గురునానక్ కాలనీ, విజయవాడ - 520007. **3) శ్రీమతి తారంజిత్ కౌర్ సుహాని,** (మేనేజింగ్ కమ్ వర్కింగ్ పార్టనర్), భర్త : సురేంద్రసింగ్ సహాని, ప్లాట్ నెం. 69, గురునానక్ కాలనీ, విజయవాడ - 520007.
బకాయి మొత్తం : ది. 31-03-2021 నాటికి రూ. 11,57,93,388.89/- (అక్షరాలా పదకొండు కోట్ల యాభై ఏడు లక్షల తొంభై మూడు వేల మూడు వందల ఎనభై ఎనిమిది రూపాయల ఎనభై తొమ్మిది పైసలు మాత్రమే) మరియు ది. 01-04-2021 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : శ్రీ సురేంద్రసింగ్ సహాని గారి పేరిట కృష్ణా జిల్లా, ఉంగుటూరు మండలం, ఆత్కూరు గ్రామం & పంచాయితీ, ఆర్.ఎస్.నెం. 3/11 వద్ద ఎకరా 3.88 సెంట్ల విస్తీర్ణంలోని వ్యవసాయేతర భూమికి **హద్దులు : తూర్పు :** రోడ్డు, **దక్షిణం :** రోడ్డు, **పడమర :** డీడ్ ప్రకారం కాజా కమల్ గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం :** రోడ్డు.

రిజర్వు ధర : రూ. 10,61,71,000/- ధరావత్తు : రూ. 1,06,17,100/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

3) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మెస్సర్స్ లీలా అమృత కాటన్స్, ప్రొ॥ శ్రీ మదన వెంకటప్పారెడ్డి, డి. నెం. 8-215-9/2, అనంతవరప్పాడు రోడ్డు, ఏటుకూరు, గుంటూరు - 522017. **2) ప్రొప్రయిటర్ : శ్రీ మదన వెంకటప్పారెడ్డి,** హెచ్.నెం. 4-22-68, కొరిటిపాడు, చైతన్యపురి, 2వ లైన్, గుంటూరు - 522007. **3) శ్రీ కంది సంజీవరెడ్డి,** తండ్రి : సుబ్బారెడ్డి, డి.నెం. 21ఎ, రామాలయం దగ్గర, రెడ్డిపాలెం, గుంటూరు - 522509. **4) శ్రీమతి మదన మల్లేశ్వరి,** డి.నెం. 4-22-68, కొరిటిపాడు, చైతన్యపురి, 2వ లైన్, గుంటూరు - 522007.
బకాయి మొత్తం : ది. 30-07-2021 నాటికి రూ. 1,29,30,730/- (అక్షరాలా ఒక కోటి ఇరవై తొమ్మిది లక్షల ముప్పై వేల ఏడు వందల ముప్పై రూపాయలు మాత్రమే) మరియు ది. 31-07-2021 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : ఆస్తి నెం. 1 : శ్రీ మదన వెంకటప్పారెడ్డి, తండ్రి : అంకిరెడ్డి గారి పేరిట గుంటూరు, కొత్త గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్, నల్లపాడు గ్రామ పంచాయితీ ఏరియా, కేంద్రీయ విద్యాలయం దగ్గర, నల్లపాడు మెయిన్ రోడ్డు, దగ్గరి డి.నెం. 3-73/5, డి.నెం. 547, 546/బి, ప్రస్తుత రీ సర్వే నెం. డి.నెం. 547, నల్లపాడు గ్రామం, ప్లాట్ నెం. 1 వద్ద 207.83 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలమునకు **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం. 16, **పడమర :** 24 అ॥ వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం :** మదన మల్లేశ్వరి గారికి చెందిన ప్లాట్ నెం. 2, **దక్షిణం :** ఇతర ప్లాట్

రిజర్వు ధర : రూ. 33,12,000/- ధరావత్తు : రూ. 3,31,200/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 20,000/-

ఆస్తి నెం. 2 : శ్రీ మదన వెంకటప్పారెడ్డి, తండ్రి : అంకిరెడ్డి గారి పేరిట గుంటూరు, కొత్త గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్, నల్లపాడు, రెడ్డి నగర్, దగ్గరి డి.నెం. 3-73/5, నల్లపాడు డి.నెం. 547, 546/బి, శ్రీ శివ గంగ ఇండస్ట్రీస్ వద్ద 207.83 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలమునకు **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం. 13, **పడమర :** 24 అ॥ వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం. 5, **దక్షిణం :** ప్లాట్ నెం. 3

రిజర్వు ధర : రూ. 63,94,000/- ధరావత్తు : రూ. 6,39,400/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 20,000/-

ఆస్తి నెం. 3 : శ్రీ మదన వెంకటప్పారెడ్డి, తండ్రి : అంకిరెడ్డి గారి పేరిట గుంటూరు సిటి, చైతన్యపురి 2వ లైన్, కొరిటిపాడు డోర్ నెం. 4-2-68, డి.నెం. 189/ఎ వద్ద 187.00 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తికి **హద్దులు : తూర్పు :** శ్రీ కాజా వెంకట సుబ్రహ్మణ్యం గారి స్థలము, **పడమర :** 30 అ॥ వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం :** అమృతయ్య గారి స్థలము, **దక్షిణం :** కుర్రి సుబ్బారెడ్డి గారి ఆస్తి.

రిజర్వు ధర : రూ. 1,13,41,000/- ధరావత్తు : రూ. 11,34,100/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 50,000/-

4) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) శ్రీ సూర్యదేవర వెంకట దుర్గా ప్రసాద్, డి.నెం. 1-2-67, 1వ లైన్, 7వ క్రాస్, జెకెసి కాలేజి దగ్గర, జెకెసి నగర్, గుంటూరు, ఎపి-522006 (ఋణగ్రహీత). **2) శ్రీమతి సూర్యదేవర అభయ ప్రధాంబ,** డి.నెం. 1-2-67, 1వ లైన్, 7వ క్రాస్, జెకెసి కాలేజి దగ్గర, జెకెసి నగర్, గుంటూరు, ఎపి-522006 (తనఖాదారు & కో - అప్లికెంట్).
బకాయి మొత్తం : ది. 30-09-2021 నాటికి రూ. 1,46,34,064/- (అక్షరాలా ఒక కోటి నలభై ఆరు లక్షల ముప్పై నాలుగు వేల అరవై నాలుగు రూపాయలు మాత్రమే) మరియు ది. 01-10-2021 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : గుంటూరు, ఎస్‌విఎన్ కాలనీ, 4వ లైన్, డి.నెం. 240/9, డి.నెం. 1-2-67/ఎ (పాత), 3-4-464 (కొత్త) శ్రీ గాయత్రి నివాస్ అపార్ట్‌మెంట్స్ దగ్గర 550 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ నివాస భూమి కి **హద్దులు : తూర్పు :** కె. రాంబాబు, వేణుగోపాల్‌రెడ్డి మొ॥ వారికి చెందిన ఆస్తి - 90 అ॥, **పడమర :** పోపూరి తులశమ్మ గారికి చెందిన గోడ - 90.00 అ॥, **ఉత్తరం :** ఓ.సాంబిరెడ్డి, ఓ. జనార్ధనరెడ్డి మొ॥ వార్లకు చెందిన ఆస్తి - 55 అ॥, **దక్షిణం :** 40 అ॥ వెడల్పుగల రోడ్డు.

రిజర్వు ధర : రూ. 1,98,00,000/- ధరావత్తు : రూ. 19,80,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 50,000/-

5) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర కాటన్ జిన్నింగ్ మిల్, ప్రొ॥ మొవ్వా రాధాకృష్ణ, 8/215/4/ఎ, కేరాఫ్ : అంజని కాటన్ ప్రై.లి., అనంతవరప్పాడు రోడ్డు, ఏటుకూరు, గుంటూరు - 522017. **2) శ్రీ మొవ్వా రాధాకృష్ణ,** తండ్రి : యం. భుజంగరావు, డి.నెం. 10-64-13, వేర్ హౌస్ రోడ్డు, చెంచుపేట, తెనాలి. **హామీదారులు : 1) శ్రీ కొండవీటి శ్రీనివాసరావు,** తండ్రి : చిన్నరాజారావు, ఫ్లాట్ నెం. 401, ఎస్‌విఆర్ మైసోనెట్, 4/2, చంద్రమౌళినగర్, గుంటూరు. **2) శ్రీ చోడవం పాండు రంగారావు,** తండ్రి : నారాయణరావు, 11-4-646/బి/101, ఫ్లాట్ నెం. 101, రాశి హిల్స్ వ్యూ అపార్ట్‌మెంట్స్, ఎసి గార్డ్స్, పిటిఐ బిల్డింగ్ ఎదురుగా, రెడ్ హిల్స్, ఖైరతాబాద్, హైదరాబాద్, తెలంగాణ - 500004. **3) శ్రీమతి చోడవం విజయలక్ష్మి,** భర్త : పాండు రంగారావు, 11-4-646/బి/101, ఫ్లాట్ నెం. 101, రాశి హిల్స్ వ్యూ అపార్ట్‌మెంట్స్, ఎసి గార్డ్స్, పిటిఐ బిల్డింగ్ ఎదురుగా, రెడ్ హిల్స్, ఖైరతాబాద్, హైదరాబాద్, తెలంగాణ - 500004.
బకాయి మొత్తం : ది. 02-02-2022 నాటికి రూ. 5,36,09,966.25/- (అక్షరాలా ఐదు కోట్ల ముప్పై ఆరు లక్షల తొమ్మిది వేల తొమ్మిది వందల అరవై ఆరు రూపాయల ఇరవై ఐదు పైసలు మాత్రమే) మరియు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : ఐటమ్ నెం. 1 : శ్రీమతి సి. విజయలక్ష్మి గారి పేరిట గుంటూరు జిల్లా, గుంటూరు జిల్లా ప్రజా పరిషత్, మంగళగిరి సబ్ డిస్ట్రిక్ట్, తాడేపల్లి మండలం, వడ్డేశ్వర పంచాయితీ, వడ్డేశ్వరం గ్రామం, డి.నెం. 8-2-బి, ప్లాట్ నెం. 14 వద్ద 339.00 చ॥గ॥లు లేదా 282.977 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలము. **హద్దులు : తూర్పు :** 24 అ॥ వెడల్పు గల జాయింట్ రోడ్డు, **పడమర :** బి. రవి గారికి చెందిన ప్లాట్ నెం. 7 ఆస్తి, **ఉత్తరం :** సీతారామారావు గారికి చెందిన ప్లాట్ నెం. 13 ఆస్తి, **దక్షిణం :** విక్రేతలకు చెందిన ఆస్తి.

రిజర్వు ధర : రూ. 38,50,000/- ధరావత్తు : రూ. 3,85,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 20,000/-

ఐటమ్ నెం. 2 : శ్రీ మొవ్వా రాధాకృష్ణ గారి పేరిట కృష్ణా జిల్లా, గుడివాడ సబ్ డిస్ట్రిక్ట్, పెదపారుపూడి గ్రామ పంచాయితీ ఏరియా పెదపారుపూడి గ్రామ రీ సర్వే నెం. 210/5, అసెస్‌మెంట్ నెం. 563, పెదపారుపూడి గ్రామ డి.నెం. 1-45ఎ, 605.00 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి ఆర్‌సిసి డాబా ఇల్లు. **హద్దులు : తూర్పు :** పునుకొల్లు అర్జునరావు గారి స్థలము, **పడమర :** అల్లూరి నాగరత్నం గారి స్థలము. **ఉత్తరం :** పునుకొల్లు రాజారావు గారి స్థలము. **దక్షిణం :** పంచాయితీ బజారుకి ప్రక్కనగల పోరంబోకు స్థలము. పై సరిహద్దుల మధ్య 605.0 చ॥గ॥లు లేదా 505.84 చ॥మీ॥ విస్తీర్ణంలోని స్థలము అందలి రెండు ఆర్‌సిసి డాబా ఇల్లు మరియు మొత్తం ఇతర సౌకర్యాలతో సహా.

రిజర్వు ధర : రూ. 58,90,000/- ధరావత్తు : రూ. 5,89,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 20,000/-

ఐటమ్ నెం. 3 : శ్రీ మొవ్వా రాధాకృష్ణ గారి పేరిట గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, చిన్న పలకలూరు గ్రామ శివారు, మల్లవరం గ్రామ పంచాయితీ ఏరియా చిన్న పలకలూరు గ్రామం డి.నెం. 191/ఎ వద్ద ఎకరా 2.80 సెంట్ల భూమి దానిని ప్లాట్ వేయగా ప్లాట్ నెం. 9 కి చెందిన 1374.83 చ॥గ॥ల విస్తీర్ణంలోని భూమి. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం. 10 దాత ద్వారా విరాళానికి బహుమతిగా ఇవ్వబడినది, **పడమర :** 60 అ॥ వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** 30 అ॥ వెడల్పు రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం. 6 ఆస్తి. పై సరిహద్దుల మధ్య 1374.83 చ॥గ॥లు లేదా 1149.53 చ॥మీ॥ల స్థలము మాత్రమే.

రిజర్వు ధర : రూ. 22,80,000/- ధరావత్తు : రూ. 2,28,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 20,000/-

ఐటమ్ నెం. 4 : శ్రీ మొవ్వా రాధాకృష్ణ గారి పేరిట గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, చిన్న పలకలూరు గ్రామ శివారు, మల్లవరం గ్రామ పంచాయితీ ఏరియా చిన్న పలకలూరు గ్రామం డి.నెం. 191/ఎ వద్ద ఎకరా 2.80 సెంట్ల భూమి దానిని ప్లాట్ వేయగా ప్లాట్ నెం. 7 & 8 కి చెందిన 1865.13 చ॥గ॥ల విస్తీర్ణంలోని భూమి. **ప్లాట్ నెం. 8 : హద్దులు : తూర్పు :** 30 అ॥ వెడల్పు రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం. 7 ఆస్తి, **ఉత్తరం :** ప్లాట్ నెం. 7 ఆస్తి, **దక్షిణం :** ప్లాట్ నెం. 3 ఆస్తి. **పై సరిహద్దుల మధ్య 676.97 చ॥గ॥లు లేదా 566.03 చ॥మీ॥ల స్థలము మాత్రమే. ప్లాట్ నెం. 7 : హద్దులు : తూర్పు :** 30 అ॥ వెడల్పు రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం. 6 ఆస్తి, **ఉత్తరం :** ప్లాట్ నెం. 11 & 12 కి చెందిన ఆస్తి, **దక్షిణం :** ప్లాట్ నెం. 8 ఆస్తి, **మరలా తూర్పు :** ప్లాట్ నెం. 8 ఆస్తి, **మరలా దక్షిణం :** ప్లాట్ నెం. 3 ఆస్తి. **మొత్తం 676.97 + 1188.16 = 1865.13 చ॥గ॥లు లేదా 1559.48 చ॥మీ॥ల స్థలం.**

రిజర్వు ధర : రూ. 30,40,000/- ధరావత్తు : రూ. 3,04,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 20,000/-

6) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మెస్సర్స్ శ్రీ కార్తికేయ ఎంటర్‌ప్రైజెస్, ప్రొ॥ శ్రీ వీరభద్ర నరేంద్రరెడ్డి, డోర్ నెం. 60-14-8, రోడ్డు నెం. 4, ఎస్‌బిఐ కాలనీ, సిద్ధార్ధనగర్, మొఘల్‌రాజపురం, విజయవాడ, కృష్ణా జిల్లా - 520010. **హామీదారు : శ్రీమతి వీరభద్రనవ్య,** భర్త : వీరభద్ర నరేంద్రరెడ్డి, డోర్ నెం. 60-14-8, రోడ్డు నెం. 4, ఎస్‌బిఐ కాలనీ, సిద్ధార్ధనగర్, మొఘల్‌రాజపురం, విజయవాడ, కృష్ణా జిల్లా - 520010.
బకాయి మొత్తం : ది. 24-01-2022 నాటికి రూ. 2,27,67,885/- (అక్షరాలా రెండు కోట్ల ఇరవై ఏడు లక్షల అరవై ఏడు వేల ఎనిమిది వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే) మరియు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : ఆస్తి నెం. 1 : శ్రీ వీరభద్ర నరేంద్రరెడ్డి, తండ్రి : వి లక్ష్మారెడ్డి గారి పేరిట గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, నవులూరు గ్రామ పంచాయితీ, నవులూరు గ్రామం, ఏ.పి. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎదురుగా, డోర్ నెం. 814/1, దగ్గరి డోర్ నెం. 4-226, ప్లాట్ నెం. 21 నందు 291.60 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ నివాస స్థలము. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం. 20కి చెందిన స్థలము, **పడమర :** 24 అ॥ వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** జి. నాగమ్మ గారి స్థలము, **దక్షిణం :** ప్లాట్ నెం. 18కి చెందిన ఆస్తి, **(రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 14442/2014, తేది : 18-12-2014, ఎస్.ఆర్.ఓ. మంగళగిరి)**

రిజర్వు ధర : రూ. 40,79,000/- ధరావత్తు : రూ. 4,79,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 5,000/-

ఆస్తి నెం. 2 : శ్రీ వీరభద్ర నరేంద్రరెడ్డి, తండ్రి : వి లక్ష్మారెడ్డి గారి పేరిట గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, కాజా గ్రామ పంచాయితీ, కాజా గ్రామం, చెరువ దగ్గర, ఎల్.పి. నెం. 5/1994, దగ్గరి డోర్ నెం. 9-15, ప్లాట్ నెం. 96 వద్ద 266.5 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ నివాస స్థలము. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం. 80కి చెందిన స్థలము, **పడమర :** 33 అ॥ వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** డి. శ్రీవిద్య గారి ఆస్తి (ప్లాట్ నెం. 97) **దక్షిణం :** ఎ. మధులత గారి ఆస్తి (ప్లాట్ నెం. 95) **(రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 2334/2014, తేది : 04-04-2014, ఎస్.ఆర్.ఓ. పెదకాకాని)**

రిజర్వు ధర : రూ. 19,19,000/- ధరావత్తు : రూ. 1,91,900/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 5,000/-

7) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మెస్సర్స్ వంశధార కాటన్ ఇండస్ట్రీస్, జానపాడు రోడ్డు, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి - 522413. 2) శ్రీ సొంఠినేని వెంకటేశ్వరరావు, (మేనేజింగ్ పార్టనర్), తండ్రి : పేరయ్య, డి.నెం. 7-213/ఎ, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి. 3) శ్రీ చింతలపూడి పూర్ణచంద్రరావు (పార్టనర్), తండ్రి : పేరయ్య, డి.నెం. 7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి. 4) శ్రీ సొంఠినేని నవీన్ చౌదరి (పార్టనర్), తండ్రి : వెంకటేశ్వరరావు, డి.నెం. 7-213/ఎ, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి. 5) శ్రీమతి శొంఠినేని లక్ష్మి (పార్టనర్) భర్త : వెంకటేశ్వరరావు, డి.నెం. 7-213/ఎ, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి. 6) శ్రీమతి గుడె రాజేశ్వరి (పార్టనర్), భర్త : సాంబశివరావు, డి.నెం. 7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి- 7) శ్రీ యార్లగడ్డ అనిల్ కుమార్ (పార్టనర్), తండ్రి : దశరధరామయ్య, డి.నెం. 7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి. 8) శ్రీమతి చింతలపూడి మంగమ్మ (పార్టనర్) భర్త : పూర్ణచంద్రరావు, డి.నెం. 7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి.
బకాయి మొత్తం : ది. 19-11-2021 నాటికి రూ. 11,36,80,359.99/- (అక్షరాలా పదకొండు కోట్ల ముప్పై ఆరు లక్షల ఎనభై వేల మూడు వందల యాభై తొమ్మిది రూపాయల తొంభై తొమ్మిది పైసలు) మరియు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : ఆస్తి నెం. 1 : శ్రీ శొంఠినేని వెంకటేశ్వరరావు, తండ్రి : పేరయ్య మరియు శ్రీ చింతలపూడి పూర్ణచంద్రరావు, తండ్రి : పేరయ్య గార్ల పేరిట పిడుగురాళ్ళ, అశ్వని థియేటర్ దగ్గర, పిడుగురాళ్ళ రెవిన్యూ గ్రామం, సర్వే నెం. 520/బి1 వద్ద 1544.28 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. (సేల్ డీడ్ నెం. 542/2008) **మొత్తం ఆస్తికి హద్దులు : ఐటమ్ నెం. 1 : 1344.72 చ॥గ॥ల స్థలమునకు హద్దులు : తూర్పు :** క్రోసూరు వెంకట సుబ్బారావు గారి ఇంటిస్థలము 117.6 అ॥, **దక్షిణం :** 103 అ॥ బజారు, **పడమర :** 2వ మరియు 3వ ఐటమ్ కి చెందిన ఆస్తి, **ఉత్తరం :** 103 అ॥ బెల్లంకొండ డొంక. **ఐటమ్ నెం. 2 : 190.22 చ॥గ॥ల స్థలమునకు హద్దులు : తూర్పు :** ఐటమ్ నెం. 1కి చెందిన 107 అ॥ ఆస్తి, **దక్షిణం :** 16 అ॥ బజారు, **పడమర :** 107 అ॥ బజారు, **ఉత్తరం :** ఐటమ్ నెం. 3కి చెందిన 16 అ॥ ఆస్తి. **ఐటమ్ నెం. 3 : 9.33 చ॥గ॥ల స్థలమునకు హద్దులు : తూర్పు :** ఐటమ్ నెం. 1కి చెందిన 10.6 అ॥ ఆస్తి, **దక్షిణం :** ఐటమ్ నెం. 2కి చెందిన 16 అ॥ ఆస్తి, **పడమర :** హద్దులు లేవు. **ఉత్తరం :** 18 అ॥ వెడల్పు గల బెల్లంకొండ డొంక

రిజర్వు ధర : రూ. 3,80,00,000/- ధరావత్తు : రూ. 38,00,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 1,00,000/-

ఆస్తి నెం. 2 : శ్రీ శొంఠినేని వెంకటేశ్వరరావు, తండ్రి : పేరయ్య మరియు శ్రీ చింతలపూడి పూర్ణచంద్రరావు, తండ్రి : పేరయ్య గార్ల పేరిట పిడుగురాళ్ళ, గంగ మహల్ ఏరియా, పిడుగురాళ్ళ రెవిన్యూ గ్రామం, సర్వే నెం. 416/ఎ వద్ద 253.50 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. (సేల్ డీడ్ నెం. 3083/2012) **మొత్తం ఆస్తికి హద్దులు : తూర్పు :** మున్సిపల్ బజారు, **దక్షిణం :** బెల్లంకొండ రమణమ్మ గారి ఇంటి ఆస్తి, **పడమర :** గంగమహల్ ఆస్తి, **ఉత్తరం :** గవర్నమెంట్ బజారు.

రిజర్వు ధర : రూ. 86,00,000/- ధరావత్తు : రూ. 8,60,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 50,000/-

8) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మెస్సర్స్ క్యాబ్ ఇండియా పేపర్ మిల్స్ ప్రై.లి. మేనేజింగ్ డైరెక్టర్ : శ్రీ పిన్నమనేని హరీష్, ఫ్లాట్ నెం. 13, వసుదేవ గార్డెన్స్, వినుకొండ రోడ్డు, నర్సరావుపేట, గుంటూరు జిల్లా - 522601. **2) శ్రీ పిన్నమనేని హరీష్ (మేనేజింగ్ డైరెక్టర్),** తండ్రి : రవి కిషోర్, ఫ్లాట్ నెం. 301, విద్యా విహార్ అపార్ట్‌మెంట్స్, ప్రకాష్ నగర్, నర్సరావుపేట-522601. **3) శ్రీ కోట పోతురాజు (డైరెక్టర్),** తండ్రి : రామయ్య, హెచ్.నెం. 5-68, చవిటిపాలెం, సంతమాగులూరు మండలం, ప్రకాశం జిల్లా, ఎపి-523302. **4) శ్రీ యం. లక్ష్మణకుమార్ (డైరెక్టర్),** తండ్రి : రామారావు, డి.నెం. 4-3-19, కోటప్పకొండ రోడ్డు, రవీంద్ర నగర్ దగ్గర, నర్సరావుపేట - 522601. **5) శ్రీ మోటుకూరి రామారావు,** తండ్రి : ఆంజనేయులు, హెచ్.నెం. 4-319, కోటప్పకొండ రోడ్డు, రవీంద్ర నగర్ దగ్గర, నర్సరావుపేట, గుంటూరు, ఎపి - 522607. **6) శ్రీమతి మరాసు హరిత,** భర్త: పిన్నమనేని హరీష్, ఫ్లాట్‌నెం. 301, విద్యా విహార్ అపార్ట్‌మెంట్స్, ప్రకాశ్ నగర్, నర్సరావుపేట - 522601 (హామీదారులు / తనఖాదారులు).
బకాయి మొత్తం : ది. 01-04-2021 నాటికి రూ. 22,68,86,739.76/- (అక్షరాలా ఇరవై రెండు కోట్ల అరవై ఎనిమిది లక్షల ఎనభై ఆరు వేల ఏడు వందల ముప్పై తొమ్మిది రూపాయల డెబ్భై ఆరు పైసలు మాత్రమే) మరియు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : ఐటమ్ నెం. 1 : గుంటూరు జిల్లా, నర్సరావుపేట మండలం, కొండకరువు గ్రామం, డాక్యుమెంట్ నెం. 1840/2015, తేది : 03-02-2015) : శ్రీ కోట పోతురాజు, తండ్రి : రామయ్య గారి పేరిట గుంటూరు జిల్లా, నర్సరావుపేట మండలం, కొండకరువు గ్రామం, డోర్ నెం. 316-2 వద్ద విష్ణు ప్రియ గార్డెన్స్ నందు మొత్తం 947.88 చ॥గ॥ల విస్తీర్ణంలోని నివాస భూమి. ప్లాట్ నెం. 24 (429 చ॥గ॥), ప్లాట్ నెం. 15 (260.75 చ॥గ॥) మరియు ప్లాట్ నెం. 16 (258.13 చ॥గ॥లు). **ప్లాట్ నెం. 24 హద్దులు : తూర్పు :** కార్యనిర్వహకుని మిగిలిన భూమి, **దక్షిణం :** ప్లాట్ నెం. 23 స్థలము, **పడమర :** బి. శ్రీనివాసరావు, **ఉత్తరం :** కె. కొండ నుండి సిపిటి రోడ్డు, **ప్లాట్ నెం. 15 హద్దులు : తూర్పు :** వెంకటేశ్వర్లు భూమి, **పడమర :** 30 అ॥ రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం. 14, **ఉత్తరం :** 3వ ఐటమ్, **ప్లాట్ నెం. 16 హద్దులు : తూర్పు :** యం. వెంకటేశ్వర్లు భూమి, **పడమర :** 30 అ॥ రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం. 17, **దక్షిణం :** 2వ ఐటమ్ కి చెందిన ప్లాట్ నెం. 15

రిజర్వు ధర : రూ. 68,25,000/- ధరావత్తు : రూ. 6,82,500/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఐటమ్ నెం. 2 : (ప్రకాశం జిల్లా, నర్సరావుపేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, సంతమాగులూరు గ్రామం, లక్ష్మి శ్రీనివాస గ్రానైట్స్ ఎదురు, డాక్యుమెంట్ నెం. 335/2008, తేది : 11-01-2008) శ్రీ మోతుకూరి లక్ష్మణకుమారి, తండ్రి : రామారావు, కంపెనీ డైరెక్టర్ (వ్యవసాయ భూమినుండి వ్యవసాయేతర భూమిగా మర్పిడి చేసిన ఎల్.నెం. ఐ.ఆర్/ఆర్‌సి.నెం. 236/2013/07, తేది : 21-11-13) గారి పేరిట ప్రకాశం జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సంతమాగులూరు గ్రామం, డి.నెం. 28/ఇ-1బి1 వద్ద ఎకరా 1.25 సెంట్ల విస్తీర్ణంలోని భూమి. **హద్దులు : తూర్పు :** నర్సరావుపేట నుండి వినుకొండ వెళ్ళే రోడ్డు, **పడమర :** జె. వెంకయ్య గారి ఆస్తికొంత వరకు మరియు కాలువ, **ఉత్తరం :** జె. మంగయ్య గారి ఆస్తి, **దక్షిణం :** యం. వెంకయ్య గారి భూమి.

రిజర్వు ధర : రూ. 56,25,000/- ధరావత్తు : రూ. 5,62,500/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఐటమ్ నెం. 3 : (గుంటూరు జిల్లా, నర్సరావుపేట మండలం, కొండకరువు గ్రామం, డాక్యుమెంట్ నెం. 7027/2015, తేది : 15-05-2015) మెస్సర్స్ క్యాబ్ ఇండియా పేపర్ మిల్స్ ప్రై.లి. పేరిట గుంటూరు జిల్లా, నర్సరావుపేట మండలం, కొండకరువు గ్రామ పంచాయితీ, కోటప్ప కొండ గార్డెన్స్, డి.నెంబర్లు : 298/ఎ, 298/బి, 338/ఎ, 300/ఎ, 300/బి, 300/సి, 301/2, ప్లాట్ నెం. 42 & 43 వద్ద 786.66 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఓపెన్ ప్లాట్స్. **తూర్పు :** 33 అ॥ రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం. 41, 44, **పడమర :** 33 అ॥ రోడ్డు, **ఉత్తరం :** 33 అ॥ వెడల్పు రోడ్డు

రిజర్వు ధర : రూ. 53,06,000/- ధరావత్తు : రూ. 5,30,600/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఐటమ్ నెం. 4 : (గుంటూరు జిల్లా, నర్సరావుపేట మండలం, కొండకరువు గ్రామం, డాక్యుమెంట్ నెం. 6657/2016, తేది : 16-05-2016) మెస్సర్స్ క్యాబ్ ఇండియా పేపర్ మిల్స్ ప్రై.లి. పేరిట గుంటూరు జిల్లా, నర్సరావుపేట మండలం, కొండకరువు గ్రామ పంచాయితీ, కోటప్ప కొండ గార్డెన్స్, డి.నెంబర్లు : 298/ఎ, 298/బి, 338/ఎ, 300/ఎ, 300/బి, 300/సి, 301/2, ప్లాట్ నెం. 29 & 30 వద్ద 465.00 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఓపెన్ ప్లాట్స్. **తూర్పు :** ప్లాట్ నెం. 31 & 32, **పడమర :** 33 అ॥ వెడల్పు గల పంచాయితీ రోడ్డు, **ఉత్తరం :** 33 అ॥ రోడ్డు, **దక్షిణం :** 33 అ॥ వెడల్పు రోడ్డు

రిజర్వు ధర : రూ. 31,38,000/- ధరావత్తు : రూ. 3,13,800/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఐటమ్ నెం. 5 : (ప్రకాశం జిల్లా, బల్లికురువ మండలం, అద్దంకి నుండి నార్కెట్‌పల్లి వెళ్ళే హైవే, వైదిన గ్రామం, డాక్యుమెంట్ నెం. 8976/2017, తేది : 18-07-2017) శ్రీ కోట పోతురాజు, తండ్రి : శ్రీ కోట రామయ్య గారి పేరిట ప్రకాశం జిల్లా, బల్లికురువ మండలం, వైదిన పంచాయితీ & గ్రామం, సర్వే నెం. 283/ఎ2 వద్ద ఎకరా 0.94 సెంట్ల విస్తీర్ణంలోని భూమికి హద్దులు : తూర్పు : షేక్ గోపి గారి భూమి, దక్షిణం : కె. అంకమ్మ గారి భూమి, పడమర : ఆర్ & బి రోడ్డు, ఉత్తరం : ఆర్. శివయ్య గారి భూమి.

రిజర్వు ధర : రూ. 21,15,000/- ధరావత్తు : రూ. 2,11,500/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

9) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : శ్రీ జితేంద్ర జైన్, తండ్రి : భుర్మల్ జైన్, డోర్ నెం. 9-76-14, 2వ అంతస్తు, మహేశ్వరి ఎసి ఫ్యామిలీ ధాబా పైన, హిందూ హైస్కూల్ దగ్గర, కొత్తపేట, విజయవాడ-520001 & **శ్రీమతి రిన్‌కల్ జైన్,** భర్త : జితేంద్ర జైన్, డోర్ నెం. 9-76-14, 2వ అంతస్తు, మహేశ్వరి ఎసి ఫ్యామిలీ ధాబా పైన, హిందూ హైస్కూల్ దగ్గర, కొత్తపేట, విజయవాడ- 520001
బకాయి మొత్తం : ది. 31-03-2018 నాటికి రూ. 40,56,002.47/- (అక్షరాలా నలభై లక్షల యాభై ఆరు వేల రెండు రూపాయల నలభై ఏడు పైసలు మాత్రమే) మరియు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : శ్రీ జితేంద్ర జైన్, తండ్రి : భూర్మల్ జైన్ గారి పేరిట విజయవాడ, పటమట, శ్రీ గద్దె రామ్మోహన్ రావు (ఎంఎల్ఏ) గారి ఇంటి వెనుక, దీప్తి హైస్కూల్ రోడ్డు, పాత డి.నెం. 74-21-10, కొత్త డి.నెం. 74-31/1-19/1, ఆర్.ఎస్.నెం. 221/7 నందు శ్రీ కస్తూరి టవర్స్ , రెండవ అంతస్తులోని నివాస ఫ్లాటునకు సంబంధించిన అవిభక్తవాటా 66.55 చ॥గ॥లనకు **హద్దులు : తూర్పు :** రోడ్డు, **దక్షిణం :** శ్రీ ముమ్మనేని వినయ్ కుమార్ గారి ఆస్తి, **పడమర :** శ్రీమతి గద్దె అనూరాధ గారి ఆస్తి, **ఉత్తరం :** శ్రీమతి కాజ సీతారావమ్మ గారి ఆస్తి. నివాస **ఫ్లాట్ నకు హద్దులు : ఉత్తరం :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **తూర్పు :** లిఫ్టు మరియు కామన్ కారిడార్, **పడమర :** మెట్లు మరియు కామన్ కారిడార్

రిజర్వుధర (రూ.) : 36,00,000/- ధరావత్తు ధర (రూ.) : రూ. 3,60,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 5,000/-

10) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మెస్సర్స్ శ్రీ కనకదుర్గ ట్రేడర్స్, ప్రొ॥ ఆలూరి సతీష్ బాబు, ప్లాట్ నెం. 120, ఎలీప్ ఇండస్ట్రియల్ ఎస్టేట్స్, సూరంపల్లి, గన్నవరం మండలం, కృష్ణా జిల్లా - 521212. **2) శ్రీ ఆలూరి సతీష్ బాబు,** తండ్రి : విష్ణు వర్ధనరావు, కాశనపల్లి, అడవినెక్కలం, కృష్ణా జిల్లా, ఎపి - 521212. **3) శ్రీమతి కోడూరు కనకదుర్గ,** భర్త : సత్యనారాయణ, డి.నెం. 48-12-8, రాజేశ్వరి నిలయం, కే హోటల్ ప్రక్కన, రింగ్ రోడ్డు, గుణదల, విజయవాడ - 520004
బకాయి మొత్తం : ది. 31-03-2021 నాటికి రూ. 50,21,481.43/- (అక్షరాలా యాభై లక్షల ఇరవై ఒక్క వేయి నాలుగు వందల ఎనభై ఒక్క రూపాయిల నలభై మూడు పైసలు మాత్రమే)మరియు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : శ్రీమతి కోడూరు కనకదుర్గ, భర్త : సత్యనారాయణ గారి పేరిట కృష్ణా జిల్లా, గుణదల సబ్ రిజిస్ట్రార్, విజయవాడ రూరల్ మండలం, నిడమానూరు పంచాయితీ, డోన్ ఆత్కూరు పంచాయితీ, ఇండస్ట్రియల్ నిమిత్తం జోనల్ డెవలప్‌మెంట్ ప్లాన్ GOMS నెం. 244, యంఎ తేది 07-04-2000 ప్రకారం ఆర్.ఎస్.నెం. 108/1ఇ కి దక్షిణ, పడమర కార్నర్ వైపుకి ఉన్న ఎకరా 0.50 సెంట్ల సెరి మెరక భూమి. **హద్దులు : తూర్పు :** కందియల సాంబశివరావు గారి భూమి, **దక్షిణం :** మార్గం కొంత వరకు హక్కుదారుకి మరియు కొంతమేరకు హక్కుదారి భూమికి చెందుతుంది. **పడమర :** హక్కుదారుని భూమి, **ఉత్తరం :** కడియాల సాంబశివరావు గారి భూమి.

రిజర్వుధర (రూ.) : 2,17,90,000/- ధరావత్తు ధర (రూ.) : రూ. 21,79,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 50,000/-

11) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మెస్సర్స్ కస్తూరి కాటన్ జిన్నింగ్ & ప్రెస్సింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నెం. 5-6-678, జిటి రోడ్డు, ఎన్.హెచ్. 5, గణపవరం గ్రామం, నాదెళ్ళ మండలం, గుంటూరు జిల్లా - 522619. 2) శ్రీ తూబాటి రామారావు, తండ్రి : శ్రీ తూబాటి చిన్నబ్బాయ్, మేనేజింగ్ డైరెక్టర్, డోర్ నెం. 5-678, జిటి రోడ్డు, ఎన్‌హెచ్ 5, గణపవరం గ్రామం, నాదెళ్ళ మండలం, గుంటూరు జిల్లా - 522619. 3) శ్రీ తూబాటి చిన్నబ్బాయ్, డైరెక్టర్ : డోర్ నెం. 5-6-678, జిటి రోడ్డు, ఎన్. హెచ్. 5, గణపవరం గ్రామం, నాదెళ్ళ మండలం, గుంటూరు జిల్లా - 522619. 4) శ్రీమతి తూబాటి కస్తూరి, డోర్ నెం. 5-6-678, జిటి రోడ్డు, ఎన్. హెచ్. 5, గణపవరం గ్రామం, నాదెళ్ళ మండలం, గుంటూరు జిల్లా - 522619. 5) శ్రీమతి కాటూరి విజయలక్ష్మి, భర్త : కాటూరి శ్రీనివాసరావు, డోర్ నెం. 5-55, గణపవరం గ్రామం, నాదెళ్ళ మండలం, గుంటూరు జిల్లా - 522619. 6) శ్రీ ముప్పాళ్ళ కృష్ణారావు, డోర్ నెం. 5-27-3, గణపవరం గ్రామం, నాదెళ్ళ మండలం, గుంటూరు జిల్లా - 522619. 7) శ్రీమతి ముప్పాళ్ళ పద్మావతి పూరఫ్ చిన్నమ్మాయ్, భర్త : కృష్ణారావు, డోర్ నెం. 5-27-3, గణపవరం గ్రామం, నాదెళ్ళ మండలం, గుంటూరు జిల్లా - 522619
బకాయి మొత్తం : ది. 30-03-2021 నాటికి రూ. 16,76,57,218.69/- (అక్షరాలా పదహారు కోట్ల డెబ్భై ఆరు లక్షల యాభై ఏడు వేల రెండు వందల పద్దెనిమిది రూపాయల అరవై తొమ్మిది పైసలు మాత్రమే) మరియు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : ఆస్తి నెం. 1: (ప్లాంట్ మరియు మెషినరీతో సహా) : మెస్సర్స్ కస్తూరి కాటన్ జిన్నింగ్ & ప్రెస్సింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ , గణపవరం పేరిట గుంటూరు జిల్లా, నాదెళ్ళ మండలం, గణపవరం గ్రామం, వీర అసోసియేట్స్ స్పిన్నింగ్ మిల్స్ దగ్గర, ఎన్‌హెచ్ 5 సమీపంలో, గణపవరం గ్రామం, సర్వే నెం. 131ఎ/ఎ, 131-ఎ/బి, 130/సి, 132/7 వద్ద మొత్తం ఎకరా 2.77 సెంట్లు (0.10 + 0.99 + .99 + 1.68) లేదా 13406.80 చ॥గ॥లు అప్రూవ్డ్ ప్లాన్ ప్రకారం 12929.42 చ॥గ॥లు మరియు వాల్యూయేషన్ ప్రకారం 12202.89 చ॥గ॥, మిగిలిన స్థలము 762.53 చ॥గ॥లు ఎన్‌హెచ్ 5 రోడ్డు వెడల్పు కింద (అప్రూవ్ ప్లాన్ ప్రకారం) కింద పోగా అందలి ఎసిసి షీట్ రూఫ్ కాటన్ జిన్నింగ్ & ప్రెస్సింగ్ మిల్, గోడౌన్ మరియు ఆర్‌సిసి రూఫ్ ఆఫీస్ బిల్డింగ్స్, స్టాఫ్ క్వార్టర్స్ మొ॥. ఉన్నవి. **హద్దులు : డి.నెం. 131/ఎ/ఎ, 131/ఎ/బి, 130/సి కి చెందిన ఎకరా 0.99 సెంట్లు. తూర్పు :** చెల్లగుండ్ల సుబ్బయ్య గారి ఆస్తి, **పడమర :** గ్రాండ్ ట్రంక్ రోడ్డు, **ఉత్తరం :** కమ్మ వెంకటరావు, **దక్షిణం :** మెస్సర్స్ వంశి కాటన్ ఇండస్ట్రీస్‌కి చెందిన ఆస్తి. **డి.నెం. 131/ఎ/ఎ, 131/ఎ/బి, 130/సి కి చెందిన ఆస్తి ఎకరా 1.68 సెంట్లు : తూర్పు :** చల్లగుండ్ల సుబ్బయ్య గారి ఆస్తి మరియు డొంక, **పడమర :** గ్రాండ్ ట్రంక్ రోడ్డు, **ఉత్తరం :** కొత్త కోటేశ్వరరావు & ఇతరులకు చెందిన ఆస్తి, **దక్షిణం :** నాదెళ్ళ వెంకటేశ్వరరావు గారి కంపెనీకి చెందిన జాయింట్ గోడ. **హద్దులు : డి.నెం. 132/7కి చెందిన ఆస్తి ఎకరా 0.10 సెంట్లు, తూర్పు :** తిమ్మాపురం డొంక, **పడమర :** మెస్సర్స్ వంశీ కాటన్ ఇండస్ట్రీస్‌కి చెందిన ఆస్తి, **ఉత్తరం :** కుప్పం వీరయ్య విక్రయించిన ఆస్తి, **దక్షిణం :** హద్దులు లేవు.

రిజర్వుధర (రూ.) : 6,31,73,500/- ధరావత్తు ధర (రూ.) : రూ. 63,17,350/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 6,31,735/-

ఐటమ్ నెం. 2 : శ్రీమతి తూబాటి కస్తూరి, మదర్ ఆఫ్ మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ తూబాటి రామారావు గారి పేరిట గుంటూరు జిల్లా, నాదెళ్ళ మండలం, గణపవరం గ్రామం, హైస్కూల్ రోడ్డు, వెటర్నరీ హాస్పిటల్ దగ్గర, గణపవరం గ్రామ డి.నెం. 182 వద్ద 14.50 సెంట్లు లేదా 701.80 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఇంటి స్థలము అందలి ఆర్‌సిసి రూఫ్ పాత బిల్డింగ్ (అప్రూవల్ ప్లాన్ నిర్మాణంతో కాకుండా, సైటు వాల్యూషన్ కొరకు మాత్రమే) (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 4401/1974, తేది : 29-08-1947) **హద్దులు : తూర్పు :** బజారు - 64 1/2 లింకులు, **పడమర :** సర్కారు డొంక - 65 1/2 లింకులు, **ఉత్తరం :** జట్టి నాగేశ్వరరావు & ఇతరులకు చెందిన ఆస్తి - 226 లింకులు, **దక్షిణం :** చివుకుల సూర్యనారాయణ కి చెందిన ఆస్తి - 224 లింకులు.

రిజర్వు ధర : రూ. 66,47,000/- ధరావత్తు : రూ. 6,64,700/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 66,470/-

ఐటమ్ నెం. 3 : శ్రీమతి ముప్పాళ్ళ పద్మావతి పూరఫ్ చిన్నమ్మాయ్, భర్త : కృష్ణారావు గారి పేరిట గుంటూరు జిల్లా, నాదెళ్ళ మండలం, గణపవరం గ్రామం, హైస్కూల్ రోడ్డు, సర్వే నెం. 217, దగ్గరి డోర్ నెం. 5-9 వద్ద 278 చ॥గ॥ల ఆస్తి అందలి గ్రౌండ్ / ఫస్ట్ ఫ్లోర్ (ప్లింత్ ఏరియా 1390 చ॥అ॥ ఒక్కొక్కటి) నివాస బిల్డింగ్ నిర్మించి ఉన్నది. **హద్దులు : తూర్పు :** హైస్కూల్ రోడ్డు - 50 లింకులు, **పడమర :** గల్లీ బజారు - 46 లింకులు, **ఉత్తరం :** తూబాటి శివరామకృష్ణ గారి ఆస్తి - 125 లింకులు, **దక్షిణం :** వలేటి సింగయ్య గారి ఆస్తి - 145 లింకులు, (గిఫ్ట్ డీడ్ నెం. 8557/2009, తేది : 24-12-2009 & సేల్ డీడ్ నెం. 3457/2000, తేది : 04-10-2000)

రిజర్వు ధర : రూ. 53,56,000/- ధరావత్తు : రూ. 5,35,600/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 53,560/-

12) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) శ్రీ ఉయ్యూరు శ్రీనివాసరెడ్డి, తండ్రి : శ్రీ ఉయ్యూరు పెద వెంకటరెడ్డి, డి.నెం. 16-147, నంబూరు గ్రామం, పెదకాకాని మండలం, గుంటూరు, ఎపి - 522503. హామీదారులు : 1) శ్రీ ఈమని శివనాగిరెడ్డి, తండ్రి : ఇ. భూషిరెడ్డి, డి.నెం. 1-5-564, కొత్త మారుతి నగర్, రోడ్డు నెం. 3, కొత్తపేట, సరూర్ నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ - 505526. 2) శ్రీ ఈమని శివనాగిరెడ్డి, తండ్రి : ఈ. భూషిరెడ్డి, హెచ్.నెం. 32-6-2ఎ, 1వ ఫ్లోర్, మధు గార్డెన్స్, మొఘల్‌రాజపురం, విజయవాడ - 520010
బకాయి మొత్తం : ది. 28-02-2021 నాటికి రూ. 2,29,50,737/- (అక్షరాలా రెండు కోట్ల ఇరవై తొమ్మిది లక్షల యాభై వేల ఏడు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే) మరియు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : సెక్యూరిటీ **డాక్యుమెంట్ నెం. 3222/1998, తేది : 23-06-1997, ఎస్.ఆర్.ఓ. తెనాలి, గుంటూరు జిల్లా.** శ్రీ ఉయ్యూరు శ్రీనివాసరెడ్డి గారి పేరిట గుంటూరు జిల్లా, గుంటూరు, ఆర్.ఎస్.నెం. 613/3, పైపుల వీధి, సబ్‌బే ఎదురుగా, నేషనల్ హైవే & పైపుల రోడ్డు కార్నర్‌కి దగ్గర, ఎన్‌టిఆర్ మానస సరోవరానికి దక్షిణాన ఎకరా 0.50 సెంట్ల విస్తీర్ణంలోని ఖాళీ నివాస స్థలమునకు **హద్దులు : తూర్పు :** గోపి నరసింహారావు గారి భూమి, **దక్షిణం :** కోట కోటేశ్వరరావు గారి భూమి, **పడమర :** భీమవరపు జ్యోతి గారికి చెందిన భూమి, **ఉత్తరం :** వాహనాలు వెళ్ళుటకు వచ్చుటకు దారి.

రిజర్వు ధర : రూ. 1,07,00,000/- ధరావత్తు : రూ. 10,70,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 50,000/-

13) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మెస్సర్స్ వంశధార జిన్నింగ్ & ప్రెస్సింగ్ ఇండస్ట్రీస్, సర్వే నెం. 665/1బి, 668/1, అద్దంకి - నార్కెట్‌పల్లి ఇంటర్‌స్టేట్ హైవే దగ్గర, కామేపల్లి (గ్రామం), పిడుగురాళ్ళ మండలం, గుంటూరు జిల్లా, ఎపి. 2) శ్రీ సొంఠినేని వెంకటేశ్వరరావు, (మేనేజింగ్ పార్టనర్), తండ్రి : పేరయ్య, డి.నెం. 7-213/ఎ, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి. 3) శ్రీ చింతలపూడి పూర్ణచంద్రరావు (పార్టనర్), తండ్రి : పేరయ్య, డి.నెం. 7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి. 4) శ్రీ సొంఠినేని నవీన్ చౌదరి (పార్టనర్), తండ్రి : వెంకటేశ్వరరావు, డి.నెం. 7-213/ఎ, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి. 5) శ్రీమతి శొంఠినేని లక్ష్మి (పార్టనర్) భర్త : వెంకటేశ్వరరావు, డి.నెం. 7-213/ఎ, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి. 6) శ్రీమతి గుడె రాజేశ్వరి (పార్టనర్), భర్త : సాంబశివరావు, డి.నెం. 7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి- 7) శ్రీమతి యార్లగడ్డ శ్రీదేవి (పార్టనర్), భర్త : యార్లగడ్డ అనిల్ కుమార్, డి.నెం. 7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి. 8) శ్రీ రావి జితేంద్ర దత్తు (పార్టనర్) తండ్రి : రావి భగత్ దత్తు, డి.నెం. 11-3-53, కైలాష్ భవన్ రోడ్డు, చెంచుపేట, తెనాలి, గుంటూరు జిల్లా, ఎపి. 9) శ్రీ రావి భగత్ దత్తు, తండ్రి : ఆర్. హైమారావు, డి.నెం. 11-3-53, కైలాష్ భవన్ రోడ్డు, చెంచుపేట, తెనాలి, గుంటూరు జిల్లా, ఎపి. 10) శ్రీ యార్లగడ్డ అనిల్ కుమార్, తండ్రి : దశరధరామయ్య, డి.నెం. 7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి. 11) శ్రీమతి చింతలపూడి మంగమ్మ, భర్త : పూర్ణచంద్రరావు, డి.నెం. 7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి. 12) మెస్సర్స్ వంశధార రైస్ ఇండస్ట్రీస్, సర్వే నెం. 788/1, 817/1, 812-2, 816/1, జనపాడు (గ్రామం), పిడుగురాళ్ళ మండలం, గుంటూరు జిల్లా, ఎపి. 13) మెస్సర్స్ వంశధార కాటన్ ఇండస్ట్రీస్, సర్వే నెం. 787, బిఎస్ఎల్ మైక్రో వేవ్ సిస్టమ్ ఎదురుగా, పిడుగురాళ్ళ, కారంపూడి రోడ్డు, జనపాడు గ్రామం, పిడుగురాళ్ళ మండలం, గుంటూరు జిల్లా, ఎపి.
బకాయి మొత్తం : ది. 31-03-2020 నాటికి రూ. 19,16,98,481.80/- (అక్షరాలా పంథొమ్మిది కోట్ల పదహారు లక్షల తొంభై ఎనిమిది వేల నాలుగు వందల ఎనభై ఒక్క రూపాయి ఎనభై పైసలు మాత్రమే) మరియు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : సెక్యూరిటీ నెం. 1 : శ్రీ రావి జితేంద్ర దత్తు గారి పేరిట గుంటూరు జిల్లా, తెనాలి, బుర్రిపాలెం రోడ్డు, శ్రీనివాసం అపార్ట్‌మెంట్ ఎదురుగా, మున్సిపల్ కంపోస్ట్ యార్డ్ దగ్గర, విజయ డిజిటల్ గోడౌన్ ప్రక్కన, ఎల్‌పి నెం. 01/2007/తెనాలి, దగ్గరి డోర్ నెం. 27-14-12/1, డి.నెం. 506/1, ప్లాట్ నెం. 44 నందు 902.22 చ॥గ॥ల విస్తీర్ణంలోని సెమి అర్బన్ రెసిడెన్షియల్ భూమి (కమర్షియల్ కోసం కూడా) **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం. 45కి చెందిన 103 అ॥ స్థలము, **దక్షిణం :** 80 అ॥ వెడల్పు రోడ్డు 40 అ॥ వెడల్పు, **పడమర :** ప్లాట్ నెం. 42, 43కి చెందిన 100 అ॥ స్థలము, **ఉత్తరం :** రావి ప్రవస్ దత్తు మరియు భగత్ దత్తు ద్వారా ఇతరులకు 80 అ॥ స్థలము.

రిజర్వు ధర : రూ. 1,24,05,000/- ధరావత్తు : రూ. 12,40,500/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 1,00,000/-

సెక్యూరిటీ నెం. 2 : ఐటమ్ నెం. 1 : మెస్సర్స్ వంశధార జిన్నింగ్ & ప్రెస్సింగ్ ఇండస్ట్రీస్ పేరిట గుంటూరు జిల్లా, పిడుగురాళ్ళ మండలం, కామేపల్లి గ్రామం & పంచాయితీ, నేషనల్ హైవే రోడ్డు, సబ్ డివిజన్ డి.నెం. 665/1బి, డి.నెం. 665/1 వద్ద ఎకరా 2.85 సెంట్లు విస్తీర్ణంలోని రూరల్ ఇండస్ట్రియల్ భూమి & బిల్డింగ్. **హద్దులు : తూర్పు :** మెస్సర్స్ వంశధార జిన్నింగ్ & ప్రెస్సింగ్ ఇండస్ట్రీస్, ఐటమ్ నెం. 2 కి చెందిన స్థలము, **దక్షిణం :** పూసల రామయ్య గారి భూమి, **పడమర :** యర్రం సుబ్బారావు గారి భూమి, **ఉత్తరం :** ఎన్.ఎస్.పి. కెనాల్.
ఐటమ్ నెం. 2 : మెస్సర్స్ వంశధార జిన్నింగ్ & ప్రెస్సింగ్ ఇండస్ట్రీస్ పేరిట గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ళ ఎస్.ఆర్.ఓ. మరియు మండలం, కామేపల్లి గ్రామ పంచాయితీ లిమిట్స్, కామేపల్లి రెవిన్యూ గ్రామ డి.నెం. 668 వద్ద ఎకరా 0.04 సెంట్ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. **హద్దులు : తూర్పు :** బైపాస్ రోడ్డు, **దక్షిణం :** బూసి విమలమ్మ గారి భూమి, **పడమర :** మెస్సర్స్ వంశధార జిన్నింగ్ & ప్రెస్సింగ్ ఇండస్ట్రీస్ ఐటమ్ నెం. 1కి చెందిన స్థలము, **ఉత్తరం :** ఎన్.ఎస్.పి. కెనాల్. (రోడ్డు విస్తరణ తగ్గింపు తర్వాత వాల్యుయేషన్ కోసం పరిగణింపబడే నికర ప్రాంతం ఎకరా 2.85 సెంట్లు మాత్రమే)

రిజర్వు ధర : రూ. 7,02,46,000/- ధరావత్తు : రూ. 70,24,600/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 1,00,000/-

సెక్యూరిటీ నెం. 3 : గుంటూరు జిల్లా, పిడుగురాళ్ళ మండలం, కామేపల్లి గ్రామం & పంచాయితీ, నేషనల్ హైవే రోడ్డు, సబ్ డివిజన్ డి.నెం. 665/1బి, డి.నెం. 665/1, డి.నెం. 665/1 వద్ద మెస్సర్స్ వంశధార జిన్నింగ్ & ప్రెస్సింగ్ ఇండస్ట్రీస్ కి చెందిన ప్లాంట్ & మెషినరీ.

రిజర్వు ధర : రూ. 2,18,50,000/- ధరావత్తు : రూ. 21,85,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 1,00,000/-

సెక్యూరిటీ నెం. 4 : శ్రీ జితేంద్ర దత్తు గారి పేరిట గుంటూరు జిల్లా, తెనాలి, బుర్రిపాలెం రోడ్డు, మున్సిపల్ కంపోస్ట్ యార్డ్ దగ్గర, దగ్గరి డోర్ నెం. 27-14-12/1, డి.నెం. 506/1, ప్లాట్ నెం. 39 వద్ద 333.33 చ॥గ॥ల విస్తీర్ణంలోని సెమి అర్బన్ రెసిడెన్షియల్ భూమి. **హద్దులు : తూర్పు :** రావి ప్రవస్ దత్తు మరియు భగత్ దత్తు ఇతరులకు విక్రయించిన 40 అ॥ స్థలము, **దక్షిణం :** ప్లాట్ నెం. 40కి చెందిన 75 అ॥ స్థలము, **పడమర :** 40 అ॥ రోడ్డు, వెడల్పు 40 అ॥, **ఉత్తరం :** ప్లాట్ నెం. 38కి చెందిన 75 అ॥ స్థలము.

రిజర్వు ధర : రూ. 43,33,000/- ధరావత్తు : రూ. 4,33,300/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 25,000/-

సెక్యూరిటీ నెం. 5 : శ్రీ జితేంద్ర దత్తు గారి పేరిట గుంటూరు జిల్లా, తెనాలి, బుర్రిపాలెం రోడ్డు, మున్సిపల్ కంపోస్ట్ యార్డ్ దగ్గర, దగ్గరి డోర్ నెం. 27-14-12/1, డి.నెం. 506/1, ప్లాట్ నెం. 40 వద్ద 333.33 చ॥గ॥ల విస్తీర్ణంలోని సెమి అర్బన్ రెసిడెన్షియల్ భూమి. **హద్దులు : తూర్పు :** రావి ప్రవస్ దత్తు మరియు భగత్ దత్తు ఇతరులకు విక్రయించిన 40 అ॥ స్థలము, **దక్షిణం :** ప్లాట్ నెం. 41కి చెందిన 75 అ॥ స్థలము, **పడమర :** 40 అ॥ రోడ్డు, వెడల్పు 40 అ॥, **ఉత్తరం :** ప్లాట్ నెం. 39కి చెందిన 75 అ॥ స్థలము.

రిజర్వు ధర : రూ. 43,33,000/- ధరావత్తు : రూ. 4,33,300/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 25,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://www.ibapi.in** మరియు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వెబ్ సైట్ : **www.unionbankofindia.co.in** నందు చూడగలరు. అధీకృత అధికారి / ఛీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం **Mail ID: arb.vijayawada@unionbankofindia.bank**లలో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు
చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 07-01-2023
ప్రదేశం : విజయవాడ

ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ

మీకోసం

చెప్పులు, బూట్లు కరుస్తుంటే ఆ భాగానికి పెరుగు రాసి రాత్రంతా ఉంచి తెల్లారి ఎండిన పెరుగును దులిపి పాద రక్షలు ధరించాలి.

జీవన సౌరభం

పనిచేసిన ప్రతిసారీ సత్ఫలితాలు రాకపోవచ్చు గాని, అసలు ప్రయత్నమే చేయకపోతే ఏ ఫలితమూ రాదు.

మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి

పిల్లలూ, స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ గురించి తెలుసుకుందామా!



మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ మక్కానగరంలో 1888 నవంబరు 11న జన్మించాడు. అతని వంశస్థులు బాబర్ రోజుల్లో హేరాత్ (ఆఫ్ఘనిస్తాన్లో ఒక నగరం)కు చెందిన వారు. ఆజాద్ ముస్లిం పండితులు. మౌలానాల వంశం నుండి వచ్చాడు. అతని తల్లి ఒక అరబ్ యువతి. షేక్ మహ్మద్ జహీర్ వత్రి. అతని తండ్రి మౌలానా ఖైరుద్దీన్. ఆఫ్ఘన్ మూలాల ఉన్న ఒక బెంగాలీ ముస్లిం. ఖైరుద్దీన్ సిపాయి తిరుగుబాటు సమయంలో భారతదేశం నుంచి మక్కా వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. 1890లో ఆయన కుటుంబం కలకత్తాలో స్థిరపడింది. ఆజాద్ సంప్రదాయ ఇస్లామిక్ విద్య అభ్యసించాడు. అతని విద్య ఇంట్లోనే సాగింది. ఆజాద్ మొదట అరబిక్, పెర్షియన్ నేర్చుకున్నాడు. తర్వాత తత్వశాస్త్రం, రేఖాగణితం, గణితం, బీజగణితం అభ్యసించాడు. స్వీయ అధ్యయనం ద్వారా ఇంగ్లీష్, ప్రపంచ చరిత్ర, రాజకీయాలు నేర్చుకున్నాడు.

అతను జమాలుద్దీన్ ఆఫ్ఘానీ పాన్-ఇస్లామిక్ సిద్ధాంతాల్లో, అలిగర్ సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ ఆలోచనలో ఆసక్తి చూపేవారు. పాన్-ఇస్లామిక్ భావాలతో అతను ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, ఈజిప్ట్, సిరియా, టర్కీ సందర్శించాడు. ఇరాన్ రాజ్యాంగ ప్రభుత్వ స్థాపనకు పోరాటం చేసిన విప్లవ కారులను, అరబ్ ప్రపంచంలోని ఇతర విప్లవకారులనూ కలుసుకున్నారు. వీరి పరిచయాలు ఆయన్ని ఒక జాతీయవాద విప్లవవాదిగా మార్చాయి.

విదేశాల నుంచి తిరిగొచ్చిన అనంతరం ఆజాద్ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు ఉద్యమాన్ని చేపట్టారు. మౌలానా, బాబూ రాజేంద్రప్రసాద్, జిన్నా , రాజగోపాలాచారితో కలిసి ముస్లింల మధ్య విప్లవాత్మక భావాలను పెంచడానికి ప్రయత్నించారు. ఒక పత్రికను ప్రారంభించారు. ఇది హిందూ-ముస్లిం వర్గాల మధ్య ఐక్యత కుదుర్చటంలో ఒక ముఖ్యమైన పాత్ర పోషించింది. బ్రిటిష్ ప్రభుత్వం దీన్ని నిషేధించింది. గాంధీజీ చేపట్టిన ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని 1930 లో అరెస్టు అయ్యాడు. అతన్ని ఒక సంవత్సరంన్నర పాటు మీరట్ జైల్లో ఉంచారు. ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 10 సంవత్సరాలపాటు జైలుశిక్ష అనుభవించాడు.

ఆజాద్ 1920లో భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరాడు. దేశ విభజన సమయంలో హిందువులు, ముస్లింలు విడిపోవడాన్ని వ్యతిరేకించారు. ఒక ఏకీకృత దేశం బద్దలు అవడం ఆయన్ను మానసికంగా బాధించింది. ప్రఖ్యాత పండితుడు, కవి అయిన ఆజాద్ అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పెర్షియన్, బెంగాలీ మొదలగు అనేక భాషలలో ప్రావిణ్యుడు. భారత ప్రభుత్వంలో 11 సంవత్సరాలపాటు విద్యాశాఖామంత్రిగా పనిచేసారు. 1958 ఫిబ్రవరి 22న ఆజాద్ మరణించాడు.

నేను గీసిన బొమ్మ

- జాస్మిన్,
4వ తరగతి,
వివేకానంద స్కూలు,
అరికెర గ్రామం,
ఆలూరు మండలం,
కర్నూలు జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

అటు బోధన.. ఇటు రచన..

'ప్రపంచమొక పద్మవ్యూహం, కవిత్వమొక తీరని దాహం' అంటారు శ్రీశ్రీ. ఆ మాటలను అక్షర సత్యం చేస్తూ కవితా ప్రపంచంలో తనదైన ముద్ర వేస్తున్నారు తిరునగరి శరత్‌చంద్ర. చదువుల బిడ్డగా బంగారు పతకాలు పొందారు. డాక్టరేట్ సాధించారు. సాహిత్యాభిలాషతో వందలకొలది కవితలు, గేయాలు, గజల్స్, రుబాయిలు, సాహిత్య వ్యాసాలు వెలువరించారు. ఒక పక్క చదువులో.. మరో పక్క సాహిత్యంలో ప్రతిభను కనబరుస్తూ .. యువశక్తిని సమాజ చైతన్యానికి ఉపయోగిస్తున్నారు.





తెలంగాణ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోరుట్లలో జన్మించిన తిరునగరి శరత్‌చంద్ర తండ్రి శ్రీనివాస స్వామి, తల్లి మాధవి. తండ్రి నడిచిన మార్గంలో శరత్ బాల్యం నుంచే సాహిత్యంపై మక్కువ పెంచుకున్నారు. తండ్రితో పాటు సాహిత్య సభలకు వెళ్లి, ప్రముఖ కవుల ప్రసంగాలు విని ఎంతో ప్రేరణ పొందాడు. 13 ఏళ్ల వయసుకే కవితలు రాయడం ప్రారంభించిన శరత్ పాఠశాల స్థాయి నుంచే ఎన్నో సాహిత్య సమావేశాలు నిర్వహించాడు.

'నాన్నను చూస్తూ పెరిగిన నాపై ఆయన ప్రభావం చాలా ఉంది. కవితలు, పాటలు రాయడం మొదలుపెట్టినప్పుడు నాన్న ఎంతో ప్రోత్సహించారు. మా ఇంట్లో ప్రాచీన సాహిత్యంపై 4 వేల పైచిలుకు పుస్తకాలతో ఓ గ్రంథాలయం ఉంది. చిన్నప్పటి నుంచి ఆ పుస్తకాలను అధ్యయనం చేయడం వల్ల కూడా నాకూ సాహిత్యంపై మక్కువ పెరిగింది. ఆ పుస్తకాలు చదివి, సందేహాలపై నాన్నతో చర్చించేవాడిని. దాశరథి, సినారె, కృష్ణశాస్త్రి, శేషేంద్ర శర్మ, కె శివారెడ్డి తదితర కవులను ఎంతో ఆరాధిస్తాను' అంటున్న శరత్ .. తాను రాసిన 'అలలవోలె అడుగులెత్తి సాగిపోని నీ గమనం..' పాటను ప్రముఖ గాయని ఎస్ జానకి ఆలపించడం తన జీవితంలో మరపురాని అనుభూతి అంటున్నారు.

శరత్ ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాలలో ప్రథమ శ్రేణిలో ఎం ఎ తెలుగు పూర్తి చేశారు. బంగారు పతకం పొందారు. 'దాశరథి సినిమా పాటల్లోని కవితాత్మకత' అనే అంశంపై పరిశోధన చేసి, పిహెచ్‌డి పట్టా పొందారు. 2018 నుంచి రాజీవ్ గాంధీ సాంకేతిక వైజ్ఞానిక విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.

సాహిత్య ప్రస్థానం..

శరత్ ఇప్పటివరకు 300కి పైగా గేయ కవితలు, 600కి పైగా వచన కవితలు, 100 గజళ్లు, 200 రుబాయిలు రచించారు. 100కి పైగా పరిశోధనాత్మక వ్యాసాలు రాశారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో కవితా పఠనాలు చేశారు. పలు పత్రికల్లో తన కవితలు ప్రచురితమయ్యాయి. 2019లో తెలుగు విశ్వవిద్యాలయం గౌరవ అతిథిగా వెళ్లి 'దాశరథి సినిమా పాటల్లో విశిష్టత' గురించి ప్రసంగించారు. అప్పటికే యూనివర్శిటీ విద్యనభ్యసిస్తున్న శరత్ మరొక యూనివర్శిటీకి అతిథిగా వెళ్లి ప్రసంగించడం గొప్ప విషయం. శరత్ తన కవితలన్నింటినీ 'అక్షర శిఖరం' పేరుతో ఓ పుస్తకంగా ప్రచురించారు. 'ప్రముఖ కవి సుద్దాల అశోక తేజతో ఆ పుస్తక ఆవిష్కరణ చేయించడం ఓ మధురానుభూతి' అంటారు. తండ్రి రచించిన 'వెన్నెల వాన' పాటల సంపుటి కూడా అదే వేదికపై ఆవిష్కృతమై ఆ తండ్రీకొడుకుల జీవితంలో గొప్ప మధురానుభూతి. ప్రస్తుతం మరో మూడు వచన కవితా సంపుటాలు ముద్రణలో ఉన్నాయి.

సినీ ప్రపంచంలోనూ..

2021లో 'ఒక్కడే' సినిమా అవకాశంతో శరత్ సినీ ప్రస్థానం మొదలైంది. 'సవాలు నిన్ను తాకి చుట్టు ముట్టె చూడరా..', అన్యాయాన్ని చీల్చి.. దౌర్జన్యాన్ని కూల్చి.. అంటూ సాగే పాటలతో ప్రారంభమైన ఆయన ప్రయాణం చాలా స్వల్ప కాలంలోనే 20 సినిమాలకు 40 పాటలు రాసే స్థాయికి తీసుకెళ్లింది.

కథలో సన్నివేశాన్ని, కథా గమనాన్ని కళ్లకు కట్టినట్లుగా పాటలు రాసే ఎందరో అనుభవజ్ఞులైన గీత రచయితల సరసన నిలిచిన శరత్‌ను చూసి ఇప్పుడా తండ్రి ఆనందానికి అవధుల్లేవు. సీనియర్ నటులు తనికెళ్ల భరణి, ప్రముఖ దర్శకులు బి గోపాల్, తేజ, శరత్ పాటలను ప్రశంసించిన వారిలో ఉన్నారు. 'నా ప్రతి అడుగులో అమ్మానాన్న ప్రోత్సాహం ఎంతో ఉంది. వారు నేర్పిన, నడిచిన మార్గం నన్ను ఈ రోజు ఇంత స్థాయికి తీసుకెళ్లింది. ఎంతోమంది ప్రముఖులు నా కవితలను, పాటలను మెచ్చుకుంటుంటే ఎంతో సంతోషమేస్తుంది' అంటున్న శరత్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని ఆశిద్దాం.

- జ్యోతిర్మయి

భద్రంగా వెళ్లి రండి!

ఇంటి నిండా జనం.. ఊరంతా సందడితో పండగలన్నింటిలో సంక్రాంతిది ప్రత్యేక స్థానం. తమ మూలాలను వెతుక్కుంటూ వచ్చే కొడుకులు, కూతుళ్లు.. మనవళ్లు, మనవరాళ్లతో పల్లెలన్నీ సంక్రాంతి శోభతో కళకళలాడతాయి. పిండి వంటలు, బొమ్మల కొలువులు, చెరకు గడలు, కోడిపందేలు, ఎడ్ల పందేలు, తిరునాళ్లు, భోగి మంటలు ... ఇలా ప్రాంతానికో వైవిధ్యంతో ఊళ్లు సంసిద్ధమవుతున్నాయి. అయితే ఈ సంబరాలు మిన్నంటుతున్న వేళ కరోనా వైరస్ ప్రమాదం పొంచివుందన్న సంగతి విస్మరించకూడదు. బస్సులు, రైళ్లు, విమానాల్లో ప్రయాణాలు చేసి సొంతూళ్లకు వెళ్లే వారంతా ఈ పండగ వేళ చాలా జాగ్రత్తగా ఉండాలి. తప్పనిసరై ప్రయాణాలు చేసే వారు కచ్చితంగా కొన్ని జాగ్రత్తలు అనుసరించాలి.

- జలుబు, దగ్గు వంటి లక్షణాలు ఏవైనా ఉంటే ముందు జాగ్రత్తలు పాటించండి. స్వీయ రక్షణ చర్యలతో పాటు ఇతరులకు ఇబ్బంది కాకుండా నడుచుకోవాలి.
- కిక్కిరిసిన ప్రయాణాల వల్ల ప్రమాదం ఎక్కువ కాబట్టి రద్దీగా ఉండే రైళ్లలో, బస్సుల్లో ప్రయాణం మంచిది కాదు. సాధ్యమైనంత వరకు రద్దీలేని ప్రయాణమే చేయాలి.
- బయలుదేరే ముందు ఊళ్లో పరిస్థితిని అంచనా వేయండి. మీరు వెళ్లే ఇళ్లల్లో వృద్ధాప్య సమస్యలతో బాధపడే వారుంటే ప్రయాణం చేయకపోవడమే మంచిది. సాధారణ జలుబు, జ్వరమైనా సరే ఆ వయసు వారికి వ్యాపిస్తే తొందరగా కోలుకోలేరు.
- దీర్ఘకాల వ్యాధులతో బాధపడే వారు ప్రయాణాలను వాయిదా వేసుకోవడమే మంచిది.
- సంబరాల్లో, ప్రజలు ఎక్కువగా గుమిగూడే ప్రదేశాలకు వెళ్లకుండా ఉండండి. ఒకవేళ వెళ్లటం తప్పనిసరైతే కోవిడ్ జాగ్రత్తలు విధిగా పాటించండి.

రంగవల్లి

15 చుక్కలు 8 వచ్చే వరకు
(మధ్య చుక్క)

పి. శ్రీదేవి,
కందరాడ,
పిఠాపురం మండలం,
తూర్పు గోదావరి జిల్లా.

మా చిరునామా
రంగవల్లి
ప్రజాశక్తి దినపత్రిక ,
ప్రజాశక్తి భవనం
అరవింద హై స్కూలు దగ్గర,
అమరారెడ్డి కాలనీ, తాడేపల్లి -
522501, గుంటూరు జిల్లా.
మెయిల్ ఐడి : jeevana-pageps@gmail.com
వాట్సాప్ : 83329 25496

టీమిండియా బోణి

- కోహ్లి సెంచరీ, రోహిత్, శుభ్‌మన్ అర్ధసెంచరీలు
- శ్రీలంకపై 67 పరుగుల తేడాతో ఘన విజయం
- శనక సెంచరీ వృథా

గౌహతి: శ్రీలంకతో జరిగిన తొలి వన్డేలో టీమిండియా 67పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత విరాట్ కోహ్లి అద్భుత సెంచరీకి తోడు, కెప్టెన్ రోహిత్ శర్మ, శుభ్ మాన్ గిల్ అర్ధసెంచరీలతో కదం తొక్కడంతో టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 373 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. ఛేదనలో శ్రీలంక జట్టు తడబడ్డా.. కెప్టెన్ శనక(108నాటౌట్) సెంచరీతో రాణించి భారీ తేడాతో ఓటమిని తప్పించాడు. దీంతో ఆ జట్టు నిర్ణీత 50 ఓవర్లు పూర్తయ్యేసరికి 8 వికెట్లు కోల్పోయి 306పరుగులే చేయగల్గింది. టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఓపెనర్లు శుభ్‌మన్-రోహిత్ 143పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నిర్మించారు. ఆ తర్వాతకోహ్లి 87బంతుల్లో 12 ఫోర్లు, సిక్సర్ సాయంతో 113పరుగులు చేశాడు. అంతర్జాతీయ వన్డే పోటీల్లో కోహ్లీకిది 45వ సెంచరీ. అంతకుముందు, రోహిత్ శర్మ 83, గిల్ 70 పరుగులు చేసి శుభారంభం అందించడంతో భారత్ భారీ స్కోరుకు సరైన పునాది పడింది. కోహ్లీకి శ్రేయాస్ అయ్యర్(28), వికెట్ కీపర్ కేఎల్ రాహుల్(39) నుంచి చక్కని సహకారం లభించింది. శ్రీలంక బౌలర్లలో రజితకు మూడు, మధుశంక, కరుణరత్నే, శనక, ధనంజయ డిసిల్వాకు ఒక్కో వికెట్ దక్కాయి. ఛేదనలో శ్రీలంక ఓపెనర్ నిస్సంక(72)కి తోడు కెప్టెన్ (108నాటౌట్) సెంచరీతో కదం తొక్కారు. వీరిద్దరు మినహా మరో బ్యాటర్ రాణించలేదు. దీంతో ఆ జట్టు ఆలౌట్ ప్రమాదం నుంచి బయటపడ్డా.. 67పరుగుల తేడాతో పరాజయాన్ని చవిచూసింది. ఉమ్రన్‌కు మూడు, సిరాజ్‌కు రెండు, షమీ, హార్దిక్, చాహల్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ కోహ్లికి లభించగా.. రెండో వన్డే గురువారం కోల్‌కత్తా వేదికగా జరగనుంది.

కోహ్లి రికార్డు సెంచరీ..

టీమిండియా రన్ మెషీన్, 34ఏళ్ల విరాట్ కోహ్లి వన్డేల్లో 45వ సెంచరీని కొట్టి పలు రికార్డులను తన పేర లిఖించుకున్నాడు. శ్రీలంకపై మంగళవారం జరిగిన తొలి వన్డేలో కేవలం 80బంతుల్లోనే సెంచరీ చేసిన కోహ్లి.. ఈ ఏడాది ఆడిన తొలి వన్డేలోనే సెంచరీ చేసిన తొలి ఆటగానిగా నిలిచాడు. అంతకుముందు డిసెంబర్‌లో బంగ్లాదేశ్‌పై సెంచరీ కొట్టి మూడేళ్ల సుదీర్ఘ సెంచరీ నిరీక్షణకు తెర దించిన విషయం తెలిసిందే. శ్రీలంకపైకోహ్లి సెంచరీని కొట్టే క్రమంలో రెండుసార్లు జీవనదానం లభించాయి. 52 మరియు 81పరుగుల వద్ద కోహ్లి ఇచ్చిన రెండు సునాయాస క్యాచ్‌లను శ్రీలంక ఫీల్డర్లు వదలడంతో జీవనదానం లభించడంతో 87బంతుల్లో 113పరుగులు కొట్టి భారతజట్టు 373పరుగుల భారీస్కోర్‌కు దోహదపడ్డాడు. స్వదేశంలో 20సెంచరీలను సచిన్ టెండూల్కర్ 160 ఇన్నింగ్స్‌లో చేయగా.. కోహ్లి కేవలం 99 ఇన్నింగ్స్‌లోనే ఆ మార్కును అందుకొని సచిన్ రికార్డును బ్రేక్ చేశాడు. ఇదే క్రమంలో ఒకే దేశంపై అత్యధిక (9 సెంచరీలు) కొట్టిన ఆటగాడిగా కోహ్లి మరో రికార్డును నెలకొల్పాడు. కోహ్లి 9సెంచరీలను శ్రీలంక, వెస్టిండీస్ చేయగా.. సచిన్ మాత్రం ఆస్ట్రేలియాపై మాత్రమే 9 సెంచరీలు చేశాడు.

స్కోర్‌బోర్డు..

ఇండియా ఇన్నింగ్స్: రోహిత్ (బి)మధుశంక 83, శుభ్‌మన్ (ఎల్‌బి)శనక 70, కోహ్లి (సి)కుశాల్ మెండీస్ (బి)రజిత 113, శ్రేయస్ (సి)ఫెర్నాండో (బి)ధనుంజయ 28, రాహుల్ (బి)రజిత 39, హార్దిక్ (సి)హసరంగ (బి)రజిత 14, అక్షర్ (సి)ఫెర్నాండో (బి)కరుణరత్నే 9, షమీ (నాటౌట్) 4, సిరాజ్ (నాటౌట్) 7, అదనం 6. (50 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి) 373పరుగులు. **వికెట్ల పతనం:** 1/143, 2/173, 3/213, 4/303, 5/330, 6/362, 7/364 **బౌలింగ్:** రజిత 10-0-88-3, మధుశంక 6-0-43-1, హసరంగ 10-0-67-0, కరుణరత్నే 8-0-54-1, వెల్లలగె 8-0-65-0, శనక 3-0-22-1, ధనుంజయ 5-0-33-1.

శ్రీలంక ఇన్నింగ్స్: నిస్సంక (సి)అక్షర్ (బి)ఉమ్రన్ 72, ఫెర్నాండో (సి)హార్దిక్ (బి)సిరాజ్ 5, కుశాల్ మెండీస్ (బి)సిరాజ్ 0, అసలంక (సి)కేఎల్ రాహుల్ (బి)ఉమ్రన్ 23, ధనుంజయ (సి)కేఎల్ రాహుల్ (బి)షమీ 47, శనక (నాటౌట్) 108, హసరంగ (సి)శ్రేయస్ (బి)చాహల్ 16, దునిత్ వెల్లలెగ (సి)శుభ్‌మన్ (బి)ఉమ్రన్ 0. కరుణరత్నే (సి)రోహిత్ (బి)హార్దిక్ 14, రజిత (నాటౌట్) 9, అదనం 12. (50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి) 306పరుగులు. **వికెట్ల పతనం:** 1/19, 2/23, 3/64, 4/136, 5/161, 6/178, 7/179, 8/206. **బౌలింగ్:** షమీ 9-0-67-1, సిరాజ్ 7-1-30-2, హార్దిక్ 6-0-33-1, ఉమ్రన్ 8-0-57-3, చాహల్ 10-0-58-1, అక్షర్ 10-0-58-0



ప్రి క్వార్టర్స్‌కు మనిక, శ్రీజ

ఆసియా మహిళల టిటి ఛాంపియన్‌షిప్

న్యూఢిల్లీ: ఆసియా కాంటినెంటల్ మహిళల టిటి ఛాంపియన్‌షిప్ ప్రి క్వార్టర్ ఫైనల్‌లోకి మనిక బత్రా, శ్రీజ ఆకుల ప్రవేశించారు. మంగళవారం జరిగిన పోటీలో మనిక బత్రా 4-0తో హాంకాంగ్‌కు చెందిన ఝూ-చెంగ్‌ఝూపై, ఆకుల శ్రీజ 4-3తో చైనీస్ తైపీకి చెందిన చెన్-సు-యుపై గెలిచారు. ఛితాలి దియా పరాగ్ 1-4తో హిరానో మియు(జపాన్), స్వస్తికా ఘోష్ 0-4తో కొరియాకు చెందిన జియోన్ చేతిలో ఓడారు.

ఆంధ్ర 203/3

న్యూఢిల్లీ: రంజీట్రోఫీ ఎలైట్ గ్రూప్-బిలో కెప్టెన్ హనుమ విహారి(76నాటౌట్)కి తోడు ఓపెనర్ జ్ఞానేశ్వర్(81) బ్యాటింగ్‌లో రాణించడంతో ఆంధ్రప్రదేశ్ జట్టు తొలిరోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్లు నష్టపోయి 203పరుగులు చేసింది. ఓపెనర్ అభిషేక్ రెడ్డి(22) నిరాశపరిచినా.. జ్ఞానేశ్వర్, విహారి కలిసి 2వ వికెట్‌కు సెంచరీ(106పరుగులు) భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. తొలిరోజు ఆట ముగిసే సమయానికి విహారికి తోడు శ్రీకర్ భరత్(7) క్రీజ్‌లో ఉన్నారు.

హైదరాబాద్ 70ఆలౌట్..

జింఖానా గ్రౌండ్‌లో సౌరాష్ట్రతో జరుగుతున్న మరో మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 70 పరుగులకే ఆలౌటైంది. అనంతరం సౌరాష్ట్ర తొలి రోజు ఆట ముగిసే సమయానికి 5 వికెట్ల నష్టానికి 250పరుగులు చేసింది.

తొలిరోజు నిరాశే..!

మలేషియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ

కౌలాలంపూర్: మలేషియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో తొలిరోజు భారత షట్లర్లు నిరాశపరిచారు. పురుషుల సింగిల్స్‌లో కిదాంబి శ్రీకాంత్, మహిళల సింగిల్స్‌లో సైనా నెహ్వాల్ ఓటమిపాలయ్యారు. మహిళల డబుల్స్‌లో మాత్రం త్రీషా జోలీ-గాయత్రి గోపీచంద్ జోడీ రెండోరౌండ్‌లోకి ప్రవేశించారు. శ్రీకాంత్ 19-21, 14-21తో నిషిమోటో(జపాన్) చేతిలో, సైనా నెగ్వావల్ 12-21, 21-17, 12-21తో యు హన్(చైనా) చేతిలో, ఆకర్షీ కశ్యప్ 10-21, 6-21తో యుషీ చేతిలో ఓటమిపాలయ్యారు. మహిళల డబుల్స్‌లో గాయత్రి-త్రీషా జోడీ 21-19, 21-14తో కెనడాకు చెందిన యంగ్ జోడీపై గెలిచి రెండోరౌండ్‌రౌండ్‌లోకి ప్రవేశించారు.

'వాల్తేరు వీరయ్య'లో ఐదో సాంగ్

మెగాస్టార్ చిరంజీవి టైటిల్ రోల్ పోషిస్తోన్న చిత్రం 'వాల్తేరు వీరయ్య'. శృతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన టైటిల్ టీజర్, బాస్ పార్టీ సాంగ్‌తోపాటు మిగిలిన పాటలు, ట్రైలర్ సినిమాపై ఆసక్తి పెంచుతున్నాయి. ఈ నేపథ్యంలో చిత్రం నుంచి 'నీకేమో అందమెక్కువ...' అంటూ సాగే ఐదో పాటను ఈ నెల11న లాంచ్ చేయబోతున్నట్టు మేకర్స్ తెలియజేశారు. మాస్ అవతార్‌లో ఉన్న చిరంజీవి చేతిలో గులాబీ పట్టుకుని శృతిహాసన్‌ను ఫాలో అవుతున్న పోస్టర్ ఒకటి రిలీజ్ చేశారు. బాబీ (కేఎస్ రవీంద్ర) దర్శకత్వంలో పక్కా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ చిత్రం జనవరి 13న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రంలో రవితేజ పోలీసాఫీసర్ పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీకి దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు.

'వినరో భాగ్యము విష్ణుకథ' టీజర్

కిరణ్ అబ్బవరం హీరోగా నటిస్తోన్న తాజా చిత్రం 'వినరో భాగ్యము విష్ణుకథ'. మేకర్స్ ఈ మూవీ టీజర్‌ను విడుదల చేశారు. విష్ణు పాత్రలో నటిస్తున్న హీరో తన కథను విలన్‌కు వివరిస్తూ టీజర్ ప్రారంభవుతోంది. తన జీవితంలో ఎదురైన ప్రేమ, పాత్రల సన్నివేశాలు కథపై ఆసక్తి కలిగిస్తున్నాయి. లవ్వా కామెడీ మిక్సయి.. రైమ్ నుంచి సస్పెన్స్ వైపు సాగే ఒక ఇంటెన్స్ యాక్షన్ డ్రామాగా సాగుతుందని హీరోచేత చెప్పించారు. ఈ చిత్రంలో మురళీ శర్మ క్యారెక్టర్ ఫుల్ ఎంటర్‌టైన్ మెంట్ అందించేలా సాగనున్నట్టు టీజర్ ద్వారా తెలుస్తోంది. ఫిబ్రవరి 17న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలయ్యేందుకు రెడీ అవుతోంది. కశ్మీర పరదేశి హీరోయిన్‌గా నటిస్తోంది. నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో.. జీఏ2 పిక్చర్స్ పతాకంపై ఈ చిత్రాన్ని బన్నీవాసు నిర్మిస్తున్నారు. మురళీ కిషోర్ అబ్బురూ దర్శకత్వం, చేతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు.

ఆస్కార్ రేసులో మన చిత్రాలు..

ఆస్కార్ బరిలో నిలిచిన సినిమాల తాజా జాబితాను ఆస్కార్స్ కమిటీ ప్రకటించింది. అందులో మన దేశం నుంచి 10 సినిమాలు నిలిచాయి. 'ది ఛల్లో షో', 'ఆర్‌ఆర్‌ఆర్', 'కశ్మీరీ ఫైల్స్', 'కాంతార', 'విక్రాంత్ రోణ', 'గంగూభాయి కతియావాడి', 'మి వసంతరావ్', 'తుజ్యా సాథీ కహీ హై', 'రాకెట్రీ', 'ఇరవిన్ నిళల్' చిత్రాలు ఓపెన్ కేటగిరిలో నిలిచాయి. వీటితోపాటు ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 301 సినిమాలు పురస్కారాల కోసం పోటీ పడుతున్నాయి. 95వ ఆస్కార్ అవార్డ్సుకు నామినేట్ అయిన చిత్రాలను జనవరి 24న ప్రకటిస్తారు. మార్చి 12న ఆస్కార్ వేడుక జరగనుంది. తాజాగా రిషబ్‌శెట్టి నటించిన 'కాంతార' సినిమా ఉత్తమ చిత్రం, ఉత్తమ నటుడు విభాగాల్లో ఆస్కార్ నామినేషన్లకు అర్హత సాధించిందని ఆ చిత్ర నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ ట్విట్టర్‌లో పేర్కొంది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68